అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
బుధవారం 20-11-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 321 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



ఆడబిడ్డలను కోటీశ్వరుల్ని చేస్తాం

హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ అభివృద్ధి

- ఉమ్మడి జిల్లా అంతా మహిళామణులే అధికారులు
- రూ.6 వేలకోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు
- కుట్రలు చేస్తే ఊచలు లెక్కించాల్సిందే
- ఒక్కసారి ఓడిస్తే.. కేసీఆర్ ప్రజల ముఖం చూడరా?
- కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- కేసీఆర్ అనే మొక్కను మొలవనివ్వను
- కిషన్‌రెడ్డి గుజరాత్ వెళ్ళిపో.. : వరంగల్ ప్రజాపాలన విజయోత్సవసభలో సీఎం రేవంత్‌రెడ్డి


ఇందిరమ్మ రాజ్యం రావాలని నమ్మిన గడ్డ వరంగల్

ఇందిరమ్మ రాజ్యం రావాలని నమ్మిన గడ్డ వరంగల్. మహిళా పురోగతి సాధించేందుకు ప్రజాప్రభుత్వం మొట్టమొదటి అవకాశం వరంగల్‌కు ఇచ్చింది. మహిళా సభ్యులకు లోన్ తీసుకున్న కుటుంబంలో ఎవరికన్నా ఏమన్నా అయితే ఇబ్బందులు పడకుండా లోన్ బీమా ఎంతో ఉపయుక్తకరంగా ఉంటుంది.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ నెరవేరుస్తాం.

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తన ఆఖరి శ్వాస, చివరి రక్తపు బొట్టు వరకు రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతానని, కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలవనివ్వనని సీఎం స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలని వరంగల్ గడ్డపై ఈ సభను నిర్వహిస్తున్నామని, ఈ సభ మహిళలకే అంకితమన్నారు. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఏడాది ప్రజాపాలన పూర్తవుతున్న సందర్భంగా మంగళవారం హనుమకొండలో నిర్వహించిన విజయోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఇందిరా మహిళా శక్తి మహిళా గ్రూపులు ఏర్పాటు చేసిన ఉత్పత్తుల మేళాను తిలకించారు. 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగసభలో సీఎం మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాళోజీ కళాక్షేత్రం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పదేండ్లు వాళ్ల చేయని పనులను పది నెలల్లోనే కాంగ్రెస్ ప్రజాపాలనలో పూర్తి చేశామని, అందుకే వరంగల్ గడ్డపై ఈ విజయోత్సవ సభను నిర్వహించుకోవడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ జిల్లా నుంచి ఎన్నికైన కొండా సురేఖ, సీతక్క.. మంత్రివర్గంలో మంత్రులుగా ఉన్నారని, మీ తీర్పు వల్లే ఇది సాధించగలిగామని తెలిపారు. పాలకుర్తిలో ఒక రాక్షసుడు రాజ్యమేలితే ఆ కొండను ఢీకొట్టి గెలిచిన మరో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అని అన్నారు. వరంగల్ ఎంపీగా డాక్టర్ కడియం కావ్య, మేయర్‌గా గుండు సుధారాణి, ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీగా, అనేక ప్రభుత్వ శాఖలకు అధికారులుగా, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లుగా మహిళాధికారులే ...8లో



కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చెల్లదు

ఇప్పటికే భర్తీ చేసిన వాళ్ల జోలికెళ్లొద్దు
కొత్తగా నియామకాలు
చట్ట ప్రకారమే ఉండాలి : హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 16ను హైకోర్టు రద్దు చేసింది. సెక్షన్ 10ఏ ప్రకారం రూపొందించిన జీవో 16కు చట్టబద్ధత లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ నామారపు రాజేశ్వర్‌రావుతో కూడిన ద్విసభ్య ధర్మాసనం 40 పేజీల తీర్పును వెలువరించింది. జీవో 16 చెల్లదంటూ కొట్టివేసింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గత ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారంటూ పలువురు నిరుద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేయాలనీ, చట్ట ప్రకారం పరీక్షలను నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేసి పోస్టుల్లో భర్తీ చేయాలని నిరుద్యోగులు దాఖలు చేసిన పిటిషన్‌లలో పేర్కొన్నారు. ప్రభుత్వంలోని మొత్తం 40 విభాగాల్లోని 5,544 మంది కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ప్రస్తావించారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న 2909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్ లెక్చరర్లు, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యా శాఖలో 131 మంది అటెండర్లు, వైద్యారోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిందని వివరించారు. ప్రభుత్వ జీవో, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ...15లో

చనిపోయిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్

8లో

నర్సాపూర్ పోలీసుల నిర్వాకం

ఖాకీల తీరుపై సర్వత్రా విమర్శలు



అమ్మకానికి ప్రభుత్వ బ్యాంక్‌ల వాటాలు

నాలుగింటిలో విక్రయానికి కేంద్రం యోచన



ముంబయి : ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల విక్రయానికి మోడీ సర్కార్ మళ్లీ తెరలేపుతోంది. తాజాగా నాలుగు ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల్లో మైనారిటీ వాటాలను ప్రయివేటు శక్తులకు విక్రయించడానికి వీలుగా కేంద్ర ఆర్థిక శాఖ ప్రణాళికలు రూపొందిస్తుంది. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్‌ల్లో వాటాలను ఉపసంహరించుకోనుందని రాయిటర్స్ ఓ రిపోర్టులో తెలిపింది. త్వరలో జరగనున్న కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆయా బ్యాంక్‌ల్లో వాటాల విక్రయానికి సంబంధించి ఆమోదం తెలిపే అవకాశం ఉందని ఆర్థిక శాఖ వర్గాలు తెలిపాయి. స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నిబంధనల పేరుతో వాటాల అమ్మకాన్ని తెరమీదకు తెస్తోంది.

ఈ ఏడాది సెప్టెంబర్ ముగింపు నాటికి సెంట్రల్ బ్యాంక్‌లో కేంద్రానికి 93 శాతం, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో 96.4 శాతం, యుకో బ్యాంకులో 95.4, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులో 98.3 శాతం చొప్పున వాటాలున్నాయి. ఓపెన్ మార్కెట్లో ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా వాటాల విక్రయం పరిశీలనలో ఉందని అధికార వర్గాల సమాచారం. లిస్టెడ్ కంపెనీల్లో 25 శాతం వాటాలను విక్రయించాలని సెబీ నిబంధనలు చెబుతున్నాయి. అయితే ఈ నిబంధన నుంచి ప్రభుత్వ రంగ సంస్థలకు 2026 ఆగస్టు వరకు మినహాయింపు ఉంది. అయినప్పటికీ మోడీ సర్కార్ ఎప్పటిలాగానే ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను విక్రయించడానికి ఆసక్తిగా ఉందని స్పష్టమవుతోంది. వాటాల విక్రయంపై బ్యాంక్ అధికారులు, ఆర్థిక శాఖ వర్గాలు అధికారికంగా స్పందించడానికి నిరాకరించాయి.

నేడే మహా సంగ్రామం

జార్ఖండ్‌లో రెండో విడత పోలింగ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మహారాష్ట్రలో నేడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ మహా సంగ్రామానికి సంబంధించిన పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగియనుంది. అలాగే జార్ఖండ్‌లో రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కానున్నది. అయితే కొన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగియనున్నది. పోలింగ్ ముగిసిన అనంతరం సాయంత్రం 6 గంటలకు వివిధ సంస్థలు మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల అంసెబ్లీ ఎన్నికలపై ఎగ్జిట్‌పోల్స్ విడుదల చేయనున్నాయి.

మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు
మొత్తం 4,136 మంది అభ్యర్థులు

మహాయుతి కూటమి : బీజేపీ- 149, శివసేన (షిండే)- 81, ఎన్‌సీపీ (అజిత్ పవార్)- 59 పోటీ

ఎంవీఏ కూటమి : కాంగ్రెస్ 101, శివసేన (యూబీటీ) 95 మంది, ఎన్‌సీపీ ...15లో

ప్రభుత్వానికి భయమెందుకు?

ఫార్మా రైతులను కలిసేందుకొస్తే అరెస్టులు దుర్మార్గం

రైతులను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదు : గిరిజన, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు



నవతెలంగాణ-కొడంగల్

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని ఫార్మా రైతులను పరామర్శించేందుకు వెళ్తున్న ప్రజాసంఘాల నాయకులను అడ్డుకోవడం దుర్మార్గమని, బాధితులను కలిసేందుకు వస్తే.. ప్రభుత్వానికి భయమెందుకని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నాయక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు ప్రశ్నించారు. మంగళవారం గిరిజన సంఘం, వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, రోటి బండతండా, పులి కుంటతండా గ్రామాల్లోని ఫార్మా భూ బాధితులను కలిసేందుకు వెళ్తున్న నాయకులను తుంకిమెట్ల చౌరస్తా వద్ద భారీకేడ్లు వేసి అడ్డుకున్నారు. దాంతో పోలీసులు, ప్రజాసంఘాల నాయకుల మధ్య తోపులాట జరిగింది. ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేసి బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫార్మా కంపెనీ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అభివృద్ధి పేరుతో ఫార్మా కంపెనీకి 300 ఎకరాల కోసం.. దళితుల, గిరిజనుల, బలహీన వర్గాల భూములను ప్రభుత్వం తీసుకోవడంతో ఇక్కడి రైతులు నిర్వాసితులుగా మారుతున్నారని ...15లో

కొడంగల్ కోర్టులో లొంగిపోయిన భోగమోని సురేష్

14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ 15లో

ప్రజాసంఘాల నాయకుల అరెస్టును ఖండిస్తున్నాం

గిరిజనులపై నిర్బంధం ఆపాలి : వ్యకాస

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తేయాలి

గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి



కార్మికులపై వేధింపులు ఆపాలి
రిక్రూట్‌మెంట్ నిర్వహించాలి : ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్.రావు
డిపోలు, హైదరాబాద్ బస్సు భవన్ వద్ద ధర్నా

నవతెలంగాణ - ముషీరాబాద్/విలేకరులు

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్.రావు, సీఐటీయూ హైదరాబాద్ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ అన్నారు. ఆర్టీసీలో కార్మిక సంఘాలపై విధించిన ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలని, కార్మికులపై యాజమాన్యం, ప్రభుత్వం వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్టీసీ డిపోల ...15లో



వాతావరణ నిధి, ఉక్రెయిన్‌పై కుదరని రాజీ

గాజా, లెబనాన్‌లో సమగ్ర కాల్పుల విరమణ : జీ -20 పిలుపు

పలు దేశాల నేతలతో మోడీ ద్వైపాక్షిక భేటీలు

వివరాలు 15లో



24న అఖిలపక్ష సమావేశం

25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

వివరాలు 6లో

లోడ్ పెరిగిందంటూ అపార్ట్‌మెంట్ వాసులపై ట్రాన్స్‌ఫార్మర్ల భారం

- కరెంటు సరఫరాలో నిర్వహణా వైఫల్యం : మాజీ మంత్రి కేటీఆర్ విమర్శ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



కరెంట్ సరఫరాలో నిర్వహణా వైఫల్యం వల్ల ప్రభుత్వం ప్రజలపై ఆర్థికభారాలు వేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు(కేటీఆర్) విమర్శించారు. లోడ్ పెరుగుతుందనే పేరుతో అపార్ట్‌మెంట్ వాసుల్ని ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులు చెప్తున్నారనీ, దీనివల్ల ఒక్కో అపార్ట్‌మెంట్‌పై రూ. 3 లక్షలు ఆర్థికభారం పడుతుందని చెప్పారు. మధ్యతరగతి కుటుంబాలకు ఇది భరించలేని భారమవుతుందనీ, హైదరాబాద్ నగర వాసుల పైనే అదనంగా రూ.300 కోట్ల ఆర్థిక భారం పడుతుందని ఉదహరించారు. పెరిగిన విద్యుత్ లోడ్‌ను సరిగా నిర్వహణ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేననీ, దానికోసం అదనంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ నిర్ణయాలను తక్షణం ఉపసంహరించుకోవాలనీ, లేకుంటే ప్రజాక్షేత్రంలో ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

అంతా అబద్ధం

- కేటీఆర్ వ్యాఖ్యలపై టీజీఎస్పీడీసీఎల్ కౌంటర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు విద్యుత్ సరఫరా, నిర్వహణపై చేసిన వ్యాఖ్యలన్నీ సత్యదూరమని తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) స్పష్టం చేసింది. గడచిన పదేండ్లలో అపార్ట్‌మెంట్లు, బహుళ అంతస్తుల భవనాల్లో ఇదే విధానం ద్వారా ఏడాదికి 3,579 ప్రయివేటు ట్రాన్స్‌ఫార్మర్ల చొప్పున మొత్తం 35,790 ప్రయివేటు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్‌లో అపార్ట్‌మెంట్‌వాసులపై రూ.300 కోట్ల అదనపు ఆర్థికభారం పడుతుందనే ప్రచారం పూర్తిగా ప్రజల్ని తప్పుతోవ పట్టించేదే అని డిస్కం చీఫ్ ఇంజినీర్ (ఓ అండ్ ఎమ్) తేల్చిచెప్పారు. ఓవర్ లోడ్ పేరుతో అపార్ట్‌మెంట్ వాసులనే ట్రాన్స్‌పార్మర్లు పెట్టుకోవాలని ప్రభుత్వం చెప్తున్నదనీ, దీనివల్ల హైదరాబాద్ నగరవాసులపైనే దాదాపు రూ.300 కోట్ల అదనపు ఆర్థికభారం పడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దీనిపై టీజీఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్ (ఓ అండ్ ఎమ్) మంగళవారంనాడొక పత్రికా ప్రకటనలో వివరణ ఇచ్చారు. సామాన్య విద్యుత్ వినియోగదారులపై అధిక విద్యుత్ వినియోగించేవారి భారం పడకుండా 2013 నాటి విద్యుత్ సవరణ చట్ట నిబంధన ప్రకారం గడచిన పదేండ్లుగా ఏ విధానమైతే అమల్లో ఉందో, ఇప్పుడూ అదే విధానం అమల్లో ఉన్నదని వివరణ ఇచ్చారు. ఇప్పుడు కొత్తగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని స్పష్టం చేశారు.

గచ్చిబౌలిలో ఒరిగిన భవనం భయాందోళనలో స్థానికులు

హైదరాబాద్ : గచ్చిబౌలి సిద్ధిఖ్ నగర్‌లో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. కొండాపూర్ డివిజన్ సిద్ధిఖ్‌నగర్‌లో ఐదంతస్తుల భవనం పక్కకు ఒరగటంతో అందులో నివాసముంటున్న వారితో పాటు, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భవనం పక్కనే మరో బిల్డింగ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సెల్లార్ కోసం తవ్విన గుంతకారణంగా ఆ వైపున భవనం పిల్లర్లు కుంగడంతో పక్కకు ఒరిగిందని స్థానికులు చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. సమీప భవనాల్లో నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయిస్తున్నారు. ఏ క్షణంలో భవనం కూలుతుందోనని స్థానికులు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు.

ప్రజావాణికి 614 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 614 దరఖాస్తులు అందాయి. మైనార్టీ వెల్ఫేర్ శాఖకు 210, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ ాభివృద్ధి శాఖకు 112, విద్యుత్ శాఖకు 75, రెవెన్యూ శాఖకు 65, హెూం శాఖ కు 38, ప్రవాసి ప్రజా వాణికి 02, ఇతర శాఖలకు 112 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షు లు డాక్టర్ జి.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీక రించారు. ప్రజా భవన్‌కు వచ్చిన వా రి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

నేడు డెడికేటెడ్ కమిషన్ సమావేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నేడు అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, మేధావులతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మెన్ వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల నిర్ధారణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ ప్రత్యేకంగా ఈ సమావేశాన్ని హైదరాబాద్‌లోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్‌లోని నాలుగో అంతస్తులో నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ, తమ తమ అభిప్రా యాల ను కమిషన్‌కు తెలియ జేయా లని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన కోరారు.

ఎన్‌బిసిసి (ఇండియా) లిమిటెడ్

(భారత ప్రభుత్వరంగ సంస్థ)

(CIN: L74899DL1960GOI003335)

రిజిస్టర్డు ఆఫీసు: ఎన్‌బిసిసి భవన్, లోధి రోడ్, న్యూఢిల్లీ-110003

Tel: 011-24367314-18, 43591555 (EPABX) Fax: 91-11-24366995

Email: co.sectt@nbccindia.com, website: www.nbccindia.in

ఆసక్తి యొక్క వ్యక్తీకరణ

ఎన్‌బిసిసి (ఇండియా) లిమిటెడ్ వారు 6-3-609/5, ఆనంద్ నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500004లో ఉన్న ఇన్‌స్టిట్యూట్ అఫ్ కంపెనీ సెక్రటరీస్ అఫ్ ఇండియా (ఐసిఎస్ఐ) యొక్క రాబోయే నిర్మాణ ప్రాజెక్ట్ కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) యొక్క రూ. 1,20,02, 588.36 మొత్తాన్ని టిడిఆర్ కొనుగోలు చేయడంకోసం జిహెచ్ఎంసి వెబ్‌సైట్ టిడిఆర్ బ్యాంక్ (https://trd.ghmc telangana.gov.in:8080/)లో అందుబాటులో ఉన్న మరియు డిజిటలైజ్ చేయబడిన బదిలీచేయగల డెవలప్‌మెంట్ రైట్స్ (టిడిఆర్) ఉన్నఅర్హులైన విక్రేత/ యజమానుల నుండి ది ఇన్‌స్టిట్యూట్ అఫ్ కంపెనీసెక్రటరీస్ అఫ్ ఇండియా (ఐసిఎస్ఐ) తరపున ఆఫ్‌లైన్ విధానంలో ఆసక్తి వ్యక్తీకరణ (ఇఓఐ)ను ఆహ్వానిస్తున్నారు.
ఇఓఐను కార్యాలయ వేళల్లో దిగువ చిరునామా నుండి పొందవచ్చును
శ్రీ.అబ్దుల్ రహీం
డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఇంజనీరింగ్)
ఎన్‌బిసిసి (ఇండియా) లిమిటెడ్,
RECIPMT వర్క్స్,
REC లిమిటెడ్, శివరాంపల్లి గ్రామం, ఆరాంఘర్ × రోడ్స్,
ఎన్‌పిఏ పోస్ట్, హైదరాబాద్, తెలంగాణ-500052
సమర్పించడానికి చివరి తేదీ: డిసెంబర్ 04, 2024. నియమ & నిబంధనలు మరియు ఇతర వివరాలు ఇఓఐ లో అందుబాటులో ఉన్నాయి.
ఏదైనా సందేహం విషయంలో,దయచేసి శ్రీ.అబ్దుల్ రహీం, మొబైల్ నెం.8627798977 మరియు ఈమెయిల్ ఐడి: abdul.raheem@ncbccindia.com/rbg.south@nbccindia.com వారిని కార్యాలయ పనివేళలలో సంప్రదించండి.

చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజనీరింగ్)
ఎస్‌బిజి (సౌత్), కొచ్చి

ఫారం నెం.ఐఎన్‌సి-26

(కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30ని అనుసరించి)

కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీసును ఒక రాష్ట్రం నుండి మరొకదానికి మార్చుట కొరకు ప్రకటన

తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి

కేంద్ర ప్రభుత్వం, రీజియనల్ డైరెక్టర్, సౌత్‌ఈస్ట్ రీజియన్ హైదరాబాద్‌వారి సమక్షంలో కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4), కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30 యొక్క సబ్-రూల్ (5) యొక్క క్లాజ్ (ఎ) విషయంలో

మరియు

శ్రీవత్స పవర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో

(సిఐఎన్: యు40109టిజి1995పిటిసి020411) దీని రిజిష్టర్డు ఆఫీసు: జి-2 కాన్‌కార్డ్ అపార్ట్‌మెంట్స్, ఇంటి నెం.6-3-658, సోమాజీగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ రాష్ట్రం, ఇండియా వద్ద ఉన్నది. ....పిటిషనర్ కంపెనీ

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, "తెలంగాణ రాష్ట్రం"(రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్ జ్యూరిస్‌డిక్షన్ క్రింద) నుండి "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" (రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, విజయవాడ జ్యూరిస్‌డిక్షన్ క్రింద)కి కంపెనీ రిజిష్టర్డు ఆఫీసును మార్పు ఉద్దేశ్యంతో 7, అక్టోబర్, 2024న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానపు నియమాలలో కంపెనీ యొక్క మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13 క్రింద కేంద్ర ప్రభుత్వానికి కంపెనీ దరఖాస్తు చేయుటకు ప్రతిపాదిస్తున్నది.

కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు ప్రతిపాదిత మార్పుకు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న ఎవరైనా వ్యక్తి, అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు ఆక్షేపణలకు గల కారణాలు చూపుతూ అఫిడెవిట్ మద్దతు ద్వారా అతని/ఆమె అభ్యంతరాలను ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల్లోగా రీజినల్ డైరెక్టర్, సౌతర్న్ రీజియన్, హైదరాబాద్., చిరునామా: 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిష్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా ఇన్వెస్టర్ ఫిర్యాదు ఫారం దాఖలు చేయుట ద్వారా ఎంసిఏ-21 పోర్టల్ (www.mca.gov.in) పై బట్వాడా చేయవచ్చును. దాంతోపాటు ఒక కాపీని దిగువ పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దాని రిజిష్టర్డు ఆఫీసు వద్దకు పంపవలెను.

కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు చిరునామా :
జి-2 కాన్‌కార్డ్ అపార్ట్‌మెంట్స్, ఇంటి నెం.6-3-658, సోమాజీగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ రాష్ట్రం, ఇండియా

కొరకు మరియు తరపున
శ్రీవత్స పవర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
సం/-
సి రామచంద్రరావు
మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్ : 00026010

తేది: 19.11.2024
ప్రదేశం: హైదరాబాద్

టాటా క్యాపిటల్ లిమిటెడ్

రిజిష్టర్డు చిరునామా: టవర్ ఎ, 11వ అంతస్తు, పెనిన్సులా బిజినెస్ పార్క్, గన్‌పత్‌రావ్ కదం మార్గ్, లోయర్ పెరెల్, ముంబయి-400013. బ్రాంచ్ చిరునామా: ప్లాట్ నెం.3, 4,5&6, రోడ్ నెం.3, ఆలో ప్లాజా, బైమ్స్ ఆఫ్ ఇండియా ఎదురుగా, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)తో పాటుగా చదవదగిన రూల్ 9(1) ప్రకారం)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో పాటుగా చదవదగిన రూల్ 9(1) మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం
స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన.
లోన్ అకౌంట్ నెంబర్: 87000020 మరియు టిసిహెచ్ఎఫ్ఎల్0453000011944454
మెసర్స్ వనమాలి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అయినటువంటి టాటా క్యాపిటల్ లిమిటెడ్ (టిసిఎల్) కంపెనీల చట్టం,1956లోని నిబంధనల ప్రకారం స్థాపన జరిగింది. దీని యొక్క రిజిష్టర్డ్ కార్యాలయం పెనిన్సులా బిజినెస్ పార్క్ టవర్ ఎ, 11వ అంతస్తు, గన్‌పత్‌రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013 మరియు దీని యొక్క ఒకానొక బ్రాంచ్ హైదరాబాద్ ("బ్రాంచ్")లో ఉన్నది. కంపెనీల చట్టం,2013లోని వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా మరియు వీటితో పాటుగా చదవదగిన సెక్షన్స్ 230 నుండి 232 మరియు వీటితో పాటుగా చదవదగిన సెక్షన్ 66 ప్రకారం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) వారు తేది:24-11-2023న జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా టాటా క్యాపిటల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("టిసిఎఫ్ఎస్ఎల్") మరియు టాటా క్లీన్‌టెక్ క్యాపిటల్ లిమిటెడ్("టిసిసిఎల్") యొక్క స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్‌తో పాటుగా ట్రాన్స్‌ఫరర్స్ మరియు టాటా క్యాపిటల్ లిమిటెడ్ ("టిసిఎల్") ట్రాన్స్‌ఫరీగా మార్పిడం కోసం మంజూరు చేయడమైనది. దీనిలోని నిబంధనలకు అనుగుణంగా, టిసిఎఫ్ఎస్ఎల్ మరియు టిసిసిఎల్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీలు) వీటి యొక్క అండర్‌టేకింగ్‌కు అనుగుణంగా టిసిఎల్‌తో మెర్జ్ చేయడం జరిగింది. సదరు మెర్జింగ్ గోయింగ్ కన్సర్న్ విధానం ద్వారా, అన్ని రకాల ఆస్తులు, అసెట్స్, హక్కులు, ప్రయోజనాలు, ఆసక్తి, బాధ్యతలు, ఆబ్లిగేషన్స్, అప్పులు, కాంట్రాక్టులు, ఒప్పందాలు, సెక్యూరిటీలు తదితరమైనవి 01-10-2024 తేదీ నుంచి అండర్‌టేకింగ్ చేయబడినవి. పైన పేర్కొన్న ఆదేశాలకు అనుగుణంగా మరియు స్కీమ్ ప్రకారం, టిసిఎఫ్ఎస్ఎల్ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన అన్నిరకాల సెక్యూరిటీల యొక్క డాక్యుమెంట్లు మరియు ఉన్న బకాయిలు మొత్తం ఆప్లికంట్ కంపెనీకి బదిలీ చేయబడినవి మరియు రుణగ్రహీతలు(సహ-రుణగ్రహీతలు) నుంచి రాబట్టుకునే క్లెయిమ్‌లను పొందే టిసిఎల్ వారు అర్హత కలిగి ఉన్నారని తెలియజేయనైనది.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న స్థిరాస్తి టాటా క్యాపిటల్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్/టిసిఎల్) వారి వద్ద తనఖాపెట్టడం జరిగింది. దీనికి సంబంధించిన స్వాధీనతను టాటా క్యాపిటల్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్,2002 (సర్ఫేసి యాక్ట్) (నెం.54 ఆఫ్ 2002)లోని సెక్షన్ 13(2)లోని నిబంధనలకు అనుగుణంగా స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది. దిగువ పేర్కొన్న స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నదో అదే" "ఏదైతే ఉన్నదో అదే మరియు ఏమైతే ఉన్నదో అదే& రికోర్స్ విధానం లేకుండా" విధానం ద్వారా 30, డిసెంబర్,2024 తేదీన విక్రయించనున్నారు. సెక్యూర్డ్ డెట్‌ను రికవరీ చేయాలనే ఉద్దేశంతో సెక్యూర్డ్ ఆస్తి యొక్క విక్రయం మరియు రుణగ్రహీత& సహ-రుణగ్రహీతల నుండి బకాయి ఉన్న రూ.6,04,73,692.87/- (రూపాయలు ఆరు కోట్ల నాలుగు లక్షల డెబ్బై మూడు వేల ఆరు వందల తొంభై రెండు మరియు ఎనభై ఏడు పైసలు మాత్రమే) దీనికి సంబంధించి లోన్ అకౌంట్ నెంబర్ 87000020పై బకాయి రూ.5,48,21,218.87/- (రూపాయలు ఐదు కోట్ల నలభై ఎనిమిది లక్షల ఇరవై ఒకటి వేల రెండు వందల పద్దెనిమిది మరియు ఎనభై ఏడు పైసలు మాత్రమే) & లోన్ అకౌంట్ నెంబర్ టిసిహెచ్ఎఫ్ఎల్0453000011944454కు సంబంధించి తేది:08-11-2024 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.56,52,474/- బకాయి చెల్లించాల్సి ఉన్నది.రుణగ్రహీత& సహ-రుణగ్రహీతలు/హామీదారులు అనగా 1) మెసర్స్ వనమాలి సీడ్స్ ప్రయివేట్ లిమిటెడ్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: శ్రీమతి నతాని శివ నాగజ్యోతి, ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, నారాయణాద్రి టవర్స్, వివేకానంద నగర్ కాలనీ,కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. 2) శ్రీమతి నతాని శివ నాగజ్యోతి, తండ్రి:పుల్లా రావు నతాని, డోర్ నెం.3-6-83/80, ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, నారాయణాద్రి టవర్స్, వివేకానంద నగర్ కాలనీ,కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. 3) శ్రీమతి నతాని శివ నాగజ్యోతి, మెసర్స్ వనమాలి సీడ్స్ ప్రయివేట్ లిమిటెడ్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: శ్రీమతి నతాని శివ నాగ జ్యోతి, ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, నారాయణాద్రి టవర్స్, వివేకానంద నగర్ కాలనీ,కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. 4)మెసర్స్ అస్సాన అగ్రి జెనెటిక్స్ ప్రయివేట్ లిమిటెడ్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: శ్రీ వెంకటనారాయణ గోనుగుంట్ల, ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, నారాయణాద్రి టవర్స్, వివేకానంద నగర్ కాలనీ,కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.5) శ్రీ వెంకటనారాయణ గోనుగుంట్ల, తండ్రి: వెంకటేశ్వర్లు గోనుగుంట్ల, డోర్ నెం.3-6-83/80, ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, నారాయణాద్రి టవర్స్, వివేకానంద నగర్ కాలనీ,కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఒకవేళ విక్రయం వాయిదాపడినట్లయితే/ నిలిపివేయబడినట్లయితే సంబంధిత ఆస్తిని అదే రోజున అనగా 30, డిసెంబర్,2024 తేదీన మ.గం.2-00కు టిసిఎల్ బ్రాంచ్ కార్యాలయం, ప్లాట్ నెం.3,4,5&6, రోడ్‌నెం.3, ఆలో ప్లాజా ఎదురుగా, బైమ్స్ ఆఫ్ ఇండియా, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 చిరునామా వద్ద ఇ-వేలం నిర్వహించి విక్రయించబడును.

టాటా క్యాపిటల్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి వారు సంబంధిత ఆస్తికి సంబంధించి ఇ-వేలాన్ని ఇఎండి డిమాండ్ డ్రాఫ్ట్‌ను 27, డిసెంబర్,2024 తేదీన సా.గం.5-00లోపు సమర్పించాల్సి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనతా రకం (నిర్మాణాత్మకం/ భౌతికం)	రిజర్వ్ ధర (రూ.ల్లో)	ధరావత్తు (ఇఎండి) (రూ.ల్లో)
షెడ్యూల్ 1: ఆస్తికి సంబంధించి ఆఫీస్ స్పేస్/ యూనిట్ నెం.303, మున్సిపల్ నెం.6-3-249/5/1/303, మూడో అంతస్తు, ఎఎస్ఆర్ సెంటర్, విస్తీర్ణం 3123చ.అ. ప్లింత్ ఏరియా, దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 124చ.గ. మొత్తం విస్తీర్ణం 1190చ.గ. తో పాటుగా కారు పార్కింగ్ నెంబర్లు 9,12,13& 14, ఆవరణ యొక్క మున్సిపల్ నెం.6-3-249/5/1 (కొత్త నెం.137), సర్వే నెంబర్లు 116, పేకేపేట్ గ్రామం, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ మరియు హద్దులు: ఉత్తరం:ఓపెన్ టు స్కై, దక్షిణం:మెట్లు,కారిడార్ మరియు లిఫ్ట్, తూర్పు:ఖాళీ స్థలం/యూనిట్ నెం.304, పడమర: ఓపెన్ టు స్కై.	నిర్మాణాత్మకం	రూ. 3,74,76,000/- (రూపాయలు మూడు కోట్ల డెబ్బై నాలుగు లక్షల డెబ్బై ఆరు వేలు మాత్రమే)	రూ. 37,47,600/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల నలభై ఏడు వేల ఆరు వందలు మాత్రమే)
షెడ్యూల్ 2: ఆస్తికి సంబంధించి ఆఫీస్ స్పేస్/ యూనిట్ నెం.304, మున్సిపల్ నెం.6-3-249/5/1/304, మూడో అంతస్తు, ఎఎస్ఆర్ సెంటర్, విస్తీర్ణం 3123చ.అ. ప్లింత్ ఏరియా, దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 124చ.గ. మొత్తం విస్తీర్ణం 1190చ.గ. తో పాటుగా కారు పార్కింగ్ నెంబర్లు 2,3,4&5, ఆవరణ యొక్క మున్సిపల్ నెం.6-3-249/5/1 (కొత్త నెం.137), సర్వే నెంబర్లు 116, పేకేపేట్ గ్రామం, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ మరియు హద్దులు: ఉత్తరం:ఓపెన్ టు స్కై, దక్షిణం:మెట్లు, కారిడార్ మరియు లిఫ్ట్, తూర్పు: ఓపెన్‌టు స్కై, పడమర: ఆఫీస్ స్థలం/యూనిట్ నెం.303.	నిర్మాణాత్మకం	రూ. 3,74,76,000/- (రూపాయలు మూడు కోట్ల డెబ్బై నాలుగు లక్షల డెబ్బై ఆరు వేలు మాత్రమే)	రూ. 37,47,600/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల నలభై ఏడు వేల ఆరు వందలు మాత్రమే)

విక్రయానికి పెట్టే ఆస్తి పైన పేర్కొన్న షెడ్యూల్‌లో ఇవ్వబడింది. ఒకవేళ పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిలో అస్థిర ఆర్టికల్స్/ హౌస్ హోల్డ్ ఐటెంలు ఉన్నట్లయితే వాటిని సెక్యూర్డ్ ఆస్తితో పాటుగా విక్రయానికి ఒకవేళ విక్రయ నోటీసులో పేర్కొన్నట్లైతే మాత్రమే ఉంచబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న బకాయి మొత్తం చెల్లించినట్లుగా అధీకృత అధికారి వారికి వడ్డీ మరియు కాస్ట్‌తో పాటుగా (విక్రయం ధరతో పాటుగా) చెల్లించినట్లు రుజువుతో పాటుగా చూపించినట్లయితే అలాంటి సందర్భంలో విక్రయం నిలిపివేయబడుతుంది. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా వారంతా వారి యొక్క టెండర్‌ను వ్యక్తిగతంగా సమర్పించాల్సిందిగా కోరడమైనది. ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఎవరైనా విక్రయానికి సంబంధించి విధి నిర్వహణగా ఉన్నట్లయితే, ఏదేమైనప్పటికీ, నేరుగా లేదా పరోక్షంగా, సంపాదించడం లేదా సంపాదించేందుకు ప్రయత్నించడం వంటివి ఉంటాయి. సర్ఫేసి యాక్ట్,2002లోని షరతులు మరియు నిబంధనలకు అనుగుణంగా వేలం నిర్వహించబడును. ఇ-వేలం https://bankauctions.in పోర్టల్ ద్వారా 30.డిసెంబర్.2024 తేదీన మ.గం.2-00 నుంచి గం.3-00 వరకు 10నిమిషాల అపరిమిత పొడిగింపుకు అనుగుణంగా నిర్వహించబడును. ఆస్తి యొక్క కొనుగోలుకు సంబంధించి సమర్పించే అన్ని బిడ్స్ "టాటా క్యాపిటల్ లిమిటెడ్", హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా తీసిన డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటుగా పైన పేర్కొన్న ధరావత్తు (ఇఎండి)తో పాటుగా 16, డిసెంబర్,2024 తేదీన ఉ.గం.11-00 నుంచి సా.గం.5-00 మధ్య కాలంలో సమర్పించాల్సి ఉంటుంది.

గమనిక: విస్తృత వివరాల కోసం దయచేసి టాటా క్యాపిటల్ లిమిటెడ్, మొబైల్ నెంబర్: +91 8691005238/ అధీకృత అధికారి శ్రీ పి.రాధా మాధవ్ వారిని ఇ-మెయిల్ ఐడి: p.madhav@tatcapital.com వద్ద మరియు మొబైల్ నెంబర్: +91 9160126899పై సంప్రదించాల్సిందిగా కోరడమైనది.

విక్రయానికి సంబంధించి షరతులు మరియు నిబంధనల కోసం, దయచేసి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: https://bit.ly/3YSGngH లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును.

ప్రదేశం: హైదరాబాద్ (తెలంగాణ)
తేది:20-11-2024

సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో ఆప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ దత్తాస్ స్పిన్నింగ్ మిల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ గొట్టిముక్కల రామకృష్ణ, 513/1, మగాళ్ళ గ్రామం, నందిగామ మండలం, కృష్ణా జిల్లా. పార్టనర్స్ & హామీదారులు : 2) గొట్టిముక్కల రామకృష్ణ, తండ్రి : హరిబాబు, ప్లాట్ నెం. 634, వసంతనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. 3) శ్రీమతి గొట్టిముక్కల లలిత, భర్త : జి. రామకృష్ణ, ప్లాట్ నెం. 634, వసంతనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. 4) శ్రీ కె. వెంకట లీలకృష్ణ, తండ్రి : వీరన్న, డి.నెం. 1-85, రామాలయం వీధి, పరిమెల గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534166. 5) బందారు సాంబశివరావు, తండ్రి : రాఘవయ్య, డి.నెం. 11-1-329/1(9), రామాటాకీస్ లైన్, మాచర్ల, పల్నాడు - 522426. 6) శ్రీ పోలంపల్లి రవికుమార్, తండ్రి పెంటయ్య, ఫ్లాట్ నెం. 101, భార్గవ్ రెసిడెన్సీ, ఎలిండ్ సొసైటీ, హైదరాబాద్ - 500019. హామీదారులు : 7) శ్రీ వి. రామమోహన్‌రావు, తండ్రి : లేటు వి. అప్పారావు, ఫ్లాట్ నెం. 102, ఆకృతి రెసిడెన్సీ, సీజీ కాలనీ, సనత్‌నగర్, హైదరాబాద్ - 500018. 8) శ్రీమతి అజ్మీరా జ్యోతి, భర్త : రాజు, డి.నెం. 3-94/1, కారంపూడి తండా, భూపతిపేట, గూడూరు మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ - 504001. 9) శ్రీ గొట్టిముక్కల కిషోర్ బాబు, తండ్రి : హరిబాబు, ఫ్లాట్ నెం. 502, 5వ బ్లాక్, శ్రీల టవర్స్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072. 10) శ్రీ కొమ్మినేని రవి, తండ్రి : సత్యనారాయణ, 7-19-160/20ఎ, లైన్ ఆఫ్ లక్ష్మీ వెంగమాంబ బార్ ప్రక్కన, శారద ఆర్ట్స్ సెంటర్ వసంతరాయపురం, గుంటూరు, ఏపి.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ దత్తాస్ స్పిన్నింగ్ మిల్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది. 03-07-2018 ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది. 22-10-2018న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎఆర్‌బి బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేదీ నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది. 03-07-2018 నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది)

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి :

ఆస్తి 1 : మెస్సర్స్ దత్తాస్ స్పిన్నింగ్ మిల్స్ కి ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ శ్రీ జి. రామకృష్ణ గారి పేరిట కృష్ణా జిల్లా, నందిగామ మండలం, మగాళ్ళు గ్రామ పంచాయితీ లిమిట్స్, మగాళ్ళు గ్రామం, ఆర్.ఎస్.నెం. 513/1 వద్ద ఎకరా 5.72 సెంట్ల విస్తీర్ణంలోని భూమి అందలి ఫ్యాక్టరీ బిల్డింగ్ మరియు అన్ని ఇతర సూపర్ స్ట్రక్చర్స్‌తో సహా. ఆస్తికి హద్దులు : (డాక్యుమెంట్ నెం. 1001/2011) : తూర్పు : చెరుకుపల్లి కొండయ్య & ఇతరులకు చెందిన భూమి, దక్షిణం : పిడబ్ల్యూడి కాలువ, పడమర : మాచవరపు యల్లమందయ్య గారి భూమి, ఉత్తరం : చంద్ర మురహరిరావు గారి భూమి. ఆస్తికి హద్దులు : (డాక్యుమెంట్ నెం. 2515/2011) : తూర్పు : చెరుకుపల్లి కొండయ్య & ఇతరులకు చెందిన భూమి, దక్షిణం : దత్తాస్ స్పిన్నింగ్ మిల్స్ భూమి, పడమర : చంద్ర మురహరిరావు గారి భూమి. ఉత్తరం : రోడ్డు. ఆస్తికి హద్దులు : (డాక్యుమెంట్ నెం. 3738/2013) : తూర్పు : దత్తాస్ స్పిన్నింగ్ మిల్స్ భూమి, దక్షిణం : దత్తాస్ స్పిన్నింగ్ మిల్స్ భూమి, పడమర : మాచవరపు యల్లమందయ్య గారి భూమి, ఉత్తరం : రోడ్డు.

ఆస్తి 6 : కృష్ణా జిల్లా, నందిగామ మండలం, మగాళ్ళు గ్రామ పంచాయితీ లిమిట్స్, మగాళ్ళు గ్రామం, ఆర్.ఎస్.నెం. 513/1 వద్ద ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ శ్రీ జి. రామకృష్ణ గారి మెస్సర్స్ దుత్తాస్ స్పిన్నింగ్ మిల్స్ కి చెందిన ఫ్యాక్టరీ బిల్డింగ్‌లోని ప్లాంట్ మరియు మెషినరీ.

ఆస్తి 8 : గుంటూరు జిల్లా, గుంటూరు శివారు జిల్లా పరిషత్ ఏరియా, పట్టా నెం. 1247, డి.నెం. 1206/4 వద్ద 600.00 చ॥గ॥లు. వాల్యుయేషన్ కొరకు పరిగణించబడే స్థలము 488.88 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. హద్దులు : తూర్పు : పేరేచర్ల నారాయణ గారి ఆస్తి, దక్షిణం : నాగేశ్వరరావు గారి ఆస్తి, పడమర : పేరేచర్ల నారాయణ గారి ఆస్తి, ఉత్తరం : రోడ్డు. డాక్యుమెంట్ నెం. 9111/2016. కోఆర్డినేట్స్ : అక్షాంశాలు : 16.272236, రేఖాంశాలు : 80.463592

ఆస్తి 9 : కిలవర్తి వెంకట లీలాకృష్ణ గారి పేరిట ఎ.పి. పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, గంధం జోన్స్ స్కూల్ దగ్గర, రామచంద్రరావు పేట, డోర్ నెం. 11-30-16/1 వద్ద 329 చ॥గ॥లు (డీడ్ మరియు నికరంగా) 290.77 చ॥గ॥లు (ప్లాన్ ప్రకారం) విస్తీర్ణంలోని నివాస ఇంటి ఆస్తి, హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : ఆకుల నాగమణి గారి గోడ హద్దు, పడమర : కొప్పిసెట్టి నాగేశ్వరరావు నుండి ఇతరులకు విక్రయించిన ఆస్తి, ఉత్తరం : రోడ్డు. డాక్యుమెంట్ నెం. 530/2014, తేది : 18-06-2014, కోఆర్డినేట్స్ : అక్షాంశాలు, 16.80444ఎన్. రేఖాంశాలు : 81.524744ఇ.

ఆస్తి 11 : శ్రీ కొమ్మినేని రవి గారి పేరిట గుంటూరు జిల్లా, గుంటూరు శివారు జిల్లా పరిషత్ ఏరియా, పట్టా నెం. 1247, డి.నెం. 1206/4 వద్ద 311.11 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. హద్దులు : తూర్పు : ఉసిల్ల కోటమ్మ గారి ఆస్తి, దక్షిణం : నాగేశ్వరరావు గారి ఆస్తి, పడమర : నాదెండ్ల కమలమ్మ గారి ఆస్తి, ఉత్తరం : రోడ్డు. డాక్యుమెంట్ నెం. 9112/2016. కోఆర్డినేట్స్ : అక్షాంశాలు : 16.272236, రేఖాంశాలు : 80.463592

ఆస్తి 12 : తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, కోదాడ టౌన్, నయానగర్, అనురాగ్ లేడీస్ హాస్టల్ రోడ్డు, టి.ఆర్.ఎస్. భవన్ ప్రక్కన, దగ్గరి డోర్ నెం. 3-113-1-ఎబి, ఆర్.ఎస్.నెం. 170 వద్ద 3339.60 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. హద్దులు : తూర్పు : కొండపల్లి మురళీధరరావు గారి భూమి, దక్షిణం : డొంక దారి (దారి), పడమర : మాదగోని కాశయ్య గారి భూమి, ఉత్తరం : వాగు (కాలువ) డాక్యుమెంట్ నెం. 2848/2011, తేది : 21-03-2011, ఎస్.ఆర్.ఓ. కోదాడ, కో-ఆర్డినేట్స్ : 17.002185, 79.968561

గుంటూరు జిల్లా, గుంటూరు శివారు జిల్లా పరిషత్ ఏరియా, పట్టా నెం. 1247, డి.నెం. 1206/4 వద్ద గల 311.11 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. హద్దులు : తూర్పు : ఉసిల్లా కోటమ్మ గారి స్థలము, దక్షిణం : నాగేశ్వరరావు గారి ఆస్తి, పడమర : నాదెండ్ల కమలమ్మ గారి ఆస్తి, ఉత్తరం : రోడ్డు, డాక్యుమెంట్ నెం. 9112/2016, కోఆర్డినేట్స్ : అక్షాంశాలు : 16.272236, రేఖాంశాలు : 80.463592

తేది : 16-11-2024
ప్రదేశం : విజయవాడ

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తెలంగాణ ప్రభుత్వం
పోలీసు శాఖ

డైరెక్టర్ జనరల్, ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ కార్యాలయం,తెలంగాణ, హైదరాబాద్-500004,
ఇమెయిల్ : igpintstorests@gmail.com ఫోన్ నెం : 23241295, ఎక్స్‌టెన్షన్ : 276 ఫ్యాక్స్ నెం : 23241245

ఆర్‌సి నెం : 3915/Stores/2024 ఇ-టెండర్ నోటిఫికేషన్ తేది : 14.11.2024

02 సర్వర్ల సేకరణ కొరకు సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నాం మరియు 01 ఎస్ఏఎస్ సర్వర్ మరియు 01 స్విచ్ ఫర్ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్, తెలంగాణ, హైదరాబాద్., ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ ద్వారా. టెండర్ డాక్యుమెంట్ https://tender.eprocurement.in వద్ద 18.11.2024 నుంచి అందుబాటులో ఉంటుంది మరియు ఆన్‌లైన్ సమర్పణకు చివరి తేది 28.11.2024 ఉ. 11.30., టెండర్ తెరిచేది 28.11.2024 ఉ. 11.30., డైరెక్టర్ జనరల్, ఇంటెలిజెన్స్, తెలంగాణ, లక్డీకపూల్, హైదరాబాద్ వద్ద, ఓవేళ సాధ్యమైతే..

సం/- డైరెక్టర్ జనరల్ కొరకు,
ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్, టిఎ, హైదరాబాద్.

DIPR R.O.No.6772-PP/CL/ADVT/1/2024-25, Dt:19.11.2024

తెలంగాణ ప్రభుత్వం
GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ : హయాత్‌నగర్ సర్కిల్ 3

తేది:19-11-2024

దిగువ పేర్కొన్న సంతకందారు ఎన్‌ఐటి నెం.ఇ/5826/19/2024-25/202, తేది:19-11-2024 ప్రకారం దిగువ పేర్కొన్న పని నిమిత్తం టెండర్లను ఆహ్వానిస్తున్నారు. (1 పని) " జిహెచ్ఎంసి పరిధిలో డిసెంబర్.2024 నుంచి మే.2025 కాలపరిమితి వరకు వెంటనే మరమ్మతులను చేపట్టే క్రమంలో వాహనంతో పాటుగా కార్మికులు మరియు మెటీరియల్‌ను ఏర్పాటు చేసుకొని ప్యాచ్ పనులను చేపట్టాలి, కుంభాకార బిలాలు, దెబ్బతిన్న క్యాచ్‌పిట్ కవర్లను మార్చాలి/మేన్‌హోల్ రెయిజింగ్, రోడ్డు పక్కన ఉన్న సిల్ట్‌లను తొలగించడం మరియు ఇతర అత్యవసర పనులను వార్డు నెంబర్లు 11, నాగోల్ 12, మన్సూరాబాద్, 13-హయాత్‌నగర్& 14 బిఎన్ రెడ్డి నగర్, హయాత్‌నగర్ సర్కిల్-3 పరిధిలో చేపట్టాల్సి ఉంటుంది." దీని యొక్క అంచనా వ్యయం: రూ.47.00లక్షలు, బిడ్లను స్వీకరించేందుకు చివరి తేదీ& సమయం: 27-11-2024, ఉ.గం.11-00 వరకు, అధికారి యొక్క పేరు & చిరునామా, సెల్ నెంబర్: శ్రీమతి డి.ఆశలతా, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, హయాత్‌నగర్ సర్కిల్-3, జిహెచ్ఎంసి, మొబైల్ నెంబర్: 9963550657. పూర్తి వివరాల కోసం దయచేసి ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ @http://eprocurement.telangana.gov.in వద్ద సందర్శించగలరు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
హయాత్‌నగర్ సర్కిల్-3, జిహెచ్ఎంసి

DIPR R.O.No.6785-PP/CL/ADVT/1/2024-25, Dt: 19.11.2024

SAMPRE NUTRITIONS LIMITED

CIN No.: L15499TG1991PLC013515
Regd Office: Plot No. 133, Industrial Estate, Medchal - 501401, Telangana.
www.Gurbanigroup.in Email: gurbani@gurbanigroup.in

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో పేర్కొనబోతే తప్ప)

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30/09/2024	స్టాండ్‌అలోన్ ముగిసిన ఆరు నెలలకు 30/09/2024	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30/09/2023	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30/09/2024	కన్సాలిడేటెడ్ ముగిసిన ఆరు నెలలకు 30/09/2024	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30/09/2023
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	726.88	1,180.62	596.51	726.88	1,180.62	
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	12.45	37.09	35.61	12.45	22.34	
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	12.45	37.09	35.61	12.45	22.34	
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	12.45	37.09	35.61	12.45	22.34	
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	12.45	37.09	35.61	12.45	22.34	
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	897.00	897.00	727.00	897.00	897.00	
7	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్ ప్రకారం రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)						
8	వాటి ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున)						
	1) బేసిక్ (మొత్తం రూ.లలో)	0.14	0.41	0.49	0.14	0.25	
	2) డైల్యూటెడ్ (మొత్తం రూ.లలో)	0.14	0.41	0.49	0.14	0.25	

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలుచేసిన 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా పై పేర్కొన్న వాటికి సారాంశం. ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక పూర్తి ఫార్మాట్ వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.gurbanigroup.in నందు అందుబాటులో ఉంటాయి.
2) పై పేర్కొన్న ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 నవంబర్, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి సదరు ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున & కొరకు
Sampre Nutritions Limited
సం/- బ్రహ్మ గుర్బాణి,
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00318180

తేది: 19-11-2024
ప్రదేశం: మేడ్చల్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తము తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత/లు పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	ధర్మవరం రాజశేఖర్ రాకేష్/ రాజశేఖర్ ధర్మవరం/ LBHYD00005396942	ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.355, సర్వే నెం.1009, విస్తీర్ణం 503.73చ.గ. లేదా 421.11చ.మీ. హెచ్ఐజి ఫేజ్-6, కెపిహెచ్‌బి, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెంబర్లు 342& 341, దక్షిణం: 40-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.356, పడమర: ప్లాట్ నెం.354. అపార్ట్‌మెంట్ ఎ11 యొక్క షెడ్యూల్: పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఫ్లాట్ నెం.జి-4 (గ్రౌండ్‌లో నిర్మితమైన విస్తీర్ణం 555చ.అ. కామన్ ఏరియాతో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా) ఏరియా, విస్తీర్ణం 22.00చ.గ., ప్లాట్ నెం.355, సర్వే నెంబర్ 1009, హెచ్ఐజి ఫేజ్-6, కెపిహెచ్‌బి, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, రాగ రెసిడెన్సి మరియు హద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర:ఫ్లాట్ నెం.జి-5/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:14-11-2024	06.04.2024 Rs. 11,22,058.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది:20,నవంబర్, 2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత సంతకందారు
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు

టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

TOYOTA FINANCIAL SERVICES

రిజిస్టర్ ఆఫీసు: నెం.21, సెంటర్‌పోల్స్, మొదటి అంతస్తు, 5వ క్రాస్ లాంగ్‌ఫోర్డ్, శాంతినగర్, బెంగళూరు-560 025.
P: +91 80 4344 2800 | F: +91 80 4344 2930 | cs@tfsin.co.in
www.toyotafnance.co.in | CIN: U74900KA2011FLC058752

ఇ-వేలం ప్రకటన

స్థిరాస్తి విక్రయానికి సంబంధించిన విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 8(6) మరియు 9 తో చదవగల ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం (ఆన్‌లైన్ వేలం) అమ్మకపు ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు పూచీదారు(ల) (వారి చట్టపరమైన వారసులతో సహా) తెలియజేసేది ఏమిటంటే, దిగువ వివరించిన సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాపెట్టిన/ చార్జిచేసిన స్థిరాస్తిని టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడింది, మరియు రుణగ్రహీతలు కృష్ణ ప్రియ ఆటో మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత పేరు) మరియు రాధ క్రిష్ణా ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (తనఖాదారు/హైపోతికేటర్ పేరు), రాధమాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, లీలా క్రిష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, యశోధ క్రిష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, (హైపోతికేటర్ల పేరు) మరియు శ్రీ ఎం.వి. శ్రీనివాస్, లేట్ శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం (వారసులు శ్రీమతి మాగంటి శారద, శ్రీ.మాగంటి వేణుగోపాల్, శ్రీ.మాగంటి మధుసూదన శర్మ మరియు శ్రీ మాగంటి చంద్రమౌళి) & శ్రీ.బండారు శ్రీనివాసరావు (హామీదారులు పేరు) నుండి టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్, బెంగళూరు, సెక్యూర్డు క్రెడిటర్‌కు 31.10.2024 నాటికి బకాయిన్న రూ.1,61,40,45,257/- (రూపాయలు ఒకవంద అరవైఒక కోట్ల నలభై లక్షల నలభైఐదువేల రెండువందల యాభై ఏడు మాత్రమే)తోపాటుగా తదుపరి ఖర్చులు, ఇన్సిడెంటల్‌వ్యయాలు మరియు చార్జీలతో సహా రికవరి చేసుకోవడానికి 12 డిసెంబర్, 2024 (అమ్మకపు తేది)నాడు "ఎలా ఉన్నదో అలానే" "ఉన్నది ఉన్నట్లుగానే" ఏది ఉన్నదో, అదే" ప్రాతిపదిక విక్రయించబడుతుంది. రిజర్వు ధర రూ.91,00,00,000/- మరియు ధరావత్తు రూ.9,10,00,000/-

సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్‌టైగర్) అహ్మదాబాద్ ద్వారా వెబ్‌సైట్: https://sarfaesi. auctiontiger.net ద్వారా ఇ-ఆక్షన్ ఏర్పాటుచేయబడును.

స్థిరాస్తి యొవివరణ

ఇండస్ట్రియల్ ఎస్టేట్ వార్డు నెం.7, బ్లాక్‌నెం.2, సనత్ నగర్, హైదరాబాద్-500 018 లోని సర్వే నెంబర్ 59లోని 6153 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న భూమిదానిలో నిర్మించిన కమర్షియల్ ప్లాట్ నెంబర్ ఎ-6, మున్సిపల్ నెం.7-2-ఎ6 కింద నిర్మించిన అన్ని భవంతులు మరియు దీని సరిహద్దులు దిగువ పేర్కొన్న విధంగా ఉన్నాయి. ఉత్తరం వైపు: 60 అడుగుల రోడ్డు, దక్షిణం వైపు : 80 అడుగుల రోడ్డు, తూర్పు వైపు: ప్లాట్ నెం. ఎ-5లో భాగం, మరియు పడమర వైపు : 60 అడుగుల రోడ్డు.

అమ్మకపు వివరాలు

టెండర్ పత్రాలు స్వీకరించడానికి చివరి తేది మరియు సమయం	10 డిసెంబర్, 2024, సా. 4.00 గం॥లు లేదా ముందు
టెండర్ పత్రాలను సమర్పించాల్సిన చిరునామా	టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్, నెం.21, సెంట్రోపోలిస్, ఫస్ట్‌ఫ్లోర్, 5వ క్రాస్, లాంగ్‌ఫోర్డ్ రోడ్, శాంతినగర్, బెంగుళూరు 560025
ఇ-వేలం తేది & సమయం	12 డిసెంబర్, 2024, ఉ.11.00 గం॥ నుండి మ.2.00 గం॥(ఐఎస్‌టి) అమ్మకం పూర్తి అయ్యేంత వరకు ప్రతి 5 నిమిషాల చొప్పున సమయం పొడిగించబడుతుంది
ఇ-వేలం పోర్టల్	https://sarfaesi.auctiontiger.net/
రిజర్వ్ ధర :	రూ. 91,00,00,000/- (తొంభై ఒక్క కోటి రూపాయలు మాత్రమే)
ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఈఎండి) (EMD)	రూ.9,10,00,000/- (తొమ్మిది కోట్ల పది లక్షల రూపాయలు మాత్రమే)
ఈఎమ్‌డి (EMD) రెమిటెన్స్ & ఈఎమ్‌డి (EMD) డిపాజిట్ చివరి తేది	బిడ్‌లు ఆన్‌లైన్‌లో 10 డిసెంబర్, 2024 సా.4.00గం.లకు లేదా ముందుగా రిజర్వు ధరలో 10%ను ఈఎమ్‌డి (EMD) గా టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ పేరిట బిడ్డర్లు ఎలక్ట్రానిక్ మోడ్ (ఆర్‌టిజిఎస్/ఎన్ఈఎఫ్‌టి) ద్వారా ఖాతా నెంబర్: 57500001561343, టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్, రిచ్‌మండ్ రోడ్డు బ్రాంచ్, హెచ్‌డిఎఫ్‌సి (HDFC) బ్యాంక్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ : HDFC0000523 కు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయాలి.
బిడ్ మల్టీప్లయర్	రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే)
స్థిరాస్తి తనిఖీ	20 నవంబర్, 2024 నుండి 09 డిసెంబర్, 2024 వరకు ఉ.11.00 గం.ల నుండి సా.5.00 గం.ల మధ్య, అధీకృత అధికారి నుండి ముందస్తు అనుమతితో

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నియమనిబంధనల కొరకు, దయచేసి టయోట ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్: https://www.toyotafinance.co.in/investors/ ("Disclosures under SARFAESI Act, 2002" ట్యాబ్ క్రింద) & ఇ-ఆక్షన్ పోర్టల్: https://sarfaesi.auctiontiger.net లో అందించిన లింకును చూడండి.

స్థలం : బెంగుళూరు
తేది : 15-11-2024

అధీకృత అధికారి
టయోటా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
తెలంగాణలో అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ పాలన నడుస్తున్నదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఏడాది కాలంలో ప్రజలకు ఏమిచ్చారని సంబురాలు చేసుకుంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో ముచ్చర్లలో ఫార్మాసిటీ కోసం హెలికాప్టర్లతో సర్వే చేయించి 14 వేల ఎకరాలు సేకరించారనీ, ఇంకా ఐదు వేల ఎకరాల భూమిపై కన్నేశారని విమర్శించారు. ప్రజాభిప్రాయ సేకరణ, హైకోర్టు ఆదేశానుసారం ముచ్చర్ల ఫార్మాసిటీని రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడు ఇలా చేయడమేంటని ప్రశ్నించారు. ఫోర్త్ సిటీ, హ్యాపెనింగ్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ మాఫియాతో మిలాఖతై కోట్ల రూపాయల విలువ కలిగిన భూములను లాక్కుని రైతుల కండ్లలో మట్టికొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి డోర్లు ఓపెన్ చేశారని విమర్శించారు. లగచర్లలో భూములను ఇవ్వబోమని చెబుతున్న గిరిజనులను రాష్ట్ర ప్రభుత్వం బెదిరించడం దుర్మార్గమన్నారు. వికారాబాద్ కలెక్టర్ తనపై దాడి జరగలేదని చెబుతున్నా పేదలపై పోలీసులు దాడి చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించి వేధించడం అన్యాయమని చెప్పారు.

ఇప్పటికే పోలేపల్లిలో భూములు కోల్పోయిన రైతులు.. టాయిలెట్లు, లిఫ్ట్ బాయ్‌లుగా, అటెండర్లుగా నౌకర్లుగా చేసుకుం టున్నారు తప్పితే.. పెద్ద ఉద్యోగాల్లో లేరని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డిది కొడంగల్ కాకపోయినా ప్రశ్నించే గొంతుకగా నిలుస్తారని గెలిపిస్తే తమనే హింసిస్తున్నా రంటూ రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారని చెప్పారు. హైడ్రా పేరుతో అన్ని అనుమతులున్న పేదల ఇండ్లను కూలగొట్టడాన్ని తప్పుబట్టారు. దాన్ని తెలంగాణ సమాజం ఛీత్కరించడంతో మూసీ ప్రక్షాళన పల్లవి ఎత్తుకున్నారని విమర్శించారు. మూసీకిరువైపులా ఉన్న విలువైన భూములను లాక్కొని.. మల్టీనేషనల్ కంపెనీలకు ఇచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కారు మహిళలకు, యువతకు, రైతులకు, జర్నలి స్టులకు, ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అత్యధికంగా ఆత్మహత్యలు చేసుకున్నది ఆటో డ్రైవర్లేనని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కడుపునొప్పి టాబ్లెట్ దొరకడం లేదనీ, కిరాణం దుకాణాల్లో మాత్రం లిక్కర్ దొరుకుతున్నదని విమర్శించారు. గతంలో సర్పంచులు, ఎంపీటీసీలుగా పనిచేసినవారు బిల్లుల కోసం పోతే పదిశాతం కమీషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు.

దేశాన్ని ప్రపంచ స్థాయిలో శక్తివంతంగా నిలబెట్టారు

- ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రపంచ స్థాయిలో భారత్‌ను శక్తివంతంగా నిలబెట్టడంలో ఇందిరాగాంధీ పాత్ర కీలకమైందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుర్తు చేశారు. దేశ సమగ్రత కోసం ఆమె ప్రాణాలు విడిచారని తెలిపారు. మహిళలకు ఉచిత రవాణా కోసం నెలకు రూ. 400 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు వివరించారు. మహిళలకు ఇందిరమ్మ రుణాలు ఇవ్వబోతున్నట్టు వెల్లడించారు. ఆమెపై నెగెటివ్‌గా సినిమాలు తీసే వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. దేశ సమగ్రతపై అవగాహన, వారి గురించి తెలియని వారు ఇందిరాగాంధీ చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. గతం గురించి తెలిసిన వారు ఇందిరా గాంధీ కి చేతులెత్తి నమస్కరిస్తారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు గీతారెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'భారతదేశాన్ని అస్థిరపరచాలి. విభజించాలి' అనుకునే వాళ్లు మాత్రమే ఇందిరాగాంధీ చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని చెప్పారు. దేశ ప్రజలందరికీ సమానత్వం కల్పించాలనే లక్ష్యంతో భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, 20 సూత్రాల అమలుతో సమ సమాజానికి పునాదులు వేశారని తెలిపారు. విదేశీ విధానంలో ఔన్నత్యాన్ని తీసుకువచ్చి ప్రపంచంలో భారత దేశాన్ని గొప్ప దేశంగా నిలబెట్టారని గుర్తు చేశారు. దేశం కోసం జాతి కోసం నిత్యం పరితపించిన ప్రజా నాయకురాలనీ చెప్పారు. రాజకీయ లబ్ది కోసమే లగచర్లలో అమాయక రైతులను రెచ్చగొట్టి కుట్రపూరితంగా అధికారులపై దాడి చేయించారని తెలిపారు. బీఆర్ఎస్‌లా రైతుల నుంచి బలవంతంగా భూములను ప్రజా ప్రభుత్వం లాక్కోవడం లేదని చెప్పారు. రాష్ట్రంలో అసైన్ చేసిన 24 లక్షల ఎకరాల్లో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని పదివేల ఎకరాలకు పైబడి రైతుల నుంచి బలవంతంగా గుంజుకుని లే అవుట్ చేసి అమ్ముకున్న దుర్మార్గులని ఆరోపించారు. రైతుల భూములను బలవంతంగా గుంజుకుని వేలం వేసి పైశాచిక ఆనందం పొందారని విమర్శించారు. రైతుల గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. లగచర్లలో హింసను ప్రేరేపించి దాడులకు పురిగొల్పుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి జరగాలనే లక్ష్యంతో ఉన్నారని ఆయన గుర్తు చేశారు.

వాతావరణ న్యాయం సూత్ర పరిధిలోనే పరిష్కారం వుండాలి

- కాప్ 29 చర్చల్లో భారత్ డిమాండ్
- సంపన్న దేశాలు ముందుకొచ్చి పేద దేశాల ఇబ్బందులను తగ్గించాలని సూచన

బాకూ : పేద, వర్ధమాన దేశాల్లో వాతావరణ మార్పులపై చేపట్టే కార్యాచరణకు మద్దతునిచ్చే కొత్త వాతావరణ నిధి ఏర్పాటనేది 'వాతావరణ న్యాయం' అనే సూత్రం పరిధిలోనే కనుగొనాల్సి వుంటుందని భారత్ పేర్కొంది. పేద దేశాల ఇబ్బందులను తగ్గించే విషయంలో సంపన్న దేశాలు నాయకత్వ పాత్రను చేపట్టాలని డిమాండ్ చేసింది. వర్ధమాన దేశాలకూ తగిన కార్బన్ వాటాను ఇవ్వాలని కోరింది. ఈ మేరకు బాకూలో జరుగుతున్న కాప్ 29 చర్చల్లో భారత్ వైఖరిని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ స్పష్టం చేశారు. కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు ఏకపక్షంగా తీసుకునే నియంత్రిత వాణిజ్య చర్యలు వర్ధమాన దేశాల్లో వాతావరణ కార్యాచరణకు అవరోధం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కొత్తగా ఏర్పాటు చేయబోయే ఆర్థిక నిధి (ఎన్‌సిక్యుజి)ని వాతావరణ న్యాయం సిద్ధాంతం ప్రాతిపదికనే కనుగొనాలని ఆయన పేర్కొన్నారు. వర్ధమాన దేశాల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని విస్పష్టమైన రీతిలో బహృత్తరమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తద్వారా సుస్థిర అభివృద్ధికి, దారిద్ర్య నిర్మూలనకు వారి నిబద్ధతను ప్రకటించాలన్నారు. పేద దేశాల్లో వాతావరణ కాంక్షలను పెంపొందించేందుకు హరిత సాంకేతికతలు, నిధులు ఉచితంగా అందించడం తప్పనిసరని మంత్రి పేర్కొన్నారు. ఇందుకు విరుద్ధంగా, కొన్ని సంపన్న దేశాలు ఏకపక్షంగా చర్యలు తీసుకుంటూ వాతావరణ కార్యాచరణను మరింత క్లిష్టతరం చేస్తున్నాయని విమర్శించారు. ఇలా తలెత్తినటువంటి పరిస్థితుల్లో ప్రస్తుతం తామున్నామని చెప్పారు. ఇటువంటప్పుడు పేద, వర్ధమాన దేశాలకు సాంకేతికతలు, నిధులు అందించే విషయంలో ఎలాంటి అడ్డంకులు, అవరోధాలు వుండరాదని, వాటన్నింటినీ ఛేదించుకోవడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని స్పష్టం చేశారు. గ్లోబల్ వార్మింగ్ 1.5 డిగ్రీల సెల్సియస్ కన్నా పెంచరాదని గగ్గోలు పెట్టినా ప్రస్తుతం ప్రపంచం దాన్ని అధిగమిస్తోందని అన్నారు. అందువల్ల సంపన్న దేశాలు తమ లక్ష్య సాధన కోసం చర్యలు తీసుకోవడమే కాకుండా వర్ధమాన దేశాలు కూడా అభివృద్ధి చెందేందుకు వీలుగా తగిన మొత్తంలో కర్బన ఉద్గారాల వాటాను అందచేయాల్సి వుందని చెప్పారు.

సోమాలిల్యాండ్ అధ్యక్షుడుగా ప్రతిపక్ష నేత విజయం

మొగదిషు : సోమాలియా నుండి చీలిపోయిన ప్రాంతం సోమాలిల్యాండ్‌లో గత వారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ప్రతిపక్ష నేత విజయం సాధించారని ఎన్నికల కమిషన్ మంగళవారం ప్రకటించింది. ప్రధాన ప్రతిపక్షమైన వాదాని పార్టీకి చెందిన అబ్దిరహమాన్ మహ్మద్ అబ్దుల్లాకు 50శాతానికి పైగా ఓట్లు లభించాయి. పాలక కుల్మియి పార్టీకి చెందిన అధ్యక్షుడు మూసే బిహి అబ్దికి 30శాతానికి పైగా ఓట్లు లభించాయి. 2022లోనే ఎన్నికలు జరగాల్సి వున్నా నిధుల కొరత ఇతరత్రా కారణాలతో ఈ ఎన్నిక వాయిదా పడుతూ వచ్చింది. 1991లో సోమాలియాలో చెలరేగిన అసంతృప్తులు, ఘర్షణలు, నిరసనలు చివరికి సోమాలిల్యాండ్ ఏర్పాటుకు దారి తీశాయి. తన స్వంత ప్రభుత్వం, కరెన్సీ, భద్రతా వ్యవస్థ అన్నింటినీ విడిగానే సమకూర్చుకుంది. అయితే అంతర్జాతీయ గుర్తింపు మాత్రం లేదు. భద్రత విషయంలో సోమాలియాలో అనేక పోరాటాలు జరుగుతున్నా సోమాలియా ల్యాండ్ మాత్రం సుస్థిరమైన రాజకీయ వాతావరణాన్ని నెలకొల్పింది.

9న ధరణి తప్పులపై రాష్ట్ర సదస్సు

- తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ధరణిలోని తప్పులను - భూమాత డొల్లతనాన్ని ఎత్తి చూపుతూ, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల తొమ్మిదిన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నట్టు తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి (టీఆర్‌సీపీఎస్) తెలిపింది. ఈ మేరకు మంగళవారం పోరాట సమితి అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, అరుణోదయ విమలక్క, న్యాయవాది కట్టా భగవంతరెడ్డి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ లను అమలు చేయటం లేదని తెలిపారు. రుణమాఫీ విషయంలో పూర్తిగా విఫల మయ్యారని విమర్శించారు. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. మూసి ప్రక్షాళనకు-ఫార్మా కంపెనీలకు పొంతన పొస గదనీ, లగచర్ల ఘటనపై ప్రజా కమిటీ విచారణకు ఆదేశించాలని కోరారు. ఫార్మా కంపెనీలకు ఇచ్చిన అనుమతులన్నింటినీ రద్దుచేసి హైదరాబాద్‌తో పాటు, సారవంతమైన తెలంగాణ భూములను రక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి రాష్ట్ర నాయకులు: జి. వెంకటేశ్వరరావు , రవిచంద్ర, యాదయ్య, రమ, రమేష్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను ఏబీసీడీ, ఈగా వర్గీకరించాలి

- రజక వృత్తిదారుల సంఘం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లను ఏబీసీడీ, ఈగా వర్గీకరించాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బీసీ డెడికేటెడ్ కమిటీ చైర్మెన్ వెంకటేశ్వరరావుకి మేదరి మహేంద్ర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జరీగల శ్రీనివాస్, హైదరాబాద్ టీఆర్‌పీఎస్ అధ్యక్షులు చారకొండ వెంకటస్వామితో పాటు పలువురితో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 129 బీసీ తరగతులకు గాను కొన్ని తరగతులు మాత్రమే బీసీ రిజర్వేషన్లను పొందుతున్నాయని తెలిపారు. బీసీలోని అన్ని తరగతులకు రిజర్వేషన్లు ఇవ్వాలనీ, వెనుకబడిన తరగతులందరికి స్థానిక సంస్థలో ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ ఫార్మాసిస్టుల సమస్యలు పరిష్కరించండి

- సీఎంకు తెలంగాణ గవర్నమెంట్ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ ఫార్మసిస్టుల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు సీఎంకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ఫార్మసీ యాక్ట్ 1948, సెక్షన్ 42ని కఠినంగా అమలు చేయాలని కోరారు. డాక్టర్లను రెగ్యులర్ చేసినట్టుగానే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఫార్మాసిస్టులను పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని కోరారు. లేకపోతే 30 శాతం వెయిటేజీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పని ఒత్తిడి తగ్గించేందుకు వీలుగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు ఫార్మాసిస్టులను నియమించాలని పేర్కొన్నారు. ప్రతి ఫార్మాసిస్టు సర్వీస్ కాలంలో కనీసం నాలుగు పదోన్నతులు కల్పించాలని విన్నవించారు. తెలంగాణ ఏర్పడ్డాక గత పదేండ్లలో ఫార్మాసిస్టుల ఒక్క సమస్యా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయంలో ప్రాసెస్‌లో ఉన్న ఫార్మాసీ ఆఫీసర్ ఫైలు తెప్పించి వెంటనే గెజిట్ ద్వారా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఫార్మసీ డైరెక్టరేట్ ఏర్పాటు చేసి ఫార్మాసిస్టుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



ఆవిష్కరణల రంగంలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆవిష్కరణల రంగంలో హైదరాబాద్ గ్లోబల్ సిటీగా తన స్థానాన్ని మరింతగా సుస్థిర పర్చుకుంటోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం హైటెక్ సిటీలో గల తత్వ నాలెడ్జ్ పార్కులో ఎవర్‌నార్త్ ఆరోగ్య సేవల సంస్థ ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి గ్లోబల్ సామర్థ్య కేంద్రాన్ని(జీసీసీ) మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవర్ నార్త్ ఏర్పాటు ద్వారా వెయ్యి మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయని తెలిపారు. బెంగళూరులోని సిగ్నా హెల్త్ సొల్యూషన్స్ సంస్థ అంతర్జాతీయ ఆరోగ్య వ్యాపారానికి డేటా, అనలిటిక్స్ లాంటి సాంకేతిక సేవలను అందించే కేంద్రంగా ఎవర్ నార్త్ పనిచేస్తుందని వివరించారు. సిగ్నా సంయుక్త భాగస్వామ్యం ద్వారా ఎవర్ నార్త్ 1.9 కోట్ల భారతీయులకు ఆరోగ్య సేవలను అందిస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిగ్నా గ్రూప్ ప్రధాన సమాచార అధికారి నోయెల్ ఎడర్, రాష్ట్ర ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, రాష్ట్ర లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

- నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి
- మెడికల్ కళాశాల ఘటనపై విచారణ



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ర్యాగింగ్‌కు పాల్పడితే ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి అన్నారు. ఈనెల 11న సాయంత్రం నల్లగొండ మెడికల్ కాలేజ్ హాస్టల్‌లో సీనియర్లు జూనియర్లను ర్యాగింగ్ చేస్తూ, భౌతిక దాడి చేశారని కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ రామచంద్రు ఫిర్యాదు చేశారన్నారు ఈ మేరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బీఎన్ఎస్ సెక్షన్స్‌తోపాటు ర్యాగింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు మంగళవారం డీఎస్పీ వెల్లడించారు. దాడికి పాల్పడిన వారిని విచారించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆదేశానుసారం మెడికల్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. కాలేజీలు, హాస్టళ్లలో ర్యాగింగ్ లాంటి ఏమైనా జరిగితే వెంటనే పోలీసులకుగానీ, డయల్ 100కిగానీ సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ర్యాగింగ్ భూతాన్ని సమిష్టిగా ప్రతి ఒక్కరూ పారదోలాలన్నారు.

21 నుంచి 24 వరకు ప్రపంచ మత్స్యకార దినోత్సవాలు

- ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలో ఈనెల 21 నుంచి 24 వరకు మత్స్యకారుల దినోత్సవాలను నిర్వహిస్తామని తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం గ్రౌండ్ దగ్గర, ఐమాక్స్ థియేటర్ పక్కన జరగబోయే ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఉత్సవాలను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రారంభించనున్నారని తెలిపారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరుకానున్నట్టు తెలిపారు. ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా మత్స్యకారులు వివిధ రకాల ఫిష్ వంటకాలను ప్రదర్శిస్తారు. ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్లకు జీతాలు పడ్డాయ్...



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 194 మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వారి ఖాతాల్లో మంగళవారం జీతాలు జమ అయ్యాయి. 'ప్రభుత్వ ఉద్యోగులే... 1న జీతం రాదు'అనే శీర్షికన నవతెలంగాణలో మంగళవారం ప్రత్యేక కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీతాలు ఎందుకు ఆలస్యమవుతున్నాయని మోడల్ స్కూల్ అదనపు సంచాలకులను సమాచారం అడిగినట్టు తెలిసింది. వెంటనే వారికి జీతాలు చెల్లించాలని కోరినట్టు సమాచారం. దీంతో మంగళవారం సాయంత్రం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సంబంధించిన అక్టోబర్ జీతాలను వారి ఖాతాల్లో జమ చేయడం గమనార్హం. దీంతో మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న మూడు వేల మంది రెగ్యులర్, 1,500 మంది ఔట్‌సోర్సింగ్, అవర్లీ బేస్డ్ ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. జీతాలను విడుదల చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి టీఎస్ఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి కొండయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ మహేష్, టీఎంఎస్టీఏ అధ్యక్షులు భూతం యాకమల్లు, పీఎంటీఏటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీశ్ హర్షం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారికి ధన్యవాదాలు తెలిపారు. 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతినెలా ఒకటో తేదీన జీతాలివ్వాలని కోరారు.

విద్యుత్ ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయాలి



- తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ డిమాండ్
- డిసెంబర్ మొదటివారంలో జిల్లాల పర్యటన
- 10వ తేదీ లోపు చలో విద్యుత్ సౌధ చలో అసెంబ్లీ కూడా...
- భవిష్యత్ కార్యాచరణ ప్రకటన

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 20వేల మంది ఆర్టిజన్లను విద్యార్హతలను బట్టి పర్మినెంట్ ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ డిమాండ్ చేసింది. ఇలా చేయడం వల్ల విద్యుత్ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి అదనపు ఆర్థికభారం ఉండబోదని జేఏసీ నేతలు తెలిపారు. మంగళవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జేఏసీ నాయకుల సమావేశం ఆర్గనైజింగ్ సెక్రటరీ కే శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగింది. జేఏసీ చైర్మెన్ కే ఈశ్వరరావు (టీజీయూఈఈయూ-సీఐటీయూ), కన్వీనర్ ఎమ్ఏ వజీర్ (టీఎస్‌పీఈయూ-1535), కో చైర్మెన్లు బీ శంకర్ (ఏఐటీయూసీ-హెచ్64), వీ నరేందర్, సీహెచ్ ఎల్లయ్య (బీవీఏయూ-541), కో కన్వీనర్ వడ్ల తిరుపతి (టీఆర్‌వీకేఎస్-హెచ్58) తదితరులు మాట్లాడారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన జేఏసీ నేతలు కూడా సమావేశంలో తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణను జేఏసీ రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది.

డిసెంబర్ మొదటివారంలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పర్యటనలు చేయాలని నిర్ణయించారు. అలాగే డిసెంబర్ 10వ తేదీలోపు చలో విద్యుత్ సౌధ పేరుతో భారీ ప్రదర్శన నిర్వహించాలనీ, ఈలోపు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైతే చలో అసెంబ్లీ ఆందోళన నిర్వహించాలని పిలుపునిచ్చారు. గతంలో ఏపీఎస్ఈబీ, ట్రాన్స్‌కో, డిస్కంల్లో పలువురు ఐఏఎస్ అధికారులు సీఎమ్‌డీలుగా ఉన్నప్పుడు విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్, కాంట్రాక్ట్ ఔట్‌స్టాండింగ్ వర్కర్స్‌ను రెగ్యులర్ చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్టిజన్లు అనేక ఆశలు పెట్టుకున్నారని చెప్పారు. ఇప్పటికే పలు రూపాల్లో తమ డిమాండ్‌ను విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆర్టిజన్స్ విద్యార్హతలను బట్టి జేఎల్ఎమ్, సబ్ ఇంజినీర్, జూనియర్ అసిస్టెంట్, సబార్డినేట్ పోస్టుల్ని భర్తీ చేయాలని కోరారు.

డిమాండ్ సాధన కోసం పోరుమార్గం తప్ప, మరో ప్రత్యామ్నాయం లేదని స్పష్టం చేశారు. భవిష్యత్ కార్యాచరణలో ఆర్టిజన్లు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వానికి తమ డిమాండ్‌ను తెలపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేఏసీ ఫైనాన్స్ సెక్రటరీ ఎస్ సదానందం, మీడియా ఇంచార్జి జే ప్రసాద్‌రాజు, జాయింట్ సెక్రటరీలు ఎస్ చంద్రారెడ్డి (టీజీయూఈఈయూ-సీఐటీయూ), కే లింగం (టీఎస్‌పీఈయూ-1535), కే కృష్ణ (ఏఐటీయూసీ-హెచ్64), కే రఘునాథ్‌రెడ్డి (జెన్‌కో హైడల్) తదితరులు పాల్గొన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వమా, పోలీస్ రాజ్యమా..?

- బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్తుంటే అడ్డుకోవడం దారుణం : పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య



నవతెలంగాణ-కొండగల్,బొంరాస్‌పేట్

ఇది ప్రజా ప్రభుత్వమా, పోలీస్ రాజ్యమా అని పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య, రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ. సీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిందని ప్రగతిభవన్ చుట్టూ కంచెలు తొలగించి అరాచకపు పాలనకు చరమగీతం పాడామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు నియంతలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల, హక్కింపేట్, పోలేపల్లి, రోటి బాండ తండా, పులిచర్లకుంటా తండా గ్రామాల్లో బాధిత రైతులను పరామర్శించి నిజానిజాలను తెలుసుకునేందుకు వచ్చిన ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) నాయకులను తుంకిమెట్ల దగ్గర పోలీసులు అడ్డగించి వారిని అరెస్టు చేసేందుకు ప్రయత్నించడంతో వారు రోడ్డుపై బైటాయించారు. దాంతో పోలీసులు వారిని రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లగా పీఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ సంధ్య బట్టలు చినగడంతో పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యబద్ధంగా రైతు కుటుంబాలను పరామర్శించేందుకు వస్తే పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. రైతులు తమ భూములు ఇవ్వమంటే బలవంతంగా భూములు తీసుకోవాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. రాత్రుళ్లు భూ బాధిత రైతుల ఇండ్లకు వెళ్లి తలుపులు కొట్టి మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, దాంతో ఆయా గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని చెప్పారు. గ్రామాలు వదిలి వెళ్ళిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియంత పాలన పోయి ప్రజాస్వామ్య పాలన రావాలన్న ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తే ఇప్పుడు వారూ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా పోలీసు అధికారులను ఇక్కడ గ్రామాల నుంచి పంపించి ప్రజలకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి కేసులను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి గీత, జాతీయ నాయకురాలు ఝాన్సీ, ఇండిపెండెంట్ జర్నలిస్టు సజయ, జర్నలిజం ప్రొఫెసర్ పద్మజ, తెలంగాణ డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్ లేజి జోసెఫ్, నాయకులు మహేందర్. మల్లేష్ పాల్గొన్నారు.

పెన్షనర్లను నిరాశకు గురిచేయొద్దు

టీపీఆర్‌పీఏ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని పెన్షనర్లను ప్రభుత్వం నిరాశకు గురిచేయొద్దని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ల అసోసియేషన్ (టీపీఆర్‌పీఏ) ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ల ఎదుట పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టర్లను కలిసి వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తామంటూ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా మొదటి తేదీన పెన్షన్ తప్ప మరే సమస్య కూడా పరిష్కారం కాలేదన్నారు. ఐదు డీఆర్‌లు ఇవ్వాల్సి ఉన్న చోట కనీసం రెండైనా ఇస్తారని ఎదురుచూస్తే కేవలం ఒక డీఆర్ ప్రకటించి తీవ్ర నిరాశకు ప్రభుత్వం గురిచేసిందని అన్నారు. సమస్యల పరిష్కారం విషయంలో సానుకూలంగా వ్యవహరించాలనీ, లేదంటే మూడో దశలో హైదరాబాద్‌లో వచ్చే నెలలో పెద్ద ఎత్తున ధర్నాకు సమాయత్తమవుతామని హెచ్చరించారు. నాలుగు డీఆర్‌లను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. సీపీఎస్ నిలుపుదలను కోర్టుకు వెళ్లిన వారికే కాకుండా అందరికీ అమలు చేయాలని చెప్పారు. వేతన సవరణ కమిషన్ నివేదికను తెప్పించుకుని రెండో పీఆర్సీని అమలు చేయాలన్నారు. గత వేతన సవరణ కమిషన్ చెప్పినట్టు 20 ఏండ్ల సర్వీసుకి పూర్తి పెన్షన్ చెల్లించాలని కోరారు. రూ.398 వేతన సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని చెప్పారు. పెన్షనర్ల హెల్త్ కార్డుల ద్వారా అన్ని కార్పొరేట్, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎటువంటి షరతుల్లేకుండా అన్ని రకాల వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో టీపీఆర్‌పీఏ నాయకులు స్వరాజ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు సమాచారమిస్తే క్రిమినల్ చర్యలు

- వెనకబడిన తరగతుల స్థితిగతులపై బహిరంగ విచారణ
- వర్గీకరణ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని వినతులు : ఖమ్మంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

జనాభా దామాషా ప్రకారం బీసీలకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, దీనిలో భాగంగానే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టిందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్ తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల స్థితిగతులపై బహిరంగ విచారణ నిర్వహించారు. దీనిలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ముజమ్మిల్ ఖాన్, జితేశ్ వి. పాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో చైర్మెన్ నిరంజన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు బహిరంగ విచారణ చేపట్టినట్టు చెప్పారు. బీసీల్లో పెద్ద కులాల వారే అన్ని అవకాశాలు పొందుతున్నారనే అభిప్రాయం కొంతమంది వ్యక్తం చేశారని నిరంజన్ తెలిపారు.

బీసీ ఏ, బీ, సీ, డీ వర్గీకరణ చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని కొంతమంది సూచించారని తెలిపారు. ప్రజా ప్రయోజనం కోసమే సర్వే చేపట్టామని, ఆధార్ కార్డు ద్వారా ఇది వరకే ప్రజల సమాచారం ప్రభుత్వం వద్ద ఉందని, ఎటువంటి ఆందోళన అవసరం లేదన్నారు. ఎవరైనా తప్పుడు సమాచారం ఇస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంచార జాతుల వారు తమను ప్రత్యేకంగా గుర్తించాలని, చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, వారికి కార్మిక చట్టం తీసుకురావాలని కోరినట్టు తెలిపారు. బత్రాజులను బీసీ- ఏ లో చేర్చాలని, వెదురు సంఘం వారికి అవసరమైన రా మెటీరియల్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లోని గౌండ్ల కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని, గంగపుత్రులు ఆంధ్ర నుంచి వలస వచ్చినట్టు తప్పుడు సర్టిఫికెట్లు అందిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.

ఈ సమావేశంలో బీసీ కమిషన్ ప్రత్యేక అధికారి సతీష్, ఖమ్మం బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, కొత్తగూడెం బీసీ అభివృద్ధి అధికారిణి ఇ. ఇందిర, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



విశ్వకర్మ వృత్తిదారుల అభివృద్ధికి కృషి చేయాలి

- వచ్చే బడ్జెట్లో రూ. 250 కోట్ల నిధులు కేటాయించాలి : తెలంగాణ విశ్వకర్మ వృత్తిదారుల సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో విశ్వకర్మ వృత్తిదారుల వృత్తి రక్షణ, ఉపాధి, జీవిత భద్రత కోసం రూ.250 కోట్ల నిధులు కేటాయించి ఖర్చు చేయాలని తెలంగాణ విశ్వకర్మ వృత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఆ సంఘం ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని తెలుగు సంక్షేమ భవన్‌లో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌కు వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ విశ్వకర్మ వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి అధికారులతో సమావేశం జరిపి, ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే బడ్జెట్‌లో న్యాయం చేసేందుకు కషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు లెల్లెల బాలకృష్ణ, సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కూరెళ్ళ నరసింహచారి, రాళ్లబండి కుమారస్వామి, ఉపాధ్యక్షులు యాదగిరి చారి, సహాయ కార్యదర్శి గుంటోజు భీష్మ చారి, రాష్ట్ర నాయకులు వెల్మలపల్లి వెంకటాచారి, జగదీశ్వరచారి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

24న అఖిలపక్ష సమావేశం

- 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముందు నవంబర్ 24 (ఆదివారం)న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం ఎక్స్‌లో తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల దృష్ట్యా నవంబర్ 24న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20న ముగుస్తాయి. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తైన సందర్భంగా సంవిధాన్ సదన్ (రాజ్యాంగ దినోత్సవం)ను సెంట్రల్ హాల్‌లో లేదా పాత పార్లమెంట్ భవనంలో నిర్వహించనున్నారు. ప్రభుత్వం తన ఎజెండాను ప్రతిపక్షాలకు తెలియజేయడానికి అలాగే పార్లమెంటులో ఏయే పార్టీలు చర్చించాలనుకుంటున్న అంశాలపై చర్చించడానికి సమావేశాలకు ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించడం ఆనవాయితీగా ఏర్పాటు చేస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పలు కీలక అంశాలపై లోకసభ, రాజ్యసభ సభ్యులు చర్చించనున్నారు. అలాగే, పలు బిల్లులను సైతం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై జేపీసీ నివేదిక పార్లమెంట్ ముందుకు రానుంది. అనంతరం బిల్లును సభలో ప్రవేశపెడతారు. అలాగే జమిలీ ఎన్నికలకు సంబంధించిన బిల్లునూ తీసుకురావడనికి ప్రభుత్వం యోచిస్తోంది. 18వ లోక్‌సభ తొలి వర్షాకాల సమావేశాలు జులై 22 నుంచి ఆగస్టు 9 వరకు జరిగాయి.

బీసీ-సీ రిజర్వేషన్లను 10 శాతానికి పెంచాలి : ఆర్.ఎస్.జె థామస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీసీ-సీ రిజర్వేషన్లను ఒక శాతం నుంచి 10 శాతానికి పెంచాలని జైస్వరాజ్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.జె.థామస్ ఒక ప్రకటన విడుదల చేశారు. దళిత క్రైస్తవుల జనాభా పెరిగిందనీ, గతంలో ఇచ్చిన ఒక శాతాన్నే కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా 10 శాతానికి పెంచాల్సిన అవసరముందని పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు మైనార్టీల్లో ప్రత్యేక స్థానాలు కల్పించాలని కోరారు. క్రైస్తవులపై దాడులను నిరోధించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. మణిపూర్‌లో దాడుల తర్వాత దేశవ్యాప్తంగా క్రైస్తవులపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.

సామాజిక కార్యకర్తల్ని అడ్డుకోవడం దుర్మార్గం : మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నిజనిర్ధారణ కోసం లగచర్ల వెళ్లిన సామాజిక కార్యకర్తలు, పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య, ఇతర మహిళా సభ్యులను అడ్డుకోవటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి హరీశ్‌రావు విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కంచెలు, ఆంక్షలు, నిర్బంధాలు లేని పాలన అని చెప్పిన సీఎం రేవంత్.. అవి లేకుండా పాలన చేయలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. లగచర్లలో గిరిజన బిడ్డలకు జరిగిన అన్యాయం వెలుగు చూడకుండా ఎంత మందిని అడ్డుకుంటారు? అని ప్రశ్నించారు. అధికారం ఉందని అహంకారంతో సీఎం సాధారణ ప్రజలనే కాదు, జర్నలిస్టులు, మానవహక్కుల కార్యకర్తలను నిర్బంధాలకు గురిచేస్తున్నాడనీ, నిర్బంధ, నిరంకుశ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు.

మూసీలోనే కాంగ్రెస్ మునిగిపోతది

- మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అధికార కాంగ్రెస్ మూసీలోనే మునిగి పోవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వచ్చే ఎన్నికలనాటికి బీఆర్ఎస్ ఉండబోదని జోస్యాలు చెబుతున్నారనీ, అది ఎప్పటికీ నెరవేర బోదని అన్నారు.

కాంగ్రెస్‌ను ముంచడానికి రేవంత్ ,మహేష్ కుమార్ గౌడ్ చాలని చెప్పారు. ప్రజల్లో ఎవరిని కదిలించినా రేవంత్ ప్రభుత్వం మీద ఆగ్రహం కట్టలు తెచ్చుకుంటున్నదని తెలిపారు. రుణమాఫీ విషయంలో ఆ విషయం బయట పడిందన్నారు. సమన్వయం లేకుండా కాంగ్రెస్ పాలన నడుస్తోందని చెప్పారు. ఇది భ్రష్టు పట్టిన పాలనని విమర్శించారు.

లగచర్లలో పట్టపగలు మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా ? కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లగచర్లలో అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండే చేయడమే కాకుండా పట్టపగలు వెళ్లిన మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా ? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ట్వీట్ చేశారు. నిజనిర్ధారణకు వెళ్లిన వారిని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది ? వాస్తవాలను తొక్కిపెట్టాలని ఈ సర్కారు ఎందుకు ప్రయత్నిస్తోంది ? సీఎం సొంత ఇలాకాలో ఇంతటి నిర్బంధం ఏమిటి ? కొడంగల్ ఏమైనా పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా? లేక లగచర్ల చైనా బార్డర్లో ఉన్న కల్లోలిత ప్రాంతమా ? అని ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్‌నెట్ సేవలు నిలిపివేశారనీ, కొడంగల్‌కు వెళ్లే అన్ని దారుల్లో పోలీసుల పహారా ఏర్పాటు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ దాచే ప్రయత్నం చేసినా నిజం దాగదని తెలిపారు. ఇప్పటికే లగచర్లలో కాంగ్రెస్ సర్కారు కిరాతకం ఢిల్లీకి చేరిందనీ, అక్కడ కాంగ్రెస్ అరాచకపర్వంపైనే తీవ్ర చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలను అడ్డుకోవడం అంటేనే కాంగ్రెస్ సర్కారు తప్పుచేసినట్టు ఒప్పుకున్నట్టే లెక్క అని స్పష్టం చేశారు. మహిళా సంఘాలను అడ్డుకున్నందుకు క్షమాపణలు చెప్పాలనీ, లగచర్లలో నిర్బంధాన్ని ఎత్తేసి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

బిజినెస్

ఈఎంఐ పద్ధతిలో బంగారం రుణాల చెల్లింపు..!



న్యూఢిల్లీ : బంగారం తనఖా రుణాల్లో ఇప్పటి వరకు ఈఎంఐ (నెల వారి వాయిదాలు) చెల్లించే పద్ధతి లేక అనేక మంది ఏకకాలంలో అప్పులు చెల్లించలేక ఆ పసిడిని వదిలేసుకుంటున్న ఘటనలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. మరోవైపు ఈ రుణాల జారీలో అనేక లోపాలు ఉన్నాయి. బంగారం విలువ నిర్ధారణలో లోపాలు, వేలంలో పారదర్శకత లేమి వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు రుణ గ్రహీతలు వడ్డీ చెల్లించి బంగారం రుణాలను దీర్ఘకాలం కొనసాగిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గుర్తించింది. వీటిని సరిదిద్దాలని ఆర్‌బీఐ ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనికి అనుగుణంగా బ్యాంక్‌లు కొత్త విధానాన్ని తీసుకురావాలని భావిస్తున్నాయి. రుణం పొందిన వెంటనే సమానమైన నెలవారీ వాయిదాలలో వడ్డీ, అసలు చెల్లించేలా కొత్త విధానాన్ని రూపొందిస్తున్నాయని సమాచారం. రుణదాతలు రుణగ్రహీతల చెల్లింపు సామర్థ్యాన్ని పరిశీలించాలని, కేవలం పూచీకత్తుపై మాత్రమే ఆధారపడకూడదని ఆర్‌బీఐ ఇటీవల ఆదేశాలు జారీ చేసిందని సీనియర్ బ్యాంకింగ్ అధికారి ఒకరు తెలిపారు. ప్రస్తుతం బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు బంగారం తాకట్టుపై ఇచ్చే రుణాల చెల్లింపునకు బుల్లెట్ రీపేమెంట్ ఆప్షన్ ఇస్తున్నాయి. రుణ కాలపరిమితి పూర్తయిన తర్వాత రుణ గ్రహీత తాను తీసుకున్న మొత్తం రుణం ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. అదే విధంగా గడువుకు ముందే అసలూ వడ్డీ చెల్లించి రుణగ్రహీత తాను తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకోవచ్చు. ఆర్‌బీఐ గణంకాల ప్రకారం.. గత సెప్టెంబర్ 20 నాటికి బ్యాంకులన్నీ సుమారు 1.4 లక్షల కోట్ల విలువైన బంగారం తనఖా రుణాలు జారీ చేశాయి. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే తాకట్టు రుణాలు 14.6 శాతం పెరిగాయి. ఈ క్రమంలోనే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు కూడా నెలవారీ వాయిదాల విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఆర్‌బీఐ ఇటీవల తమ సర్క్యులర్‌లో పేర్కొంది.

ఆర్‌బీఐ గవర్నర్ దాస్ పదవీకాలం మళ్లీ పొడిగింపు..!



ముంబయి : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ పదవీకాలాన్ని కేంద్రం మరోసారి పొడిగంచే యోచనలో ఉందని సమాచారం. ప్రధాని మోడీకి నమ్మిన బంటుగా గుర్తింపు పొందిన దాస్ ప్రస్తుత పదవీకాలం డిసెంబర్ 10తో ముగియనుంది. ఈ స్థానం కోసం ఇతర అభ్యర్థులను ఎవరినీ ఇప్పటి వరకూ ఎంపిక చేయలేదని సమాచారం. దీంతో ఆయన పదవీకాలం రెండోసారి పొడిగించే అవకాశం ఉందని స్పష్టమవుతోంది. 2018 డిసెంబర్ 12న ఆర్‌బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2021 డిసెంబర్ 10కి ఆయన మూడేండ్ల పదవీ కాలం ముగియడంతో మరోసారి పొడిగించింది.

వేగంగా హైదరాబాద్ అభివృద్ధి

- రియాల్టీలోనే టాప్
- నైట్‌ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్

ముంబయి : దేశంలోనే హైదరాబాద్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ ఇండియా తెలిపింది. ఆరు ప్రధాన నగరాల పనితీరును అంచనా వేసి ఓ రిపోర్ట్‌ను రూపొందించింది. ఇందులో స్థూలంగా, రియల్ ఎస్టేట్ పరంగా హైదరాబాద్ అగ్రభాగంలో నిలిచింది. బలమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెరుగుతున్న రియల్ ఎస్టేట్ డిమాండ్, అధిక ఆదాయాలు కలిగిన జనాభా, ఆర్థికాభివృద్ధి విధాన చర్యలతో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపింది. బెంగళూరు రెండవ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా ఉందని వెల్లడించింది. తర్వాత స్థానాల్లో ముంబయి, ఢిల్లీ-ఎన్‌సీఆర్ ఉన్నాయని నైట్ ఫ్రాంక్ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గులామ్ జియా పేర్కొన్నారు. దేశాన్ని స్థిరమైన వృద్ధిలో నడిపించడంలో ఈ ఆరు నగరాల సమ్మిళిత పట్టణ అభివృద్ధి ప్రత్యేక అవకాశాలను అందిస్తుందన్నారు. గడిచిన దశాబ్దకాలంలో హైదరాబాద్ నగరం నివాస అమ్మకాల్లో ప్రతీ ఏడాది సగటున 10 శాతం వృద్ధిని నమోదు చేసిందని నైట్‌ఫ్రాంక్ పేర్కొంది. ఇది బలమైన డిమాండ్‌ను ప్రతిబింబిస్తుందని తెలిపింది.

అమాంతం లేచి..పడిన మార్కెట్లు

- నేడు సెలవు

ముంబయి : వరుసగా ఏడు రోజులు భారీ నష్టాలను ఎదుర్కొన్న దలాల్ స్ట్రీట్‌కు ఎట్టకేలకు స్వల్ప ఉపశమనం లభించింది. మంగళవారం సెషన్ ప్రారంభంలో అమాంతం పెరిగిన స్టాక్ మార్కెట్లు.. ఓ దశలో అమ్మకాల ఒత్తిడితో భారీ లాభాలు ఆరంభమైనప్పటికీ.. తుదకు సానుకూలంగానే ముగిశాయి. బీఎస్‌ఇ సెన్సెక్స్ ఉదయం 77,548 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఓ దశలో దాదాపు 1100 పాయింట్లకు పైగా పెరిగి 78,451 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరలో అమ్మకాల ఒత్తిడి చోటు చేసుకోవడంతో 239 పాయింట్ల లాభంతో 77,578.38 వద్ద ముగిసింది. నిఫ్టీ 64.70 పాయింట్ల లాభంతో 23,518 వద్ద ముగిసింది. రష్యా, ఉక్రెయిన్ పరిణామాలు మళ్లీ తీవ్రరూపం దాల్చుతున్నాయనే సంకేతాలు ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా, టైటాన్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతీ సుజుకీ షేర్లు అధికంగా నష్టపోయాయి. మహారాష్ట్ర ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో బుధవారం మార్కెట్లకు సెలవు ప్రకటించారు. తిరిగి గురువారం తెరుచుకోనున్నాయి.

హైదరాబాద్‌కు సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ స్పేస్‌షిప్

హైదరాబాద్ : ఐటీసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ఆధ్వర్యంలోని ఐకానిక్ ఫాంటసీ స్పేస్‌షిప్ వినూత్న ప్రచారాన్ని హైదరాబాద్‌కు చేర్చినట్టు తెలిపింది.. పిల్లల్లోని ఊహలకు జీవం పోసేలా మద్దతునిచ్చే ఈ కార్యక్రమం బెంగళూరు, చెన్నయ్‌లలో విజయవంతమైందని పేర్కొంది. తన క్యాంపెయిన్ 'బింగ్ ఫాంటసీస్ : గివింగ్స్ టు యువర్ ఇమాజినేషన్'ను కొనసాగిస్తున్నట్టు పేర్కొంది. నగరంలోని నాగార్జున మాంటిస్సోరి ఐబిటి కాన్సెప్ట్ స్కూల్‌లో ఈ కార్యక్రమం జరిగిందని తెలిపింది. పిల్లల జీవితాన్ని సాధారణ స్థాయి నుంచి అసాధారణంగా మార్చేందుకు ఫాంటసీ ఊహ శక్తి కీలకమని ఆ సంస్థ ప్రతినిధి అలీ హారిస్ పేర్కొన్నారు.

వరంగల్‌కు ఉత్కర్ష్ ఎస్‌ఎఫ్‌బీ విస్తరణ

హైదరాబాద్ : తమ నూతన బ్యాంకింగ్ అవుట్‌లెట్‌ను వరంగల్‌లో ఏర్పాటు చేసినట్టు ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ తెలిపింది. ఈ సాంస్కృతిక నగరంలో కొత్త అవుట్‌లెట్‌ను తెరవడం సంతోషంగా ఉందని ఆ బ్యాంక్ ఎండీ, సీఈఓ గోవింద్ సింగ్‌పేర్కొన్నారు. దీంతో తెలంగాణలో ఐదు శాఖలకు, దేశంలో 986 బ్యాంకింగ్ అవుట్‌లెట్‌లకు పెంచుకున్నట్లయ్యిందని పేర్కొంది.

విశాఖలో ఘోరం

పెండ్లి పేరుతో నయవంచన

- స్నేహితులతో కలిసి పలుమార్లు లైంగికదాడి
- వీడియో చిత్రీకరణ.. బెదిరింపులు
- బాధితురాలి ఆత్మహత్యాయత్నం
- నిందితుల్లో ముగ్గురు న్యాయ విద్యార్థులు



విశాఖ : ఏపీలో మహిళలపై అకృత్యాల పర్వానికి అంతులేకుండా పోతోంది. తాజాగా ఆర్థిక రాజధాని విశాఖలో మరో ఘోరం చోటుచేసుకుంది. ప్రేమ, పెండ్లి పేరుతో ఒక యువతిని మోసం చేయడంతో పాటు, తన స్నేహితులను కూడా ఆమెపై పలు మార్లు లైంగికదాడికి ఉసిగొల్పిన ఒక కామాంధుని ఉదంతం వెలుగులోకి వచ్చింది. వీరి బారినుండి బయటపడే మార్గం తోచక ఆ బాధిత యువతి ఆత్మహత్యయత్నం చేయడంతో ఈ దారుణం బట్టబయలైంది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనలో బాధిత యువతితో పాటు, నిందితుల్లో ముగ్గురు న్యాయవిద్యార్థులు కావడం దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బాధితురాలి కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం... గాజువాక ప్రాంతంలోని పెదగంట్యాడకు చెందిన ఒక విద్యార్థిని విశాఖ నగర పరిధి పోతిన మల్లయ్యపాలెంలోగల న్యాయ విద్యా పరిషత్ కళాశాలలో న్యాయ విద్య అభ్యసిస్తోంది. ఆ కళాశాలకే చెందిన వంశీ అనే విద్యార్థి ఆమెకు ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. పెండ్లి చేసుకుంటానని నమ్మించి విశాఖ నగరంలోని డాబాగార్డెన్స్‌లోగల తన స్నేహితుని గదికి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన అదే కళాశాల విద్యార్థి వంశీ స్నేహితుడు బొడ్డు జగదీష్ (27) దీన్ని రహస్యంగా వీడియో తీశాడు. ఆ వీడియోను చూపి బెదిరిస్తూ వంశీ, జగదీశ్‌లతో పాటు మరో ఇద్దరు కలిసి ఆ విద్యార్థినిపై అదే రూమ్‌లో మరోమారు లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన ఆగస్టులో జరగగా ఆ తరువాత కూడా ఈ అమానుష కాండ కొనసాగింది. బాధిత యువతి ఎన్నిసార్లు బతిమలాడినా, కన్నీళ్లు పెట్టుకున్నా ఫలితం కనిపించకపోగా నిందితులు మరింతగా బరితెగించారు. దీంతో ఏం చేయాలో అర్థం కాని ఆ విద్యార్థిని పెదగంట్యాడలోని తన నివాసంలో సోమవారం (ఈ నెల 18వ తేది) ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆమె ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన తండ్రి ఆమె ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. జరిగిన ఘోరం తెలియడంతో వెంటనే కుటుంబ సభ్యులు గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టి నిందితులను నలుగురినీ అదుపులోకి తీసుకున్నారు. వారిలో వంశీ, ఆనంద్, జగదీష్ లా స్టూడెంట్స్ కాగా, మరో నిందితుడు రాజేష్ వరుణ్ మోటర్స్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్నాడు. లైంగికదాడి ఘటనపై సోమవారం సాయంత్రం తమకు ఫిర్యాదు అందిందని, సంఘటన తీవ్రత దృష్ట్యా నగర పోలీస్ కమిషనర్‌కు సమాచారం అందించామని టూటౌన్ పోలీసులు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధిత యువతి నుంచి స్టేట్‌మెంట్ తీసుకొని ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

క్రమబద్ధీకరించిన ఉద్యోగులు ఆందోళన చెందొద్దు : టీజీజేఎల్‌ఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో క్రమబద్ధీకరణ అయిన ఉద్యోగులు, అధ్యాపకులు ఎవరూ ఆందోళన చెందొద్దని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (టీజీజేఎల్‌ఏ-475) కోరింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్, డిగ్రీ కాలేజీల అధ్యాపకుల సంఘం నాయకులు బొంకూరి ప్రవీణ్, పాలిటెక్నిక్ కాలేజీ అధ్యాపకుల సంఘం నాయకులు నవీన్, రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంట్రాక్టు అధ్యాపకులు, ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సంబంధించి హైకోర్టు తుది తీర్పు వెల్లడించిందని తెలిపారు. క్రమబద్ధీకరణ అయిన అధ్యాపకులు, ఉద్యోగులను తొలగించొద్దంటూ తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఖాళీల్లో చట్టప్రారం నియమించాలని ఆదేశించిందని వివరించారు. దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అడ్వకేట్ జనరల్, తమ తరపున వాదించిన హైకోర్టు సీనియర్ న్యాయవాది జీవీఎల్ మూర్తికి ధన్యవాదాలు తెలిపారు.

హైకోర్టు తీర్పు పట్ల హర్షం : టీజేఎల్‌ఏ

రాష్ట్రంలో 24 ఏండ్లుగా కాంట్రాక్టు అధ్యాపకులుగా పనిచేస్తూ గతేడాది రెగ్యులరైజ్ అయిన వారికి అనుకూలంగా హైకోర్టు ఇవ్వడం పట్ల తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం (టీజేఎల్‌ఏ) హర్షం ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకచంద్రం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిరుద్యోగులు కొందరు కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకుల క్రమబద్ధీకరణకు వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. తమ కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయడం సబబేననీ, హైకోర్టు అందుకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. ఇందుకోసం సహకరించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

నియామకపత్రాలివ్వండి

- ప్రజాభవన్‌లో డీఎస్సీ-2008 అభ్యర్థుల విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నియామకపత్రాలను వెంటనే ఇవ్వాలని డీఎస్సీ-2008 అభ్యర్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన దాదాపు 200 మందికిపైగా అభ్యర్థులు వచ్చారు. ధ్రువపత్రాల పరిశీలన పూర్తయి 50 రోజులు గడిచినా ఇంకా నియామక పత్రాలను ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,400 మంది అభ్యర్థులు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరైనట్టు సమాచారం ఉందని వివరించారు. వెంటనే కౌన్సెలింగ్ షెడ్యూల్ ఇచ్చి, నియామకపత్రాలను ఇస్తారని ఆశించామని అన్నారు. కానీ ప్రక్రియ ముందుకు సాగడం లేదని చెప్పారు. ప్రజాభవన్‌లో డీఎస్సీ-2008 అభ్యర్థులతో ప్రణాళికా సంఘం వైస్‌చైర్మెన్ జి చిన్నారెడ్డి చర్చలు జరిపారు. అభ్యర్థుల నుంచి వివరాలు సేకరించారు. వెంటనే విద్యాశాఖ కమిషనర్ ఈవి నరసింహారెడ్డి, ఇతర అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. అభ్యర్థుల జాబితా రూపకల్పన ప్రక్రియ చివరి దశలో ఉన్నదని వారు వివరించినట్టు తెలిసింది. అధికారులతో తాను మరోసారి మాట్లాడతాననీ, రెండు మూడు రోజుల్లో ఈ సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానని అభ్యర్థులకు చిన్నారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ-2008 సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, కార్యదర్శి మెరుగు భాస్కర్, ప్రమీల, మహేశ్వరి, పరమేశ్వరి, జ్యోతిర్మయి, భూపతిరెడ్డి, కర్ణ ప్రసాద్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

టెట్‌కు 2.07 లక్షల దరఖాస్తులు

- నేటితో ముగియనున్న దరఖాస్తు గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు రాష్ట్రవ్యాప్తంగా 2,07,765 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఈ మేరకు టెట్ కన్వీనర్ రమేష్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, టెట్ చైర్మెన్ ఈవి నరసింహారెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్ పేపర్-1కు 61,930 మంది, పేపర్-2కు 1,28,730 మంది, రెండింటికీ 17,104 మంది కలిపి మొత్తం 2,07,765 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు.. టెట్ దరఖాస్తుల సమర్పణకు తుది గడువు బుధవారం వరకే ఉన్న విషయం తెలిసిందే. టెట్‌కు దరఖాస్తు చేసిన అభ్యర్థులు వారి దరఖాస్తులను సవరణ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈనెల 22 వరకు సవరణకు గడువుంది. ఇతర వివరాల కోసం https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే 7032901383/9000756178 నెంబర్లను సంప్రదించాలి.

టెట్ దరఖాస్తు గడువును పెంచాలి

టెట్ దరఖాస్తు గడువును రెండు, మూడు రోజులు పెంచాలని అభ్యర్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారంతో దరఖాస్తు గడువు ముగియనున్న విషయం తెలిసిందే. టెట్ గడువును పొడిగించాలని డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. గ్రూప్-3 పరీక్షల హడావుడిలో అభ్యర్థులు చాలా మంది ఇంకా దరఖాస్తు చేసుకోలేదని వివరించింది.

రష్యాపై దాడి చేస్తే అణు దాడి తప్పదు !

- అమెరికా, నాటో మిత్రపక్షాలకు హెచ్చరిక
- అణు దాడి నిబంధనలను సరళతరం చేసిన పుతిన్
- కీలక పత్రాలపై సంతకాలు

మాస్కో : అణ్వాయుధాలను వినియోగానికి సంబంధించిన నిబంధనలను సరళతరం చేసే పత్రాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంతకాలు చేశారు. అణ్వాయుధ దేశం మద్దతుతో ఏ దేశమైన రష్యాపై దాడి చేసినట్లైతే ఆ దాడిని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని పుతిన్ హెచ్చరించారు. రష్యాపై పెద్దఎత్తున వైమానిక దాడికి దిగినట్లైతే వెంటనే తాము అణ్వాయుధాలను వినియోగిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కొత్త అణు సిద్ధాంత విధానాన్ని ప్రకటించారు. ఉక్రెయిన్‌పై యుద్ధానికి వెయ్యి రోజులు పూర్తయిన నేపథ్యంలో ఈ చర్య వెలువడింది. పైగా అమెరికా సరఫరా చేసిన దీర్ఘశ్రేణి క్షిపణులతో రష్యాలోని లక్ష్యాలపై దాడి చేసేందుకు ఉక్రెయిన్‌ను అనుమతిస్తూ బైడెన్ నిర్ణయం తీసుకున్న వెంటనే పుతిన్ ఈ చర్యలు చేపట్టారు. రష్యాపై దాడికి దిగే సాహసం చేయకుండా పశ్చిమ దేశాలను వెనక్కి మళ్లించేందుకు అవసరమైతే దేశ అణ్వాయుధాలను ఉపయోగించేందుకు సంసిద్ధంగా వున్నట్లు పుతిన్ ప్రకటించారు. బైడెన్ నిర్ణయానికి, రష్యా చర్యకు మధ్య సంబంధం గురించి మీడియా ప్రశ్నించగా, సవరించిన అణు సిద్ధాంతాన్ని సకాలంలో ప్రచురించామని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ చెప్పారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆ పత్రాన్ని సవరించాలని ఈ ఏడాది ప్రారంభంలోనే పుతిన్, అధికార యంత్రాంగాన్ని ఆదేశించారని చెప్పారు. ప్రతిపాదిత అణు సిద్ధాంతంలో మార్పుల గురించి పుతిన్ తొలుత సెప్టెంబరులో ప్రకటించారు.

పశ్చిమ దేశాలు సరఫరా చేసిన ఆయుధాలతో ఉక్రెయిన్ యుద్ధానికి దిగితే రష్యాపై నాటో యుద్ధంచేసినట్లే పరిగణిస్తామని పుతిన్ ఇంతకుముందే అమెరికా, నాటో మిత్రపక్షాలను హెచ్చరించారు. అణు దాడి లేదా సాంప్రదాయ ఆయుధాలతో దాడి వీటిల్లో ఏ దాడికి దిగినా రష్యా అణ్వాయుధాలను ఉపయోగించగలదని సవరించిన ఆ పత్రం పేర్కొంటోంది. బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులు,విమానాలు, డ్రోన్‌లు, ఇతర ఎగిరే ఏ వాహనాలతోనైనా పెద్ద ఎత్తున దాడి చేసినా ఈ నిబంధనలు వినియోగంలోకి వస్తాయని స్పష్టం చేసింది.

డిసెంబర్ 9 డెడ్‌లైన్...

- అప్పట్లోపు ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- లేకుంటే ప్రత్యక్ష ఆందోళనలు తప్పవు : మెజారిటీ జేఏసీ నిర్ణయం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సోనియాగాంధీ జన్మదినమైన డిసెంబర్ 9వ తేదీలోపు ఆర్టీసీలో కార్మిక సంఘాలపై నిషేధం ఎత్తివేసి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టీజీఎస్‌ఆర్టీసీ మెజారిటీ సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. మంగళవారంనాడిక్కడి టీఎమ్‌యూ రాష్ట్ర కార్యాలయంలో జేఏసీ చైర్మెన్ అశ్వత్థామరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. జేఏసీ భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు మర్రి నరేందర్, చెన్నారెడ్డి, పీ కమాల్‌రెడ్డి (ఎస్‌ఎమ్‌యూ), ఆర్‌వీ రెడ్డి (బీఎమ్‌యూ), స్వాములయ్య (టీజేఎమ్‌యూ), పున్న హరికిషన్ (ఎస్‌టీఎమ్‌యూ), రాంబాబు యాదవ్ (టీఆర్‌ఎస్‌కేవీ), సీహెచ్ సుదర్శన్ గౌడ్, అంబరీష్ తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీన ప్రక్రియను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఇతర పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం యాజమాన్యానికి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిర్ణీత గడువులోపు సమస్యలు పరిష్కరించకుంటే ప్రత్యక్ష పోరాటానికి దిగాలని జేఏసీ నేతలు నిర్ణయించారు.

పదవుల కోసం పార్టీలు, మాటలు మార్చే రకం రేవంత్‌రెడ్డి

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పదవుల కోసం పార్టీలు, మాటలు మార్చే రకం రేవంత్‌రెడ్డి అని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ముమ్మాటికీ తెలంగాణకు సోనియాగాంధీ బలిదేవత అన్న రేవంత్ రెడ్డి పదవి కోసం, సంపాదన కోసం ఇటలీ బలిదేవతకి ఊడిగం చేస్తున్నాడని విమర్శించారు. ఆరు గ్యారెంటీలను నెరవేర్చకుండా ప్రజల నోట్లో రేవంత్‌రెడ్డి సర్కారు మట్టి కొట్టిందన్నారు. తెలంగాణలో రాబందుల పాలన పోయి రాక్షసుల పాలన మొదలైందని చెప్పారు. హామీలను గాలికొదిలేసి బూతులు మాట్లాడుతూ నీతులు వల్ల వేయడం మాత్రమే రేవంత్‌రెడ్డి చేశారన్నారు. కేసీఆర్ 10 మింగితే రేవంత్ పదివేలు మింగుతున్నారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం పైసలిస్తేగానీ రాష్ట్ర సర్కారు నడవలేని పరిస్థితిలో ఉందనీ, అలాంటిది మోడీని రేవంత్‌రెడ్డి విమర్శించడం దుర్మార్గమని చెప్పారు. రేవంత్‌రెడ్డి చేస్తున్న అరాచకాలు, దోపిడీలు లెక్కగట్టి బయటపెడుతామనీ, ఆయన దొరతనాన్ని మూసీలో కలుపుతామని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించి గెలిస్తేనే కిషన్‌రెడ్డికి కేంద్ర మంత్రి పదవి వచ్చిందని గుర్తుచేశారు. కిషన్‌రెడ్డికి తెలంగాణలో ఉండే అర్హత లేదని సీఎం రేవంత్‌రెడ్డి ఎలా అంటారని నిలదీశారు. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పైసలు దండుకోవాలనే కుట్రలకు అడ్డుపడుతుండటంతోనే కిషన్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఆయన జెడ్పీటీసీగా పోటీచేసినప్పుడు ఊసరవెల్లి లెక్క ఎర్ర, పచ్చ, పసుపు, రంగురంగుల జెండాలు కప్పుకున్నాడని విమర్శించారు. ఆయన మాట తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధి చెబుతామన్నారు. ఎస్సీమోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ మాట్లాడుతూ..కోట్లాది రూపాయల ప్రజల సొమ్ముతో వరంగల్ సభ జరిపారని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన చరిత్ర రేవంత్‌రెడ్డిదనీ, ఉద్యమ కారులతో కలిసి నడిచింది కిషన్‌రెడ్డి అని గుర్తుచేశారు. కిషన్‌రెడ్డిపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు.

ప్రపంచ గమనం

రష్యాపై సుదూర క్షిపణి దాడులకు ఉక్రెయిన్‌ను అనుమతించిన బైడెన్

- ప్రతిస్పందించిన క్రెమ్లిన్



అమెరికా క్షిపణులను ఉపయోగించి రష్యాపై సుదూర దాడులు చేసేందుకు కీవ్‌ను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అనుమతించారనే విషయం ధృవీకరించబడితే, వివాదాలు నాటకీయంగా పెరుగుతాయని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ తెలిపారు. కీవ్ అమెరికా ఆయుధాలను ఎలా ఉపయోగించవచ్చనే దానిపై ఆంక్షలను తొలగించడానికి బైడెన్ అంగీకరించినట్టు అనేక వార్తా సంస్థలు ఆదివారం పేర్కొన్నాయి. ఉక్రేనియన్ నాయకుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ రష్యాలోని కుర్స్క్ ప్రాంతంపై సుదూర శ్రేణి బాలిస్టిక్ క్షిపణి దాడులను ఆదేశించినట్లు మీడియా సంస్థలు రిపోర్ట్ చేశాయి. సెప్టెంబర్‌లో అమెరికా ప్రభుత్వానికి జెలెన్స్కీ సమర్పించిన 'విక్టరీ ప్లాన్'లో పాశ్చాత్య ఆయుధాలను అనియంత్రిత వినియోగం అవసరమని పేర్కొంది. పాశ్చాత్య గూఢచార సమాచారం, సైనిక నైపుణ్యాల ప్రత్యక్ష సహకారం లేకుండా జెలెన్స్కీ అభ్యర్థించిన తరహాలో క్షిపణి దాడులు అసాధ్యమని ఈ సంవత్సరం ప్రారంభంలో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ అంశంపై మాస్కో వైఖరిని స్పష్టంగా రూపొందించాడని పెస్కోవ్ పేర్కొన్నాడు. అటువంటి దాడులు నిర్వహించినట్లయితే, 'నాటో దేశాలు రష్యాతో యుద్ధంలో ఉన్నాయి' అని భావించవలసి ఉంటుందని ఆయనహెచ్చరించాడు.

అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ జనవరిలో బాధ్యతలు స్వీకరించినప్పుడు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటారా అని అడిగినప్పుడు, పెస్కోవ్ నేరుగా వ్యాఖ్యానించడానికి నిరాకరించాడు. అందుకు బదులుగా, మీడియా రిపోర్ట్ ధృవీకరించబడితే, 'అది కచ్చితంగాగుణాత్మకంగా కొత్త ఉద్రిక్తతల పెరుగుదల, ఈ వివాదంలో అమెరికా ప్రమేయం పరంగా గుణాత్మకంగా కొత్త పరిస్థితి అవుతుంది' అని ఆయన హెచ్చరించాడు. తాను ఎన్నికైతే ఉక్రెయిన్ సంక్షోభాన్ని 24 గంటల్లో ముగించగలనని ట్రంప్ తన ప్రచారంలో పేర్కొన్నాడు. సంఘర్షణను పెంచడం ద్వారా బైడెన్ తన భవిష్యత్ విధానాలను బలహీనపరిచారని అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ మద్దతుదారులు ఆరోపించారు. ఓటర్లు ట్రంప్‌నకు విదేశీ యుద్ధాల నుంచి విముక్తి కల్పించాలని ఆదేశాన్ని ఇచ్చారని ప్రతినిధి మార్జోరీ టేలర్ గ్రీన్ వాదించాడు. కీవ్ లేదా వాషింగ్టన్ నివేదికలను ధృవీకరించ లేదు. జెలెన్స్కీ ఆదివారం రోజున ఒక రోజువారీ వీడియో పోస్ట్‌లో 'మాటలతో దాడులు జరగవు. అలాంటివి ప్రకటించబడవు. క్షిపణులు తమకు తాముగా మాట్లాడుకుంటాయి' అని పేర్కొన్నాడు. ట్రంప్ విజయం సాధించినప్పటి నుంచి రష్యాతో జరిగిన పాశ్చాత్య దౌత్య సంబంధాలపై జెలెన్స్కీ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ గత వారం రష్యా అధ్యక్షుడికి ఫోన్ చేయడం ద్వారా రెండేండ్ల విరామాన్ని విరమించు కున్నారు. జెలెన్స్కీ ఆగస్టులో కుర్స్క్ ప్రాంతంలోకి చొరబాట్లను ప్రారంభించారు. రష్యా భూమిని స్వాధీనం చేసుకోవడం భవిష్యత్తులో శాంతి చర్చలలో తన ప్రభుత్వానికి బేరసారాలకు ఉపయోగపడుతుందని ఉక్రెయిన్ పేర్కొంది. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ అంచనాల ప్రకారం, కీవ్ ఇప్పటివరకు ఈ ప్రయత్నంలో సుమారు 33,250 మంది సైనికులను, వేలాది భారీ ఆయుధాలను కోల్పోయింది.

బైడెన్ ఉక్రెయిన్ సుదూర క్షిపణి ప్రయోగ ఆమోదాన్ని విమర్శించిన ట్రంప్

- సెక్యూరిటీ చీఫ్ నామినీ



రష్యాకు వ్యతిరేకంగా అమెరికా సరఫరా చేసిన దీర్ఘశ్రేణి ఆయుధాలను ఉపయోగించడానికి కీవ్‌ను అనుమతించడం, అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ అంతం చేయడానికి ప్రయత్నిస్తున్న సంఘర్షణను మరింత పెంచుతుందని కాబోయే వైట్ హౌస్ జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ అన్నారు. రష్యా భూభాగంపై దీర్ఘశ్రేణి క్షిపణులను ఉపయోగించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌కు అనుమతి ఇచ్చారని న్యూయార్క్ టైమ్స్ ఆదివారంనాడు రాసింది. వాషింగ్టన్ ఈ విషయాన్ని ధృవీకరించనూ లేదు లేదా తిరస్కరించనూ లేదు. వాల్జ్ మాజీ గ్రీన్ బెరెట్, ఫ్లోరిడా కాంగ్రెస్ సభ్యుడు. ట్రంప్ తన అగ్ర సహాయకుడిగా పని చేయడానికి నియమించాడు. సోమవారం ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ, అవుట్‌గోయింగ్ అడ్మినిస్ట్రేషన్ నిర్ణయాల గురించి తనకు తెలియలేదని, అలా తెలియజేయటం సంప్రదాయం అని ఆయన అన్నారు. 'ఇది యుద్ధ తీవ్రత నిచ్చెన పైకి మరొక మెట్టు' అని వాల్జ్ ఫాక్స్ హెూస్ట్ బ్రియాన్ కిల్‌మీడ్‌తో అన్నారు. ఇది ఎక్కడికి వెళుతుందో ఎవరికీ తెలియదు. ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణులు, ఫిరంగిదళాలు, ఇప్పుడు వేలాది మంది సైనికులను వదులుతోంది. ఈ పరిమితిని ఎత్తివేయడం ద్వారా పరిపాలన ప్రతిస్పందిస్తుంది. ఉత్తర కొరియా మరింత మంది సైనికులను పంపింది. దక్షిణ కొరియా కూడా ఇప్పుడు అదేపని చేసుకోవచ్చని చెబుతోంది. రష్యాకు సహాయం చేయడానికి డెమొక్రటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా ఆయుధాలను, వేలాది మంది సైనికులను పంపిందని ఉక్రెయిన్ ఆరోపించింది. వాషింగ్టన్ ఈ విషయాన్ని ఎటువంటి నిర్ధారణ లేకుండానే అంగీకరించింది. కాబట్టి ఇది ఒక తీవ్ర నిర్ణయం, కానీ ఇది ఒక వ్యూహాత్మకమైనది అని వాల్జ్ జోడించారు. "అధ్యక్షుడు ట్రంప్ ఇక్కడ గొప్ప వ్యూహం గురించి మాట్లాడుతు న్నారు. ఈ యుద్ధాన్ని ముగించడానికి మేము ఇరుపక్షాలను ఎలా టేబుల్‌కి తీసుకురాగలము? ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ ఏమిటి? ఆ టేబుల్ వద్ద ఎవరు కూర్చున్నారు? " ట్రంప్ విస్తృత వ్యూహాత్మక సమస్యలను మేము ఈ యుద్ధాన్ని ముగింపునకు నడిపించే మార్గాలను పరిగణలోకి తీసుకునే ఆల్-స్టార్ టీమ్‌ని ఏర్పాటు చేస్తున్నారు. రిపబ్లికన్ అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తి రష్యా-ఉక్రెయిన్ వివాదాన్ని ముగించడంపై ప్రచారం చేశాడు. జనవరి 20న తన ప్రారంభోత్సవానికి ముందు కూడా అలా చేయడానికి ప్రయత్నిస్తానని చెప్పాడు. ఏదైనా శాంతి ఒప్పందాన్ని మరింత కష్టతరం చేసే ప్రయత్నంగా అవుట్‌గోయింగ్ ప్రెసిడెంట్ జో బైడెన్ ఆదివారం నాటి చర్యను అతని ప్రముఖ మద్దతుదారులు చాలా మంది ఖండించారు. బైడెన్ ఆధ్వర్యంలో, రష్యాపై వ్లాదిమిర్ జెలెన్స్కీ చేస్తున్న యుద్ధ ప్రయత్నానికి మద్దతుగా అమెరికా 64 బిలియన్ల విలువైన ఆయుధాలను, మందుగుండు సామగ్రిని ఉక్రెయిన్‌కు అందించింది. వాషింగ్టన్ అటువంటి ఆయుధాలను ఉపయోగించడంపై కొన్ని పరిమితులను విధించింది. జెలెన్ స్కీ తన విజయ ప్రణాళికలో భాగంగా పరిమితులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నెలల తరబడి గడిపాడు. మాస్కో అమెరికా, దాని మిత్రదేశాలను పదేపదే హెచ్చరించింది. అలాంటి చర్య ఏదైనా వారి బహిరంగ ప్రమేయానికి సమానం అవుతుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నాటో దేశాలు, వాటి సైనిక సిబ్బంది లేకుండా సుదూర క్షిపణులను ఉపయోగించగల సామర్థ్యం ఉక్రెయిన్‌కు లేదని ఎత్తి చూపారు. ఇది ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతి ఇవ్వడం అనే విషయం మాత్రమే కాదు. అది ప్రత్యక్ష ప్రమేయంగా మారుతుందని పుతిన్ సెప్టెంబర్‌లో విలేకరులతో అన్నారు. రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖారోవా సోమవారం బైడెన్ నిర్ణయానికి సంబంధించిన రిపోర్ట్ ఇంకా ధృవీకరించబడలేదని అంగీకరించారు. అయితే కీవ్ వాస్తవానికి అమెరికా క్షిపణులను ఆ విధంగా ఉపయోగించినట్లయితే, మాస్కో ప్రతిస్పందన అందుకు తగినట్టుగా, నేరుగా ఉంటుంది అని ఆయన చెప్పారు.

ఆడబిడ్డలను కోటీశ్వరుల్ని చేస్తాం



(మొదటిపేజీ తరువాయి)

పాలనలో ఉన్నారని తెలిపారు. అంబానీ, అదానీలను తలదన్నేలా ఇందిరమ్మ రాజ్యంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల కృషి ఫలితమే..

పదేండ్లు అధికారంలో ఉండి కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి.. మంత్రి పొంగులేటితో చర్చించి కళాక్షేత్రాన్ని పూర్తి చేయడానికి నిధులు అడిగారని, దాంతో రూ.50 కోట్లు విడుదల చేసి పూర్తి చేయించి ఇప్పుడు ప్రారంభించుకున్నామని తెలిపారు. తాము చేసిన పనులు అభినందించకపోయినా, కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేయొద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. అలా చేస్తే వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవన్నారు. కేసీఆర్ చేతుల్లో మోసపోయి గోసపడుతుంటే హైదరాబాద్‌కు పోటీగా వరంగల్‌ను మహానగరంగా అభివృద్ధి చేయడానికి మంత్రి సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి పట్టుబట్టి నిధులు తెచ్చారన్నారు.

వరంగల్ అభివృద్ధిలో పొంగులేటి కృషి

జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు నిత్యం పట్టుపడుతుండటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని హుటాహుటిన వరంగల్ అభివృద్ధికి సంబంధించి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశమై వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించినట్టు సీఎం చెప్పారు. ఆ ఫలితంగానే ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఖమ్మం జిల్లా కంటే కూడా వరంగల్‌పై దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేశారని, ఈ సందర్భంగా పొంగులేటిని అభినందించారు. వీరందరి తోడ్పాటు, తన మంత్రివర్గ సహచరుల కృషి వల్లే ఈరోజు వరంగల్ అభివృద్ధికి రూ.5,500 కోట్ల మేరకు నిధులు విడుదల చేశామని స్పష్టంచేశారు. వరంగల్ అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను అభివృద్ధి చేసినట్టేనని తెలిపారు. వరంగల్, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌ల్లో కొత్తగా ఎయిర్‌పోర్టులను ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. ఇందుకు ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు..

పది నెలల్లో ఏం చేసింద్రని ప్రశ్నించిన వాళ్లకు సమాధానంగా పది నెలల్లో 50 వేల ఉద్యోగాలిచ్చామని రేవంత్‌రెడ్డి తెలిపారు. 23 లక్షల రైతు కుటుంబాలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామన్నారు. రూ.18,000 కోట్ల రుణాలను మాఫీ చేశామని, ఇంకా పలువురు రైతుల ఖాతాల్లో సమస్యలున్నాయని, వాటిని సరి చేసుకుంటే వాళ్లకు కూడా మాఫీ చేస్తామని తెలిపారు.

ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల్లో కోటీ 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించారని, ఇది దేశంలోనే రికార్డు ఉత్పత్తి అని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎమ్మెస్పీ ధర చెల్లించడమే కాకుండా సన్నాలకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నామన్నారు.

కేసీఆర్.. రాహుల్‌గాంధీని చూసి నేర్చుకో..

మీ కుట్రలు, కుతంత్రాలన్నీ తెలుసని, కుక్క కాటుకు చెప్పు దెబ్బ మంత్రం తన వద్ద ఉందని, కుట్రలు చేస్తే ఊచలు లెక్కించాల్సిందేనని కేసీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. రాహుల్‌గాంధీని చూసి బుద్ధి తెచ్చుకోవాలని, మూడుసార్లు ఓడిపోయినా ఆయన ప్రజల మధ్యనే ఉండి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిండని, కేసీఆర్ మాత్రం ఫామ్ హౌస్‌లో పడుకున్నాడని అన్నారు. అధికారంలో ఉంటే ప్రజల మధ్య ఉంటరు.. అధికారం పోతే ఫామ్ హౌస్‌లో పంటరా అని ఎద్దేవా చేశారు. జెండకిడిసిన ఎడ్లను వదిలేస్తే రోడ్లపై తిరిగినట్టు.. కేసీఆర్ కొడుకు, అల్లుడు కేటీఆర్, హరీశ్‌రావులను రోడ్లపై వదిలిండని, నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్నరన్నారు. చివరకు దేవుడెడ్లను ప్రజలు దేవుడికి బలి ఇస్తరన్నారు. పది నెలల్లో తెలంగాణలో ఏం కోల్పోయినమో ప్రజలకు తెలిసిందని కేసీఆర్ అంటున్నడని, ఏం కోల్పోయింద్రు.. కేసీఆర్ కుటుంబంలో నలుగురు పదవులు కోల్పోయింద్రు.. తప్పా ఏం కోల్పోలేదన్నారు. వాళ్లు పదేండ్లలో చేయలేనిది పది నెలల్లో తాను, తన మంత్రి వర్గ సహచరులమందరం కలిసి చేశామన్నారు.

కిషన్‌రెడ్డి గుజరాత్‌కు పో..

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై నాకు గౌరవం ఉండేదని, కాని ఈ మధ్య ఆయన మాట్లాడే మాటలు విన్నాక తనకు గౌరవం పోయిందన్నారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధిని గొప్పగా చెప్పుకునే కిషన్‌రెడ్డి, మేం మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తే వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. కిషన్‌రెడ్డి.. మోడీకి గులాంగా పనిచేస్తున్నారని, తెలంగాణను వ్యతిరేకించే మోడీకి గులామైన కిషన్‌రెడ్డికి తెలంగాణలో ఉండాల్సిన అర్హత లేదని, వెంటనే గుజరాత్‌కు వెళ్లిపోవాలన్నారు. ఆయన తనని సోనియాకు గులాంగా ఉన్నానని అన్నారని, అవును.. ఎంతో మంది తెలంగాణ కోసం అమరులైన బిడ్డల త్యాగాలను చూసి, ఏపీలో కాంగ్రెస్ చచ్చిపోతదని తెలిసినా తెలంగాణ ఇచ్చిన అమ్మ సోనియమ్మ అని, ఆమెకు మేమందరం గులాంలమేనన్నారు. అది మేం ఆత్మగౌరవంగానే భావిస్తున్నామన్నారు. కాళోజీ ఉంటే కిషన్‌రెడ్డి, కేసీఆర్‌ను పొలిమేరల్లో పాతిపెట్టేటోడన్నారు. జయశంకర్ సార్‌ను పదేండ్లపాటు సిద్ధాంతకర్తగా చెప్పుకొని ఆయన స్వగ్రామం అక్కంపేటను కేసీఆర్ రెవెన్యూ గ్రామంగా చేయలేకపోయారని, ఆ పని తమ ప్రభుత్వం చేసిందన్నారు.

మహిళాభివృద్ధే రాష్ట్రాభివృద్ధి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మహిళాభివృద్ధే రాష్ట్రాభివృద్ధి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రూ.6 వేల కోట్లను మంజూరు చేసి ఒకేరోజు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం దేశంలో ఎక్కడా జరగలేదని, తెలంగాణలోనే సాధ్యమైందన్నారు. ఒకే ఏడాదిలో రూ.25 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇవ్వాలని, వచ్చే ఐదేండ్లలో లక్ష కోట్లు ఇచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తిని మహిళా సంఘాలకు ఇవ్వడానికి ఈరోజు ఒప్పందం జరుగుతుందని తెలిపారు.

పెట్టుబడిని బ్యాంకులతో ఇప్పించి, ఉత్పత్తిని ప్రభుత్వమే కొనుగోలు చేసి మహిళలను కోటీశ్వరులుగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్‌లో కుర్చీ వేసుకొని ఇండ్లు కట్టిస్తనని మాటలు చెప్పి వెళ్లిపోయిండని, కుర్చీ వేసుకుంది లేదు.. కట్టించింది లేదన్నారు. చివరకు కనపడకుండా పోయాడన్నారు. వరంగల్‌లో కాళోజీ కళాక్షేత్రానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆరు నెలల్లోనే నిధులిచ్చి పూర్తి చేశారన్నారు. ఇది మా ప్రభుత్వ నిబద్ధత అన్నారు.

ఈ సభలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, చీఫ్ సెక్రెటరీ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, విప్ రాంచందర్‌నాయక్, వరంగల్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, మురళీనాయక్, యశస్వినీరెడ్డి, డీసీసీబీ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు, కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, వక్ఫ్‌బోర్డు చైర్మెన్ ఖుస్రూపాషా బియాబాని, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మహ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల ఘటనపై కఠిన చర్యలకు ఆదేశించండి

- గవర్నర్‌కు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వికారాబాద్ జిల్లా లగచర్లలో ప్రభుత్వ అధికారులపై దాడికి పాల్పడ్డ కుట్రదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. లగచర్ల ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ఈ సందర్భంగా వారు గవర్నర్‌కు వివరించారు. రైతుల మాటున కొందరు దుండగులు అధికారులపై దాడికి పాల్పడటమనేది రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిందని తెలిపారు. ఇలాంటి ఘటనలపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకూ అవి విస్తరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సురక్షిత వాతావరణంలో విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించేలా సంబంధిత అధికారవర్గాలను ఆదేశించాలని విన్నవించారు. జేఏసీ ప్రస్తావించిన అంశాలపై గవర్నర్ సాను ఓకూలంగా స్పందించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జేఏసీ నాయకులు డా. నిర్మల, జీఎస్ కుమారస్వామి, కె. రామకృష్ణ, ఎస్.రాములు, రమేష్ పాక, మేడి రమేష్, దర్శన్‌గౌడ్, ఫూల్‌సింగ్ చౌహాన్, మహిపాల్‌రెడ్డి, అంజయ్య, రాబర్ట్ బ్రూస్, తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌టెన్షన్లు వద్దు-ప్రమోషన్లు ముద్దు

- జలసౌధలో ఇంజినీర్ల నిరసన
- కార్యదర్శి రాహుల్ బొజ్జాకు వినతి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తమ సమస్యలు పరిష్కరించాలంటూ సాగునీటి శాఖ ఇంజినీర్లు హైదరాబాద్‌లోని జలసౌధలో నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం పదుల సంఖ్యలో వచ్చిన ఇంజినీర్లు ఎక్స్‌టెన్షన్లు వద్దు..ప్రమోషన్లే ముద్దు అంటూ నినాదాలు చేశారు. దాదాపు గంటపాటు నిరసన కొనసాగింది. ఆందోళన అనంతరం సాగునీటి శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ జి అనిల్‌కుమార్ కలిసి వినతిపత్రాలు అందజేశారు. టీజీఏ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సహాధ్యక్షులు శ్యామ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామారావు ఇందులో పాల్గొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ సర్వీసు ఎక్స్‌టెన్షన్లను సిఫా రసు చేయకూడదని విజ్ఞప్తి చేశారు. శాఖలో ఒక చీఫ్ ఇంజినీర్ పోస్టుకు ఎక్స్‌టెన్షన్ ఇస్తే ఆరుగురి ప్రమోషన్లు అడ్డుకున్నట్టేనని ఈ సందర్భంగా చెప్పారు. అలాగే ఎక్కువ కాలం సర్వీస్ చేసినా ప్రమోషన్ లేక దాదాపు 200 మంది ఇంజినీర్లు ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఈ సందర్భంగా స్పందిస్తూ ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ఇంజినీర్లు పాల్గొని మద్దతు తెలియజేశారని ఏటిఏఈఈ అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగరాజు తెలియజేశారు.

చనిపోయిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్

- నర్సాపూర్ పోలీసుల నిర్వాకం
- ఖాకీల తీరుపై సర్వత్రా విమర్శలు

నవతెలంగాణ-నర్సాపూర్

ఆరు సంవత్సరాల క్రితం చనిపోయిన వ్యక్తిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్‌లో సంచలనంగా మారింది. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం నారాయణపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లచ్చిరామ్ తండాలో సర్వే నెంబర్ 200లో భూ వివాదం నెలకొంది. రెండు నెలల క్రితం భూ వివాదంలో పోలీసులు కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ చేశారు. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న నలుగురి పేర్లలో ఎ-4 గా ఉన్న విఠల్ అనే వ్యక్తి ఆరేండ్ల క్రితమే మృతి చెందాడు. కనీసం దర్యాప్తు చేయకుండా నలుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ కోసం నర్సాపూర్ పోలీసులు విఠల్ ఇంటికి వెళ్లగా కుటుంబ సభ్యులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. కనీస విచారణ చేయకుండా చనిపోయిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయటమేంటని వారు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకపక్షంగా నర్సాపూర్ పోలీసులు వ్యవహరిస్తున్నారని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపించారు. రెండు నెలల క్రితం జరిగిన భూ వివాదంలో ఆరేండ్ల కిందట చనిపోయిన వ్యక్తి పేరు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎఫ్ఐఆర్‌లో విఠల్ పేరు తొలగించాలని కోరుతున్నారు.

దాడులను ప్రోత్సహించడం సరికాదు

మేయర్ భర్తపై దాడిని ఖండించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగర మేయర్ దండు నీతు కిరణ్ భర్త దండు శేఖర్‌పై నగరంలోని నాగారం ప్రాంతంలో సోమవారం దాడి చేసి హత్యా ప్రయత్నం చేయటాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాడులు చేయటం, హత్యాప్రయత్నాలు చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, చర్చలు, చట్టసభల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవటానికి ఆవకాశం ఉందని తెలిపారు. అయితే కొద్దిమంది రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ప్రజల ఆస్తులను, భూములను స్వాధీనం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. దాంతోపాటు ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్నారని, అటువంటి వారిపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం సకాలంలో చర్యలు తీసుకుంటే ఈ రకమైన అలజడులు జరగవని తెలిపారు. దండు శేఖర్‌పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, నాయకులు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నిందితుని అరెస్ట్.. రిమాండ్

కాగా మేయర్ భర్తపై దాడికి పాల్పడిన నిందితుడు ఆటో డ్రైవర్ అయిన షేక్ రసూల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నాలుగు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టి మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్టు ఏసీపీ తెలిపారు.

మేయర్ భర్తను పరామర్శించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దండు శేఖర్‌ను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్త పరామర్శించారు. దాడిని తీవ్రంగా ఖండించారు. నగర ప్రథమ పౌరురాలి భర్తకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజలకు ఎలా రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, దాడికి పాల్పడిన నిందితుడిని, అందుకు ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేయర్ దండు నీతు కిరణ్ కంటతడి పెట్టగా ఓదార్చారు.

పోలీసు బందోబస్తుతో.. ఫోర్త్ సిటీ రోడ్డు నిర్మాణానికి భూ సర్వే

- రైతులకు సమాచారం లేకుండా భూముల కొలతలు
- లబోదిబోమంటున్న రైతులు



నవతెలంగాణ-కందుకూరు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫోర్త్ సిటీలోకి రోడ్డు నిర్మాణం కోసం పోలీసుల బందోబస్తుతో అధికారులు మంగళవారం భూ సర్వే చేపట్టారు. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వే చేపట్టడంతో వారు లబోదిబోమంటున్నారు. తమ పొలాల్లో సర్వే జరుగుతున్న సమాచారం తెలుసుకున్న రైతులు.. తమకు తెలియకుండా సర్వే ఎలా చేస్తారని రైతులు అధికారులను ప్రశ్నించారు. 330 అడుగుల రోడ్డు కాకుండా 200 అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టాలని, తద్వారా తమ భూమి ఎక్కువ నష్టం కాదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, ఏసీపీ లక్ష్మీకాంతరెడ్డి, కందుకూరు సీఐ సీతారాం, మహేశ్వరం సీఐ, కందుకూరు, మహేశ్వరం ఎస్ఐలు, తహసీల్దార్ గోపాల్ బందోబస్తులో పాల్గొన్నారు. లగచర్ల ఘటన నేపథ్యంలో అధికారులు, పోలీసులు, ముందస్తుగానే అప్రమత్తమయ్యారు. సర్వే చేస్తున్న ప్రాంతానికి రైతులను రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. నాలుగు రోజుల నుంచి అధికారులు రోడ్డు నిర్మాణం కోసం భూ సర్వే చేస్తున్నారు. అప్పటినుంచి రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమ భూములు తమకు తెలియకుండా భూ సర్వే ఎలా చేస్తారని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ. 4 కోట్లు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

సాగు భూముల్లోనే ఫార్మా!

కొడంగల్ ప్రాంతంలో 1,314 ఎకరాల్లో ఫార్మా విలేజ్..

- పట్టా భూములు 676.25 ఎకరాలు, అసైన్డ్ 637.36 ఎకరాలు
- మూడు రెవెన్యూ గ్రామాలు, రెండు తండాల పరిధిలో ఏర్పాటు...
- భవిష్యత్తులో తండాలు ఉండబోవని స్థానికుల్లో ఆందోళన..
- భూములు ఇవ్వడానికి రైతుల నిరాకరణ..
- కాంగ్రెస్ పార్టీకి బలమున్న ప్రాంతాల్లోనే వ్యతిరేకత
- రైతులను ఒప్పించాకే ముందుకెళతామంటున్న అధికారపార్టీ, ప్రభుత్వ వర్గాలు
- ఫార్మా ఒక్కటే కాదు..అనేక కంపెనీలు, సంస్థలు వస్తాయని లీకులు
- ఎకరానికి రూ. 16 లక్షలు, ఇంట్లో ఎందరున్నా 125 గజాల స్థలం ఇస్తామని ప్రచారం
- అరెస్టులు తగ్గినా ఇంకా ఆ ప్రాంతాల్లో ఆందోళన
- పరిశీలనకు వెళ్తున్న వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నేతలను అడ్డుకుంటున్న పోలీసులు





లగచర్ల నుంచి నవతెలంగాణ
రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి సైదులు

రాష్ట్రంలో ఫార్మా విలేజ్‌ల ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. 1000-2000 ఎకరాల చొప్పున మొత్తం 20 వేల ఎకరాల్లో పది ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ దిశగా ప్రభుత్వం ఇప్పటికే తొమ్మిది జిల్లాలను గుర్తించింది. తొలుత వికారాబాద్, మెదక్, నల్లగొండ జిల్లాల్లో మూడు ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు మూడుచోట్ల భూసేకరణ ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాలోని సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ ప్రాంతంలో ఫార్మా ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందుకు దుద్యాల మండల పరిధిలో మూడు రెవెన్యూ గ్రామాల పరిధిలో రైతుల నుంచి భూములు సేకరించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ ఏడాది జూలై నెలలో బహిరంగ ప్రకటన చేసింది. అప్పటి నుంచి రైతులు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తూ వస్తున్నారు. కలెక్టర్ కార్యాయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 11వ తేదీన ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఈ సందర్భంలోనే కలెక్టర్‌తోపాటు ఇతర అధికారులపై దాడులు జరిగాయి. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటన వేడి ఇంకా చల్లారలేదు. అధికారులపై దాడి జరగడంతో పలువురిపై కేసులు నమోదయ్యాయి. పోలీసుల బందోబస్తుతో దాడి జరిగిన ప్రాంతాల్లో ప్రజలు భయంతో ఉన్నారు. పరిశీలనకు వెళ్తున్న వివిధ పార్టీల నేతలను, ప్రజాసంఘాల నేతలను పోనీయకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. ఫార్మా విలేజీ ఏర్పాటు చేసే ప్రాంతాలు, దాడి జరిగిన ప్రాంతాలు కాంగ్రెస్ పార్టీకి బలం ఉన్న ప్రాంతాలని సమాచారం. అక్కడే రైతులు ఫార్మాకు భూములు ఇచ్చేందుకు ససేమిరా అనడం గమనార్హం. అయితే ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా విలేజ్‌ల విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకు పోతామని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. ఫార్మా విలేజ్‌కు భూసే కరణలో వివాదాలు తలెత్తినా.. రైతులకు నచ్చజెప్పి ఒప్పించడం ద్వారా ముందుకెళతామని అధికార కాంగ్రెస్‌పార్టీ నేతలు, ప్రభుత్వవర్గాలు అంటున్నాయి.

ఫార్మాకే ప్రాధాన్యత కాదు...

రాష్ట్ర ప్రభుత్వం ఇదే ప్రాంతంలో ఒక దశలో ఫార్మా కంపెనీ కాకుండా.. సిల్క్ డెవలప్‌మెంట్ ఇన్స్టిట్యూట్‌ను ఏర్పాటు చేస్తామనే ఆలోచన కూడా చేసింది. కానీ కొన్ని రాజకీయ పరిణామాల దృష్ట్యా ఫార్మాకు ప్రాధాన్యత ఇస్తూ.. భూములు సేకరించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు రైతులతో బహిరంగ చర్చలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు కూడా చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన అధికారులను "మా భూములు ఇచ్చేది లేదు... ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని" అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులపై దాడి జరిగింది. ప్రస్తుతం ఫార్మా ఒక్కటే గాకుండా అనేక కంపెనీలు, సంస్థలు వస్తాయని ప్రచారం జరుగుతోంది. మొదట్లో ఎకరానికి రూ. పది లక్షలు ఇస్తారని ప్రచారం జరిగినా.. ఇప్పుడు ఎకరానికి రూ. 16 లక్షలు, ఇంట్లో నాలుగైదు కుటుంబాలు ఉంటే ఒక్కో కుటుంబానికి 125 గజాల స్థలం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధపడినట్టుగా తెలుస్తోంది. దీనిని ఆ పార్టీకి చెందిన ముఖ్యనేతలు లీకులు ఇస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి.

అభివృద్ధి పేరుతో సాగు భూములు ఎలా తీసుకుంటారు?

ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం భాగానే ఉన్నప్పటీ.. అభివృద్ధి పేరుతో పేదల భూములు లాక్కోవడం ఏంటీ అన్నది రైతుల ఆవేదన. దుద్యాల మండల పరిధిలోని మూడు రెవెన్యూ గ్రామాల పరిధిలో సుమారు 1,314 ఎకరాల భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో 676.25 ఎకరాల పట్టా భూమి ఉండగా, 637.36 ఎకరాలు అసైన్డ్ భూములు ఉన్నాయి. ఈ భూములు మూడు రెవెన్యూ గ్రామాలు, రెండు తండాల పరిధిలో ఉన్నాయి. లగచర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో 677.27 ఎకరాలు ఉండగా ఇందులో పట్టా భూములు 521.22 ఎకరాలు, 156.05 ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయి. ఇందులో అత్యధికంగా రోటిబండతాండకు సంబంధించిన భూములు ఎక్కువగా ఫార్మా విలేజ్‌లో పోనున్నాయి. హకీంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో, హకీంపేట, పులిచింతకుంట తండా గ్రామాలకు సంబంధించి 506.13 ఎకరాలు ఉండగా ఇందులో అసైన్డ్ భూములు 351.34 ఎకరాలు, పట్టా భూములు 155.03 ఎకరాలు ఉన్నాయి. ఇక్కడ పులిచింతకుంట తండాను పూర్తిగా అక్కడి నుంచి లిఫ్టు చేయాల్సి ఉంది. పోలేపల్లి రెవెన్యూ గ్రామం పరిధిలో 130.21 ఎకరాల ఉండగా.. ఇందులో మొత్తం అసైన్డ్ భూములు ఉన్నాయి. ప్రస్తుతం ఈ భూములను రైతుల నుంచి తీసుకోవడానికి ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఇందుకు లగచర్ల రెవెన్యూ పరిధిలోని రైతులకు నోటీసులు ఇచ్చినట్టు అధికారులు చెబుతున్నప్పటికీ.. రైతులు మాత్రం ఎలాంటి నోటీసులూ అందలేదని చెబుతున్నారు.

సాగు భూముల్లో ఫార్మా వొద్దు..

ప్రస్తుతం ప్రభుత్వం ఫార్మా విలేజ్‌కు తీసుకోవాలని నిర్ణయించిన భూములన్నీ రైతులు సాగు చేస్తున్నారు. ఈ భూములను ప్రభుత్వం తీసుకుంటే తమ బతుకులు అగమ్యగోచరమేననీ ఆ రైతు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. 'మా పూర్వీకులు మాకు ఇచ్చిన భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తూ.. మా పిల్లలను సాదుకుంటున్నాం. ఈ భూములను ప్రభుత్వానికి ఇస్తే.. మా పిల్లల బతుకులు ఏంటీ?. మా భూములు లాక్కుంటే ఇక్కడ ఉండడానికి అవకాశం లేనప్పుడు.. మాకు ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చేదెట్లా.. మేము ఉద్యోగం చేసెదెట్లా... ఇవన్నీ మమ్మల్ని నమ్మించి గొంతు గోసే ముచ్చట్లు తప్పా.. మమ్మల్ని ఉద్ధరించేవిగా ఏమీ లేవు. మా భూములు ఇచ్చేది లేదు' అని ఆ తండాల రైతు కుటుంబాలు అంటున్నాయి.

బలవంతంగా లాక్కునే ప్రయత్నం వద్దు

ఫార్మా విలేజ్‌కు సంబంధించిన భూ సేకరణ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలి. రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కోవడానికి ప్రయత్నం చేయొద్దు. 2013 చట్టాన్ని అమలు చేస్తూ.. రైతులను ఒప్పించి భూ సేకరణ చేపట్టాలి. 2017 భూ సేకరణ సవరణ చట్టాన్ని అమలు చేస్తే ఊరుకునేది లేదు. రైతులకు న్యాయం చేయాలి.

- ఆర్.మహిపాల్, సీపీఐ (ఎం) వికారాబాద్ జిల్లా కార్యదర్శి

అమీన్‌పూర్ మున్సిపాల్టీలో 'హైడ్రా' తనిఖీలు

- చెరువుల అలుగులు, తూముల పరిశీలన
- ఫిర్యాదుల మేరకే చెకింగ్,
- పెద్దచెరువు విస్తీర్ణంపైనా విచారణ: హైడ్రా కమిషనర్ రంగనాథ్



నవతెలంగాణ-అమీన్‌పూర్

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. అమీన్‌పూర్ పెద్దచెరువు, శంభునికుంట, పద్మావతినగర్ కాలనీ, వెంకటరమణ కాలనీవాసుల ఫిర్యాదు మేరకు పర్యటించిన కమిషనర్.. చెరువుల అలుగులు, తూములను పరిశీలించారు. పెద్ద చెరువు విస్తీర్ణంపైనా స్థానికులనడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకట రమణ కాలనీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దచెరువు విస్తీర్ణం 99 ఎకరాలు ఉందని, చెరువు అలుగులు, తూములు మూసివేయడంతో చెరువులోకి వచ్చే నీరంతా బయటకు వచ్చి అనేక మంది ప్లాట్లు మునిగిపోయాయనే ఫిర్యాదు మేరకు పరిశీలించామన్నారు. ప్రభుత్వంతో చర్చలు జరిపి ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పద్మావతి నగర్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి కబ్జాపై ఫిర్యాదు వచ్చిందని, సర్వే చేయించి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. ఇదే కాలనీకి ఆనుకుని ఉన్న హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీలో పార్కు కబ్జా అయినట్టు తెలిసిందన్నారు. శంభునికుంట చెరువు రెండు భాగాలుగా విభజించబడిందని, ఎఫ్‌టీఎల్‌లో భవనాలు నిర్మించారని, వీటిపై ఎన్‌జీటీలో ఉన్న కేసులను కూలంకుశంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంకట రమణ కాలనీలో గోల్డెన్ కీ వారు కబ్జా చేసిన పార్కు స్థలాలను హైడ్రా అధికారులు ఇది వరకే సర్వే చేశారని, మరోసారి పరిశీలించి పార్కులు, ఓపెన్ స్థలం కబ్జా అయినట్టు నిర్ధారణ అయితే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. హైడ్రా ప్రధాన ఉద్దేశం చెరువుల పునరుద్ధరణ, రోడ్లను, పార్కులను ఆక్రమించకుండా చర్యలు తీసుకోవడమేనని, ఫిర్యాదు వచ్చిన వాటన్నింటిపై సర్వే చేయించి మూడు నెలల్లో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పర్యటనలో ఆయన వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

సయ్యద్ అబ్దుల్ రౌఫ్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

తెలంగాణ రాష్ట్ర గిగ్ ప్లాట్ ఫారం నూతన అధ్యక్షులుగా సయ్యద్ అబ్దుల్ రౌఫ్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ముషీరాబాద్‌లో సీఐటీయూ నాయకులు శ్రీకాంత్, ఏఐటీయూసీ నాయకులు బి.వెంకటేశంల ఆధ్వర్యంలో సయ్యద్ అబ్దుల్ రౌఫ్‌ను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్కేపురం డివిజన్‌లో నిర్వహించిన కార్తీక మాసం శ్రీ అశ్వత్థ లక్ష్మి నారాయణ కళ్యాణం వేడుకలకు మంగళవారం యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేశారు. ఆర్కేపురం ఇన్కామ్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్, సరూర్ నగర్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ శ్రీనివాస్ గురుమూర్తి అధ్వర్యంలో గోపూజ, ఉసిరి చెట్టు పూజ, రావి- వేప చెట్లను సాక్షాత్తు శ్రీ విష్ణుమూర్తి, లక్ష్మి అమ్మ వారి స్వరూపంగా కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ సొసైటీ ప్రధాన కార్యదర్శి రామారావు, రమేష్ బాబు, ఉదయ్ భాను, మునేపల్లి శ్రీనివాస్, అంజనేయ ప్రసాద్, శ్రవణ్, నీలిమ, రాధ, అన్నపూర్ణ, స్వప్న, అర్చన, రాణి, పుష్ప విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్

వికలాంగుల పెన్షన్ హామీని అమలు చేయాలి

- వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

వికలాంగులకు ఇచ్చిన పెన్షన్ హామీని అమలు చేయాలని కోరుతూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలిమంఢ్ల గోవర్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ శ్రీకారం చేసిన రోజే వికలాంగులకు 6వేల రూపాయల పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడిచిన ఇంతవరకు ఏ ఒక్క వికలాంగుడికి పెన్షన్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. అలాగే వృద్ధులకు, వితంతులకు కూడా రూ.4 వేలు పెన్షన్ ఇవ్వలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ నెల 26వ తారీకు వరకు పెన్షన్లు అమలు చేయకపోతే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఇంద్ర పార్కు వద్ద వికలాంగుల మహాధర్నా ను నిర్వహించనున్నట్టు తెలిపారు. అందుకు రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల నుండి వికలాంగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. వికలాంగుల సదరం స్లాట్సు ఆగిపోయి మూడు నెలలు గడిచిన ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదన్నారు. వికలాంగుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందన్నారు. టెంపరరి సర్టిఫికెట్లు రెన్యువల్ గడువు ముగిసి పెన్షన్లు ఆగిపోయి వికలాంగులకు తీవ్ర ఇబ్బంది అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల వికలాంగుల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో భద్రయ్య, మల్లేష్, వహీద్, వెంకన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నరసింహ అధ్యక్షతన సీపీఐ శాఖ సమావేశం



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పంచాయతీ పరిధిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ శాఖ సమావేశం మండల కార్యవర్గ సభ్యులు శాఖ ఇంచార్జి కేతరాజు నరసింహ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాది రెడ్డి హాజరై మాట్లాడారు. పార్టీ సభ్యత్వం, సీపీఐ పార్టీ వంద వసంతాలు, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో భారీ ర్యాలీ నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ ప్రజా సంఘాలు ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మహిళా సంఘాలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నాగవల్లి యాదగిరి, ఐతరాజు భిక్షపతి, వేముల శ్రీనివాస సాగర్, మహిళా సంఘం నాయకురాండ్లు కామిల్ల చందన, ఏనుగంటి లక్ష్మి, ఓబీసీ మండల అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు, తేరాల లక్ష్మి, వాసిరెడ్డి లక్ష్మి ప్రియ, అన్నపూర్ణ, ప్రభాకర్, శేఖర్, ఎనుగంటి నాంపల్లి నరేందర్, చంచల బాబు, లక్ష్మణ్, రామకృష్ణ, కత్తుల మురళి, తిప్పరాజు పుల్లయ్య, గోదాల రామకృష్ణ, రాము గౌడ్ సుల్తాన్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

'పెన్షనర్ల సమస్యలను పరిష్కరించండి'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీఏపీఆర్‌పీఏ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పి. శివలింగం, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ స్వరాజ్ కుమార్‌లు మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే విధి లేని పరిస్థితిలో తాత్రా దశల వారీగా ఆందోళన పోరాట కార్యక్రమాలను చేపట్టిందన్నారు. మొదటి దశగా ఈ నెల 5, 6వ తేదీలలో రాష్ట్రంలోని అన్ని ఎస్‌టిఓ, ఏపిపిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిరసన కార్యక్రమాలు చేపట్టినట్టు గుర్తుచేశారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అందచేయడం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న 4 డీఆర్ వెంటనే విడుదల చేయాలి, ఈ కుబేరులో పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి, వేతన సవరణ కమిషన్ రిపోర్టును అమలు చేయాలి, అర్హత కలిగిన ఈపిఎస్ పెన్షనర్లకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలి, మెడికల్ అలవెన్స్ రూ.600 నుండి రూ.3వేలకు పెంచాలి, సీనియర్ సిటిజన్స్‌కు టిజీఎస్‌ఆర్‌టిసి ప్రయాణ టికెట్లలో 50 శాతం రాయితీ కల్పించాలి, మొదలగు 16 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేసినట్టు వివరించారు.

'ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న బడంగ్‌పేట్ చౌరస్తాలో కార్పొరేషన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉక్కు మహిళ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కందాడి శ్రీరామ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి, జంగయ్య, గట్టు బాలకృష్ణ, దిండు శ్రీనివాస్ గౌడ్, భీముడి చంద్రపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు పార్వతి రవికాంత్ రెడ్డి, సామ వరుణ్ రెడ్డి, సుభాన్ యాదవ్, భాస్కర్ రెడ్డి, గిరి ముదిరాజ్, భాను తదితరులు పాల్గొన్నారు.

నేటి మహిళలకు ఇందిరమ్మ ఆదర్శం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ఎన్నో కఠిన నిర్ణయాలు దేశం కోసం తీసుకున్నారని చెప్పారు. మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ హయాంలో జీతం తీసుకోకుండా కార్యదర్శిగా పని చేసి రాజనీతిజ్ఞురాలుగా పేరుగాంచారని గుర్తుచేశారు. దేశాన్ని 4 పర్యాయాలు పాలించిన ఉక్కు మహిళ ఎన్నో సంస్కరణలకు తెర తీశారని కొనియాడారు. సీలింగ్ యాక్ట్ ద్వారా పేదలకు భూములిచ్చి సంచలనం సృష్టించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మీడియా ఇంచార్జి కప్పాటి పాండురంగారెడ్డి, నాయకులు ఏనుగు జంగారెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, కృష్ణా నాయక్, టీపీసీసీ కార్యదర్శి జానకిరాం, యాదయ్య, మురళీధర్ రెడ్డి, రాకేష్ గౌడ్, అందుగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



'చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి'

నవతెలంగాణ-ఎల్బీనగర్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ గౌడ్ అన్నారు. నాగోల్ ప్రభుత్వ పాఠశాలను మంగళవారం మధుయాష్కీ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీ పని చేసుకునే కుటుంబాలకు చెందిన పిల్లలు చదువులో రాణిస్తూ... పట్టుదలతో ప్రయత్నించి ప్రో కబడ్డీలో జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించడం ఎంతో ఆనందాన్ని కల్గిస్తుందన్నారు. విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఈటీల కృషి అభినందనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేస్తూ.. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్న పట్టుదలతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారన్నారు. అనంతరం హెడ్ మాస్టర్ లక్ష్మీదేవితో మధుయాష్కీ గౌడ్ మాట్లాడారు. విద్యార్థులకు కావాల్సిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అద్భుత ప్రతిభ కనబరుస్తున్న నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరపున అన్ని విధాలుగా సహాయం అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాసా నాయకులు మేకల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్

టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ శీనివాస గుప్త



నవతెలంగాణ - నాగోల్

ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. నాగోల్‌లోని ఈదమ్మ మాత తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, చుకయ్య, శంకర్, లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, మధు, కార్తీక్, విజయ్, సంజీవ్, విఘ్నేష్, చైతన్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మలక్‌పేట్‌లో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ - మలక్‌పేట్

మలక్‌పేట్‌లోని ఓ దుకాణంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మలక్‌పేట్ మార్కెట్ యార్డ్(గంజ్)లోని దుకాణం నెంబర్ 392లో ఉన్న ట్రైన్ ఎంటర్ప్రైజెస్ నందు కొంతకాలంగా పేపర్ గ్లాస్ తయారీ జరుగుతుంది. మంగళవారం తెల్లవారుజామున దుకాణం పక్కనే ఉన్న చెత్తాచెదారానికి నిప్పు అంటించారు. ఆ సమయంలో దుకాణం మూసి ఉంది కానీ.. ప్రమాదవశాత్తు నిప్పు రవ్వలు పడి ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో రూ. 8,50000 విలువచేసే గ్లాసులు కాలిపోయాయని యజమాని రాజేష్ తెలిపారు. మంటలు ఎగిసి పడటంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేసిందేమీలేదు



సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సాయిబాబా

నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 12నెలల్లో చేసిందేమీలేదని సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పీ.సాయిబాబా తెలిపారు. అశోక్‌నగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హంగామా చూస్తుంటే 'మొగున్ని కొట్టి మగశాల కెక్కిన' చందంగా తలపిస్తుందని ఆయన అన్నారు. గడచిన 12 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని, చీటికిమాటికి అధిష్టానం మెప్పు కోసం దాదాపు 20 నుండి 25 సార్లకు పైగా ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు సైతం తమ పదవులు కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. ఎన్నికలకు ముందు ఆరు హామీలంటూ ఊదరగొట్టి, ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిశోర్, పి.బాలరాజు గౌడ్, జి.యాదగిరి రావు, మేడిపల్లి శ్యామ్ సుందర్, తడక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా అధికారులు పని చేయాలి



- జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను 15 రోజుల్లోగా పరిష్కరించాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులకు సూచించారు. మంగళవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అడిషనల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, హెచ్ఓడి లతో ప్రజావాణి, మై జీహెచ్ఎంసీ యాప్, ట్విట్టర్, ఆన్ లైన్ ఫిర్యాదుల పరిష్కారం పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ స్థాయిలో ప్రజావాణిలో ఎక్కువగా టౌన్ ప్లానింగ్‌పైన ఫిర్యాదులు వస్తున్నాయని, అందుకు గల కారణాలు సంబంధిత అధికారులను అడిగారు. ఫిర్యాదుల పరిష్కారంపై విశ్లేషిస్తూ, టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి ప్రారంభ దశలోనే ఫిర్యాదు వచ్చినట్లయితే ఎంక్వయిరీ, తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని కలుపుకునేలా అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో చూడాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదులను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు.

సమస్య పరిష్కరించ గలిగినదైతే వారంలోగా పరిష్కరించాలని, పరిష్కారం కాలేనిదైతే అందుకు గల కారణాలను ఫిర్యాదుదారుకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా మై జీహెచ్ఎంసీ యాప్, ట్విట్టర్, ఆన్ లైన్‌లో వస్తున్న ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా వెంటవెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, స్నేహ శబరీష్, సుభద్ర దేవి, సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పంకజ, సరోజ, రఘు ప్రసాద్, అశోక్ సామ్రాట్, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, రవి కిరణ్, ఉపేందర్ రెడ్డి, సిఎంహెచ్వో పద్మజారాణి, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు ఆశ్రయం కల్పిస్తున్న 'మాతృ దేవోభవ'

- ఆరేండ్ల తర్వాత కుటుంబ సభ్యుల చెంతకు చేరిన బాలయ్య
- గట్టు గిరి



నవతెలంగాణ-బడంగ్‌పేట్


నేటి సమాజంలో మతి స్థిమితం కోల్పోయిన వారికి, అనాథలుగా రోడ్లపై జీవనం సాగిస్తున్న ఎంతో మందికి మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామంలోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో ఆశ్రయం కల్పిస్తున్నట్టు నిర్వాహకులు గట్టు గిరి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా లింగాల తాలుక బాకారం గ్రామ నివాసులు దేరంగుల బాలయ్య.. ఇరవై ఏండ్ల కిందట బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారని తెలిపారు. బాలయ్యకు మతిస్థిమితం తప్పడంతో ఇంటినుండి బయటికి వెళ్ళిపోయాడని పేర్కొన్నారు. అప్పటి నుండి వారి కుటుంబ సభ్యులు కూతుర్లు దివ్య, లావణ్యలు అతన్ని గురించి వెతకని చోటు లేదన్నారు. ఆరేండ్ల కిందట జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి ప్రాంతంలో మాసిన బట్టలతో రోడ్డుపక్కన దీనస్థితిలో పడుకొని ఉండగా బాలయ్యను గమనించి.. చేరదీసి ఆశ్రమంలో ఆశ్రయం కల్పించినట్టు వెల్లడించారు. అతనికి ఎర్రగడ్డ మానసిక వైద్యశాలల్లో చికిత్సను అందించగా ఆరోగ్యం కుదుటపడిందన్నారు. అతని గురించి వివరాలు అడుగగా తను ఇరవై యేండ్ల కిందట హైదరాబాద్‌కు వచ్చి మేస్త్రి పని చేస్తూ జీవనం సాగించే వాడినని మాత్రమే తెలిపాడన్నారు. సరైన వివరాలు లేకపోవడంతో ఇంటికి పంపించలేదని, నెల రోజుల కిందట బాలయ్య కూతుర్లు ఆశ్రమంలో ఉన్న అభాగ్యులకు అన్నదానం నిర్వహించ దానికి ఆశ్రమానికి వచ్చారని, తమ తండ్రి తప్పిపోయాడని తెలిపారన్నారు. ఆచూకి ఇంతవరకు దొరకలేదని అన్నారని చెప్పారు. మరోసారి మూడు రోజుల కిందట మళ్లీ ఆశ్రమంలో అనాథలకు అన్నదానం చేయడానికి వచ్చారని, అనుకోకుండా ఒక్కసారిగా బాలయ్యను చూసి గుర్తుపట్టిన కూతుర్లు భావోద్వేగంతో కన్నీళ్ళు కార్చారన్నారు. తమ తండ్రి కోసం తాము వెతుకని చోటులేదని, మళ్లీ చుస్తామనుకోలేదని చెప్పారని అన్నారు. అనంతరం తమ తండ్రిని ఆరోగ్యంగా అప్పగించిన ఆశ్రమం ఫౌండర్ గట్టు గిరికి జీవితాంతం రుణపడి ఉంటామని వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

డీ-సిల్టింగ్ పనులతో తగ్గిన ఫిర్యాదులు

- స్పెషల్ డ్రైవ్‌పై ఎండీ అశోక్ రెడ్డి సమీక్ష
- ఇప్పటివరకు 1000 కి.మీ పైపులైన్‌కు డీ-సిల్టింగ్, 80 వేల మ్యాన్ హోళ్ల శుభ్రం
- అధికారుల పనితీరుపై సంతృప్తి
- మరింత కష్టపడితే లక్ష్యాన్ని సాధించవచ్చని వ్యాఖ్య

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో రోజూ వచ్చే ఫిర్యాదులను పరిష్కరించడం కంటే, అసలు ఆ ఫిర్యాదుల శాతాన్ని తగ్గించడమే అసలైన విజయమని ఎండీ అశోక్ రెడ్డి అన్నారు. 'సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ హైదరాబాద్' లక్ష్యంగా జలమండలి చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌పై ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎండీ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో ఇప్పటిదాకా రూ.8 వేల ప్రాంతాల్లో 1000కిలో మీటర్ల మేర సీవరేజ్ పైపులైన్‌కు డీ-సిల్టింగ్ పనులు నిర్వహించినట్లు తెలిపారు. అటు 80 వేల మ్యాన్ హెూళ్లను శుభ్రం చేసినట్లు వెల్లడించారు. గత 46 రోజులుగా జరుగుతున్న ఈ డ్రైవ్‌లో క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారుల పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. చాలా సెక్షన్లు మంచి పనితీరు కనబర్చాయని ప్రశంసించారు. రోజూ వారీ పనుల్లో వారు ఎదుర్కొన్న సవాళ్లు, అనుసరించిన వ్యూహాల్ని ఎండీ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబర్చిన టాప్-10 సెక్షన్ల అధికారుల్ని సత్కరించారు. 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌పై అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ఎండీ వెల్లడించారు. ప్రజల నుంచే కాకుండా, ప్రజా ప్రతినిధులు సైతం సానుకూలంగా స్పందించారని చెప్పారు. వినియోగదారులకు మంచి సేవలు అందించి వారిని సంతృప్తి పరచడమే అధికారుల విధి అని పేర్కొన్నారు. ఏ పనులు చేపట్టినా.. ఎప్పటికప్పుడు రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని ఎండీ ఆదేశించారు. సాధారణంగా తాగునీటి, సీవరేజ్ పైపులైన్ల విస్తరణ సమయంలో రోడ్డు తవ్వకాలను జలమండలి చేపడుతుంది. పని పూర్తి చేయగానే విధిగా రోడ్డు పునరుద్ధరణ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటు ఇంకుడు గుంతల నిర్మాణంపైనా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకుడు గుంతల నిర్మాణంపై సర్వే కొనసాగించాలన్న ఆయన.. వాటిని నిర్మించుకోవాలని వినియోగదారులకు సూచించారు. నిర్మించుకోని వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న బోర్ వెల్స్, హ్యాండ్ పంప్స్‌ను ఉపయోగంలోకి తెచ్చి, వాటిని ఇంకుడు గుంతలుగా మార్చాలన్నారు. గత రెండు నెలల్లో ఎంసీసీకి వచ్చిన ఫిర్యాదుల్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ ఈ సమీక్షలో వివరించారు. స్పెషల్ డ్రైవ్‌లో చేపట్టిన పనుల వల్ల రోజూ వచ్చే సీవరేజ్ ఫిర్యాదుల సంఖ్య తగ్గినట్లు ఆయన గుర్తించారు.



తగ్గుతున్న ఫిర్యాదులు..

ఈ స్పెషల్ డ్రైవ్‌లో ప్రధానంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై దృష్టి సారించామని ఎండీ తెలిపారు. అలాంటి వాటినే ముందుగా పరిష్కరించామని పేర్కొన్నారు. వాటికి పరిష్కార మార్గం చూపడం వల్ల.. రోజూ వచ్చే సీవరేజ్ ఫిర్యాదులు బాగా తగ్గిపోయాయని గుర్తించినట్లు ఎండీ చెప్పారు. నిరంతర పర్యవేక్షణ, ఎప్పటికప్పుడు డేటా అప్ డేట్ చేయడం, అందులో పొరపాట్లకు తావు ఇవ్వకుండా పనులు నిర్వహించాలని సూచించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తే.. డిసెంబర్ చివరి నాటికి రోజూ వచ్చే ఫిర్యాదుల్ని 30 శాతం తగ్గించి, అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు.



సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్‌కు వినతి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలి డివిజన్ పరిధిలోని ద్వారకమయి కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ద్వారకమయి కాలనీ అధ్యక్షులు సుబ్బయ్య, భరత్ సింగ్‌లు మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్‌ను మర్యాదపూర్వంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్పందిస్తూ ద్వారకామయి కాలనీలో రోడ్లు శాంక్షన్ అయి రెండు నెలలు అవుతుందనీ, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. స్థానిక సమస్యలను వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

బాలకృష్ణాచారికి ఘన సన్మానం



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలం కొల్తూరు గ్రామానికి చెందిన వర్ణోజి బాలకృష్ణాచారి విశ్వకర్మ సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి ఢిల్లీ వేదికగా విశ్వకర్మ జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల శిల్ప యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీలు అనంతరెడ్డి, బొగ్గుల వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్లు వంగ వెంకటరమణారెడ్డి, జైపాల్ రెడ్డి, తదితరులున్నారు.

సమస్యల పరిష్కారంలో సర్కార్ ఉదాసీనత

- వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి పెన్షనర్ల విజ్ఞప్తి
- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్
- అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాసీనత ప్రదర్శిస్తున్నదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) నాయకులు అన్నారు. మంగళవారం "టాప్రా" మేడ్చల్-మల్కాజిగిరి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టాప్రా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు పి.నారాయణరెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల, ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికార పగ్గాలు చేపట్టి ఏడాది కావస్తున్నా సమస్యల పరిష్కారానికి ఏమాత్రమూ చొరవ చూపడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏ/డీఆర్ లను వెంటనే ప్రకటించి ఏరియర్స్ వెంటనే చెల్లించాలనీ, ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలనీ, వేతన సవరణ రిపోర్ట్ వెంటనే తెప్పించుకుని 2023 జులై నుంచి అమలు చేయాలని, డిమాండ్ చేశారు. టాప్రా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శాఖ అధ్యక్షుడు వి. చెన్నకేశవులు మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈఎస్‌హెచ్ కార్డులపై గరిష్ట పరిమితిలేని నగదు రహిత వైద్య చికిత్సలు అందించాలనీ, ప్రతి జిల్లాలోనూ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి టి.బాలగంగాధర రావు మాట్లాడుతూ అర్హత గల ఈపీఎస్ పెన్షనర్లకు ఆసరా (చేయూత) పెన్షన్లు అందించాలనీ, వారికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. టాప్రా జిల్లా ఉపాధ్యక్షుడు టి.నిరంజన్ మాట్లాడుతూ సీజీహెచ్‌ఎస్ ప్యాకేజీ ధరలను ప్రస్తుత ధరలకు అనుగుణంగా సవరించి మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను మూడు నెలల్లోగా చెల్లించాలని డిమాండ్ చేశారు. టాప్రా జిల్లా శాఖ ఉపాధ్యక్షురాలు కమల కుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా గ్రాట్యూటీని రూ.20 లక్షలకు పెంచాలనీ, రూ.398తో నియమించబడిన స్పెషల్ టీచర్ల స్పెషల్ సర్వీస్‌కు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షనరీ బెనిఫిట్స్‌కు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. టాప్రా జిల్లా ఉపాధ్యక్షుడు బి.లక్ష్మీనారాయణ, మల్కాజిగిరి ఏరియా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.అశోక్, జి.ఆర్.విజయ్ కుమార్, టాప్రా ఆల్వాల్ ఏరియా కమిటీ కార్యదర్శి ఎస్.వై.కొండలరావు మాట్లాడుతూ బిశ్వాల్ కమిషన్ సూచన మేరకు కేంద్ర ప్రభుత్వం మాదిరిగా 20 ఏండ్ల సర్వీస్‌కు 2018 ఆగస్టు 1 నుంచి అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మెడికల్ అలవెన్స్‌ను రూ.600 నుంచి రూ.3వేలక పెంచాలనీ, సీనియర్ సిటిజన్లకు, ఇతర రాష్ట్ర రోడ్డు రవాణా బస్సుల్లో ఇస్తున్నట్టు ఛార్జీల్లో రాయితీ ఇవ్వాలనీ, తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్లకు కూడా రాష్ట్ర ఆవిర్భావ పారితోషికం ఇవ్వాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.వెంకయ్య, జె.వీరన్న, ఎస్.రఘురాం, ఎస్.సురేందర్, ఎం.జయ రాముడు, బి.వెంకటేశ్వరరావు, ఎస్.రవీందర్, పి.వాయు నందన రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులోని వివిధ కాలనీల్లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.21 లక్షలతో చేపట్టుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అవసరం ఉన్న చోట అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. నాగారం మున్సిపాలిటీలో దశలవారీగా అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్ శ్రీను గౌడ్, పాల్గొన్నారు.

మాల సమ్మేళనం, మాల సింహగర్జనను విజయవంతం చేయండి



- మల్కాజిగిరి నియోజకవర్గం మాల సంఘం నాయకులు
- అంబేద్కర్ భవన్‌లో కరపత్రంను ఆవిష్కరణ

నవతెలంగాణ-నేరేడ్ మెట్

నవంబర్ 22 వ తేదీన ఓల్డ్ నేరేడ్ మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో జరిగే మాల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో డిసెంబర్ ఒకటో తేదీన జరిగే మాలల సింహగర్జన కార్యక్రమానికి మాలలు అధిక సంఖ్యలో హాజరు కావాలని మల్కాజిగిరి నియోజకవర్గం మాల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మల్కాజిగిరి ఓల్డ్ నేరేడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో మాల సంఘం నాయకులు రాహుల్, అంజయ్య, కరంచంద్, గంగాధర కృష్ణ, ఎలిమెల జ్ఞానేశ్వర్, ఉపేందర్, ఆస శ్రీరాములు, నీలం సతీష్, లక్ష్మీపతిల ఆధ్వర్యంలో మాలల సింహ గర్జన పోస్టర్‌ను, కరపత్రాలనులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. మాలల ఐక్యత చాటడం కోసం సింహ గర్జనకు తరలిరావాలని, ఈనెల 22వ తేదీన ఓల్డ్ నేరేడ్‌మెట్ అంబేద్కర్ భవన్ మాల సమ్మేళన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వివేక్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని కాపాడి, అభివృద్ధి చేయాలి



- పోచారం మున్సిపల్ చైర్మెన్ కొండల్‌రెడ్డికి వినతి

నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల సర్వేనెంబర్ 747, 750 జమాలుద్దీన్ లేఔట్‌లోని లక్ష్మీ నగర్ కాలనీలో ఉన్న 1542 గజాల పార్క్ స్థలాన్ని కాపాడి, పార్కును అభివృద్ధి చేయాలని చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డికి ప్రజలు, పలువురు నాయకులు వినతి పత్రం అందజేశారు. మంగళవారం చైర్మెన్‌ను పోచారం మున్సిపల్ కార్యాలయంలో కలిశారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్‌తో పాటు కమిషనర్ వీరారెడ్డి, నాయకులు అభవతి నరసింహ, కాలనీవాసులు సతీష్ రెడ్డి,శ్రీనివాస్, జానారెడ్డి, మహేందర్, వీరన్న, దయాకర్, శ్రీనివాస్, సత్య నారాయణ, అమర్, శ్రీకాంత్, శివ, మోహన్ పాల్గొన్నారు.

కుంగిన బ్రిడ్జి పరిశీలన : మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ - పోచారం

ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపురంలో కుంగిన బ్రిడ్జిని మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్‌రెడ్డి మంగళవారం పరిశీలిచారు. అతి త్వరలో మరమ్మతులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి, ఏఈ మహిపాల్, నాయకులు నీరుడి శ్రీనివాస్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీ కొన్న స్కూల్ బస్సు





- విద్యార్థులకు స్వల్పగాయలు, పోలీసుల అదుపులో డ్రైవర్

నవతెలంగాణ-కీసర

ఓ ప్రయివేట్ పాఠశాల బస్సు అదుపు తప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీ కొట్టడంతో విద్యార్థులకు పెద్ద ప్రమాదం తప్పింది. బస్సులో ఉన్న 40 మంది విద్యార్థులు స్వల్పగాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఈ సంఘటన మంగళవారం కీసర మండలంలోని కుందన్‌పల్లి చౌరస్తా సమీపంలో జరిగింది. కీసర సీఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. చీర్యాలలోని డివైన్ గ్రేస్ ఇంటర్నేషనల్ పాఠశాల బస్సు ఉదయం కీసర, కీసరదాయర, రాంపల్లిదాయర, గోధుమకుంట, కుందన్‌పల్లిలో విద్యార్థులను ఎక్కించుకొని వస్తుండగా కుందన్ పల్లి చౌరస్తా సమీపంలోకి రాగానే అకస్మాత్తుగా ఎదురుగా కారు వచ్చింది.ా క కారును తప్పించబోయి డ్రైవర్ బస్సును పక్కకు తిప్పాడు. వేగంగా ఉన్న బస్సు అదుపు తప్పి మొదట రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి అలాగే చెట్టును ఢీ కొట్టింది. బస్సు ఢీ కొట్టడంతో మూడు స్తంభాలు విరిగిపోయాయి. సరిగ్గా అదే సమయంలో కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో ప్రమాదం తప్పింది. బస్సులో 40 మంది విద్యార్థులున్నారు. వారికి స్వల్పగాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ రాజు వెంటనే బస్సును అక్కడే వదిలేసి పోలీస్ స్టేషన్ లొంగిపోయాడు. విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు ఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకు గురయ్యారు. తమ పిల్లలను వాహనాల్లో ఇంటికి తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

ప్రగతి చక్రం పురస్కారాలు అందజేత



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ ఆర్టీసీ డిపోలో మంగళవారం ప్రగతి చక్రం పురస్కారాలు అందజేత కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.సెప్టెంబర్ 2024 నెలలో అత్యధిక ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లు, అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లు, బ్రేక్ డౌన్ లేకుండా బస్సులను మెయింటనేన్స్ చేసిన మెకానిక్ లకు, శ్రమిక్‌లను డిపో మేనేజర్ సుధాకర్ శాలువా కప్పి,ప్రశంస పత్రలను అందజేసి సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వెల్ఫేర్ బోర్డు సభ్యులైన బి.కిషన్, భూంరెడ్డిలను సిబ్బందికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, అసిస్టెంట్ ఇంజనీరు వి.స్నేహలత, డీఎం ఆఫీస్ సూపరింటెండెంట్ టి.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్యుమరేషన్ బ్లాక్ సూపర్ వైజర్లకు శిక్షణ



నవతెలంగాణ-శామీర్‌పేట

కలెక్టర్ ఆదేశాలమేరకు తుంకుంట మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం శామీర్ పేట , మూడు చింతలపల్లి మండలాల తూంకుంట మున్సిపాలిటీ లో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఎన్యుమరేషన్ బ్లాకు సూపర్ వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్లకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడం సమస్యల పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమములో శామీర్ పేట్ మండల ఎంపీడీఓ మమతభాయి, మూడు చింతలపల్లి ఎంపీడీఓ, తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రైన్ నిర్మాణ పనుల నాణ్యతపై అధికారులను నిలదీత



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి విమాదేవినగర్‌లోని గౌతమి స్కూల్ నుండి ఓల్డ్ మల్కాజిగిరి సరికొండ నర్సింహా రెడ్డి గార్డెన్స్ వరకు దాదాపు రూ.2కోట్లతో వరద నీరు నివారణ కోసం చెప్పట్టిన బాక్స్ డ్రయినేజీ నిర్మాణ పనులలో మొదటి అంకంలో బజరంగ్ స్టోర్స్ నుండి రాజీవ్ గాంధీ నగర్ వరకు డ్రైన్ గత 3నెలల నుండి పూర్తి కాగా మిగతా పనులను మొదలు పెట్టాల్సి వుంది. ఈ మధ్య కాలంలో అధికారులను ఇన్స్పెక్షన్‌కు పిలిచిన కార్పొరేటర్ శ్రవణ్, పూర్తయిన భాగాన్ని జేసీబీతో చదును చేయించి పైన రోడ్డు వెయ్యడానికి నిధులు కూడా మంజూరు చేయించడం జరిగిందని, రిస్టోరేషన్ పూర్తి కాకుండా మిగతా భాగాన్ని మంగళవారం కాంట్రాక్టర్ తవ్వడం, కనీసం బ్యారికెడ్లు ఏర్పాటు చెయ్యకపోవడం, ట్రాఫిక్ డైవర్షన్ కోసం ట్రాఫిక్ పోలీసులకు ఇన్ఫోర్మ్ చెయ్యక పోవడం పట్ల అధికారులను కార్పొరేటర్ శ్రవణ్ నిలదీశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంటనే బ్యారికెడ్లుఏర్పాటు చేయించి, ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇప్పించడం జరిగిందని, ఎల్లుండి కల్లా రోడ్డు మొదలు పెట్టాలని, పనికి సంబంధించి పూర్తి వివరాలు, ఎప్పటికల్లా పూర్తి చేస్తారో, అన్ని వివరాలతో ఫ్లెక్సీ లను పని జరుగుతున్న స్థలంలో ఏర్పాటు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డిఈ మహేష్, ఏఈ నవీన్, రమేష్, పవన్, రవి, స్వాతి, రమేష్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డికి మైనంపల్లి హనుమంతరావు పరామర్శ



- రూ.50వేల ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సఫిల్ గూడలో రైల్వే స్టేషన్ వద్ద ఇటీవల మార్నింగ్ వాకింగ్ కు వెళ్ళి ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరిగి గాయాల పాలైన సీనియర్ విలేకరి లక్ష్మారెడ్డి ఈసీఐఎల్‌లోని సూర్య ఆర్థో హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్న విషయంను తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంగళవారం లక్ష్మారెడ్డిని మంగళవారం పరామర్శించారు. వెంటనే తక్షణ రూ.50 వేలు అందజేశారు. మల్కాజిగిరి కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు టీ వెంకటేష్ యాదవ్ రూ. 10 వేలు ఆర్థిక సహాయంను లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి ఎన్ వి సతీష్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, వెంకటేశ్వర్ రావు, వినోద్ యాదవ్, చంకు శ్రీనివాస్, లక్ష్మి కాంత్ రెడ్డి, షకీల్, ఇస్తారి, కన్నా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు సమస్యల పరిష్కారానికై మంగళవారం జి.హెచ్.యం.సి. జోనల్ కమిషనర్ రవికిరణ్ ను తన కార్యాలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్.కే.పురం బ్రిడ్జి మరమత్తులు వెంటనే చేపట్టాలని, మరమత్తులు చేపట్టే ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక ఉపశమనం కల్పించాలని, అదే విధంగా బ్రిడ్జి వెడల్పు చేసేందుకు చొరవ చూపించాలని, ఎస్.ఎం.డి.సి నుండి జడ్.టీ.సీ చౌరస్తా వరకు బాక్స్ డ్రైన్ పనులు ఎస్.ఎన్.డి.పి. లో భాగంగా నిర్మించాలని, సి.ఆర్.ఎం.పి. పరిధిలోని అన్ని రోడ్లను రిపేర్ చేయాలని, యప్రాల్ జంక్షన్ అభివృద్ధి చేయాలని, మౌలాలి మారుతి నగర్, ఆర్.టీ.సి.కాలనీ మెయిన్ రోడ్డు పనులను త్వరగా ప్రారంభించాలని, బలరాం నగర్ ఎస్.టీ.పి డీశిల్టింగ్ చేయాలని జోనల్ కమీషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్,భాగ్యానంద్ రావు, వంశీ ముదిరాజ్, బాచి, పేపర్ సీను, మోసీన్, సురేష్, జనార్ధన్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం : బొంతు శ్రీదేవి



నవతెలంగాణ - చర్లపల్లి

ముంపు నివారణకు శాశ్వత చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ శ్రీదేవి అన్నారు. మంగళవారం జోనల్ కమిషనర్‌తో కలిసి సమస్య ఉన్న కాలనీలను ప్రత్యక్షంగా పరిశీలించారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ముంపు ప్రాంతాల కాలనీలు చర్లపల్లి గ్రేవీ యార్డ్, కుషాయిగూడ, వివిఎస్ రెడ్డి నగర్, శివసాయి నగర్, సాయినగర్, కృష్ణారెడ్డి నగర్ ముంపుకు గురవుతున్న కాలనీలా సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం కోసం అధికారులతో కలిసి జెడ్‌సి సమస్యను వివరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..చర్లపల్లి గ్రేవ్ యార్డ్ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మోడ్రన్ గ్రేవ్ యార్డ్‌గా తీర్చిదిద్దాలన్నారు. ముంపుకు గురవుతున్న కాలనీలకు శాశ్వత పరిష్కారం తక్షణమే చూపాలని హేమంత్ కుమార్‌ను కోరారు. జెడ్ సి స్పందిస్తూ.. చర్లపల్లి ప్రజలకు ఈ రెండు ప్రధాన సమస్యలను అతి త్వరలో పరిష్కారం చూపుతానని, గతంలో కూడా అనేకసార్లు కార్పొరేటర్ ఈ సమస్యల పట్ల వినతిపత్రం అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్, డిసి జగన్, ఈఈ నాగేందర్, డిఈ బాలకృష్ణ, ఏఈ స్వరూప, ఏఎంసి డైరెక్టర్ నాగ్గిళ్ళ బాల్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రభు గౌడ్, రాజు గౌడ్, పాండు ముదిరాజ్, విజయ్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాల్కం వెంకటేష్ చిత్రపటానికి ఎమ్మెల్యే మర్రి నివాళి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ పార్టీ నాయకులు కి.శే. పాల్కం వెంకటేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తా వద్ద నున్న గాంధీ పార్క్‌లో ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని వెంకటేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, మేకల రాము యాదవ్, కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మధు గౌడ్, వంశీ ముదిరాజ్, కృష్ణ యాదవ్, నర్సింలు గౌడ్, తులసి సురేష్, ఉస్మాన్, భాగ్యానందరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆప్టోమెట్రిస్ట్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ అసోసియేషన్

మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా కోయ అజిత్ కుమార్



నవతెలంగాణ - చర్లపల్లి

ఆప్టోమెట్రిస్ట్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడుగా మల్లాపూర్ వాసి కోయ అజిత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మేడ్చల్ జిల్లా ఆప్టోమ్స్‌కు జిల్లాలో ఉన్న ఆప్టోమ్స్ సమస్యలు పరిష్కరించడం కోసం అందుబాటులో ఉంటానన్నారు. అవసరం అయితే రాష్ట్ర కమిటీ సహాయం తీసుకోని సమస్యలను పరిష్కరిస్తాను తన వంతు కృషి చేస్తానని అన్నారు.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసులు
- కుషాయిగూడ బస్ డిపో వద్ద ధర్నా



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు జీ. శ్రీనివాసులు అన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కుషాయిగూడ బస్సు డిపో వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఆంక్షలు విధించిందన్నారు. కార్మికులు ప్రశ్నించకుండా చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నదని చెప్పారు. దీనిని ఆసరాగా తీసుకున్న డిపో మేనేజర్, ఇతర ఉన్నతాధికారులు తమ ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారని తెలిపారు. పని గంటలు పెంచి కార్మికులపై భారం పెంచేశారని చెప్పారు. వారంలో ఆరు రోజులు సింగల్ క్రీమ్ డ్యూటీలు చేయిస్తున్నారని తెలిపారు. సిబ్బంది సరిపోను లేరని ఆఫ్ క్యాన్సిల్ చేసి డబల్ డ్యూటీలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని మండిపడ్డారు. ఓవర్ డ్యూటీలు చేయాలని మహిళా కార్మికులను వేధిస్తున్నారని ఆరోపించారు. మహిళలతో అర్ధరాత్రి వరకు డ్యూటీలు చేయిస్తున్నారని తెలిపారు. అలా చేయని పక్షంలో సెలవులు ఇవ్వమని వేధింపులకు గురి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతులు ఇస్తామని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని మాయమాటలు చెప్పిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నప్పటికీ ఆ హామీలను నెరవేర్చలేదన్నారు. 2017 వేతన పెంపుదల ఏకపక్షంగా చేసి ఎరియర్స్‌ను రిటైర్మెంట్ సమయంలో చెల్లిస్తామనడం అన్యాయం అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాయడం దుర్మార్గం అన్నారు. చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను ఆధునికరిస్తుండడంతో ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిహెచ్ ప్రసాదు,కే వీ. చారి, డీకే. దుర్గయ్య, శివ నారాయణ, సఫియా సుల్తానా, జె. వెంకటేష్, దేవి రెడ్డి, పోతురాజు, కృష్ణారెడ్డి మన్మథరావు, డి. శ్రీనివాస్, సుధాకర్, రామాంజనేయులు, సాంబ, హర్ష పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ - చర్లపల్లి

మల్లాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిది లోని 33/11 కె వి పరిధిలోని నరసింహ నగర్, శివ హెూటల్, ఏపీ కాలనీ, ఎన్టీఆర్ నగర్, ఎస్ ఎస్.నగర్, మీర్పేట్, సాయి గార్డెన్స్, నోమా టాకీస్ ప్రాంతంలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాల్సిందిగామల్లాపూర్ విద్యుత్ అధికారి నాగరాజు ఒక ప్రకటన లో తెలిపారు.



చర్లపల్లి రజక సంఘం నాయకుడు మొగిలి సత్తయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని మంగళవారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకి సానుభూతి తెలిపారు.

నవతెలంగాణ - చర్లపల్లి

గోల్డ్ మెడల్ సాధించిన క్రీడా కారిణికి అభినందనలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రపంచవ్యాప్తంగా జరిగిన కోకో జట్టు పోటీలకు, తెలంగాణ రాష్ట్రం బాలనగర్ డివిజన్ సాయినగర్‌కు చెందిన.. గోపాల్ నాయక్ కూతురు వినీత కోకో జట్టు పోటీలలో ప్రథమ బహుమతి గా గోల్డ్ మెడల్ గెలుపొందింది. ఈ సందర్భంగా వనితను తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్ గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి వచ్చిన అమ్మాయి, దేశంలో జరిగే పోటీలలో ప్రథమ బహుమతి గెలిచిన జట్టులో ఉండటం గర్వంగా ఉందని అన్నారు. అంతేకాకుండా ప్రపంచవ్యాప్తంగా థాయిలాండ్‌లో జరిగే పోటీలలో ఎంపిక అయిన వనితకు అండగా ఉంటామని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

హెచ్‌ఎంటీ విద్యుత్ సబ్ స్టేషన్11/33 కెవి.లో ఫీడర్ల మరమ్మతుల(షట్ డౌన్)కారణంగా బుధవారం చింతల్ ఏరియా,ద్వారకానగర్, అయ్యప్ప స్వామిఆలయం వీధి,చింతల్ మెయిన్ రోడ్,గణేష్ నగర్,మాణిక్యనగర్ తదితర ప్రాంతాలతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అంతరాయం ఉంటుందని,దీంతో పాటు చింతల్ శ్రీ సాయి కాలనీలోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా శ్రీ సాయి కాలనీ, పట్వారి ఎంక్లేవ్, నందనగర్,వెంకట్రామిరెడ్డి నగర్, గాంధీ నగర్, సిలారుగూడెం, మారుతినగర్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ.సిహెచ్.రాములు మంగళ వారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ప్రజా సమస్యల పై ఉద్యమ కార్యాచరణ..

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మహమ్మద్ అబ్బాస్



నవతెలంగాణ-ధూల్ పేట్

ప్రజా సమస్యలపై ఉద్యమ కార్యాచరణయే ప్రధాన లక్ష్యమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మహమ్మద్ అబ్బాస్ అన్నారు. మొగల్ పుర ఉర్దూగర్‌లో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. సీపీఐ(ఎం) పార్టీ సౌత్ జిల్లా నాలుగవ మహాసభలు నవంబర్ 23, 24న ఇబ్రహీం నగర్‌లోని హుస్సేన్ ఆలం, పాల్కి గార్డెన్ ఫంక్షన్ హాల్ జరగనున్నాయన్నారు. ఈ మహాసభకి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్ర నాయకులు నగర వ్యాప్తంగా అతిథులు హాజరుకానున్నారన్నారు. గత మూడు సంవత్సరాలుగా జరిగిన కార్యకలాపాలను సమీక్షించుకొని రాబోయే మూడో సంవత్సరాల ఉద్యమ కార్యాచరణ పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజాస్వామ్యయుతంగా పాతబస్తీలో ఉన్న ప్రజా సమస్యలపై దీర్ఘంగా చర్చలు జరుగుతాయన్నారు. రాబోయే మూడు సంవత్సరాల ఉద్యమ కార్యాచరణ నిర్వహించబోతున్నామన్నారు. నగరంలో ముఖ్యంగా యువత, మహిళ కార్మిక, మైనారిటీ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక నిర్వహించనున్నమని పేర్కొన్నారు. అనేక చారిత్రాత్మక కట్టడాలకు హైదరాబాద్ నగరం పేరుగాంచిందని, దేశవ్యాప్తంగా పర్యాటకులు వస్తుంటారన్నారు. నాటి కట్ట డాలను భద్రపరిచి నిరుద్యోగ యువతీ యువకుల్ని ఉపాధి కల్పిం చడానికి ప్రభుత్వం ప్రణాళిక తయారు చేయాలని ఈ మహాస భల్లో తీర్మానించబోతున్నామన్నారు. పాతబస్తీ మెట్రో సమస్యల పై, ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను ప్రజలకు గుర్తు చేసి భవిష్యత్తు ప్రణాళిక తయారు చేస్తామన్నారు. మూసి ప్రక్షాళన పేరుతో అమాయక 12, 13వేల పేదల ఇండ్లు అర్థాంతరంగా తొలగించడానికి ఖండిస్తూ ప్రత్యాయం చూపిన తర్వాతనే వాళ్లని తరలించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమిస్తామన్నారు. జీహెచ్ ఎంసీ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని.. చెత్త రహితంగా మార్చాలని డిమాండ్ చేశారు. విద్యా వైద్యం మెరుగు పరచాలని స్థానిక సమస్యలపై తీర్మానాలు చేసి భవిష్యత్తు ప్రణా ళిక నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభలను విజయవంతం చే యాలని నగర ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు పార్టీ సభ్యు లు ఎం.మీనా, కోటయ్య, అబ్దుల్ సత్తార్, బాబర్ ఖాన్, శ్రవణ్ కుమార్, బాలు నాయక్, మెహబూబ్ అలీ, కృష్ణ, కిషన్, వసీం షకీల్, షేక్‌యాకూబ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలి



- తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి
- జీడిమెట్ల బస్ డిపో ముందు సీఐటీయూ ధర్నా
- సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ సీఐటీయూ మండల నాయకులు ఈ దేవదానం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి..తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో.. జీడిమెట్ల బస్ డిపో ముందు ధర్నా నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నిర్వహించే బస్ డిపోల ముందు ధర్నాలలో భాగంగా జీడిమెట్ల బస్ డిపో ముందు ఉదయం 9 గంటలకు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ సీఐటీయూ మండల నాయకులు ఈ దేవదానం పాల్గొని మాట్లాడుతూ... 2019 డిసెంబర్ నెల నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలన్నారు. ఆర్టీసీ కార్మికులపై డిపో మేనేజర్ల నియంతృత్వ వైఖరి మార్చుకోవాలన్నారు. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఉక్కు పాదం మోపి, కార్మికుల నుంచి ప్రశ్న రాకుండా చేయడం ద్వారా ఆర్టీసీని తమ ఇష్టారాజ్యంగా నడుపుకోవడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న అధికారులు డిపో మేనేజర్ నుండి ఆ పై అధికారి వరకు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పని గంటలు పని వేళలు పని భారాలు విపరీతంగా పెంచారు. వారంలో ఆరు రోజులపాటు సింగిల్ క్రూ డ్యూటీలు చేస్తున్నారు. సిబ్బంది సరిపోను లేరని ఆఫ్ కౌన్సిల్ డబుల్ డ్యూటీ చేయాలని ఒత్తిడి చేయడమే కాక డ్యూటీ అయిపోయిన తర్వాత కూడా మరో ట్రిప్పు వేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. మహిళలను కూడా మినహాయించడం లేదు. పెరిగిన పని భారం మూలంగా మహిళలను కూడా అర్ధ రాత్రి వరకు డ్యూటీలు చేయిస్తున్నారన్నారు. కొంతమంది కార్మికులు డబల్ డ్యూటీలు చేయడం లేదని.. నెలకి నాలుగు డబల్ డ్యూటీలు కచ్చితంగా చేయాలని, అలా చేయని పక్షంలో వారికి సెలవు ఇవ్వమని వారిపై చర్యలు తీసుకుంటామని... పర్మనెంట్ డ్యూటీ చార్టుల్లో మార్పులు చేస్తామని.. ఒక డిపో మేనేజర్ బహిరంగ నోటీసు బోర్డులు వేశారు. ఇదే తరహాలో అనేకమంది డిపో మేనేజర్లు వ్యవహరిస్తున్నారు. అత్యవసరమైన పరిస్థితుల్లో కూడా ఒక్కరోజు సెలవు పొందడం గగనంగా ఉంది. దీనికి ప్రధాన కారణం సిబ్బంది కొరత అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేయకుండా కార్మికులను వేధించడం సరైనది కాదన్నారు. తక్షణమే ఇటువంటి వేధింపులు ఆపాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతిస్తామని, కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తయిన ఇంతవరకు ఆ హామీని అమలు చేయలేదు. పైగా వెల్ఫేర్ కమిటీలను కొత్తవారితో నియమించాలని, ఆర్టీసీని ఆదేశించడం ద్వారా ఆర్టీసీ కార్మికుల ఉద్యమం పై ఆంక్షలు ఎత్తివేసే ఉద్దేశం తమకు లేదని చెప్పకనే చెప్పిందన్నారు. 11 నెలలు గడిచిన రవాణా మంత్రి గాని, ఆర్టీసీ యాజమాన్యం కానీ కార్మిక సంఘాలతో ఒక్కసారి కూడా సమావేశం నిర్వహించలేదు. 2017 వేతన పెంపుదల కూడా ఏకపక్షంగానే ప్రకటన చేసి ఏరియర్స్ను రిటైర్మెంట్ సమయంలో చెల్లిస్తామని ప్రకటించి అన్యాయం చేశారు. పార్టీ ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాల అనుభవాలను అభిప్రాయాలను తీసుకోవడం లేదు. కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం అనేది పాలకుల బిక్ష కాదు. దశాబ్ద కాలం పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కు అన్నారు. ఈ ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926 రాజ్యాంగం పైన ప్రమాణం చేసిన పాలకులు ఆ రాజ్యాంగం కల్పించిన ప్రజాతంత్ర హక్కులను కాలరాయడం. యూనియన్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించడం.. కార్మికుల గొంతు నొక్కడం అత్యంత దుర్మార్గం అయింది. ఈ వైఖరితో ఉన్న పాలకులు రాష్ట్ర ప్రజల ప్రజాతంత్ర హక్కులను కూడా హరించే ప్రమాదం ఉంది. అందుకే ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర కార్మిక వర్గం ప్రజానీకం యావత్తు అండగా ఉండాలని సీఐటీయూ పిలుపునిస్తుంది అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రావుల స్వాతి, శీను మల్లారెడ్డి, భాషా ఆంజనేయులు యాదవ రెడ్డి, తిమ్మప్ప, వీరేషు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి సతీష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

- ప్రజా హామీలు ఎం నెరవేర్చావని విజయోత్సవ సభలు
- బీఆర్ఎస్‌లో గెలుపొంది పార్టీ మారిన వారికి తిరిగి పార్టీలో స్థానం లేదు : ఎమ్మెల్యే కృష్ణారావు
- కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సభ కాదు.. సంవత్సరీకం జరుపుకుంటుంది.
- రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌కి పని చేసే ప్రతి ఒక్కరికీ మంచి రోజులొస్తాయి : ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎం సాధించావని విజయోత్సవ సభ అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చావని ప్రజా పాలన విజయోత్సవ నిర్వహిస్తున్నరన్నారు. మంగళవారం నాడు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని, ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో.. ఎల్లమ్మ బండలోని గోదా కృష్ణ ఫంక్షన్ హాల్‌లో, బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానం ఈ నియోజకవర్గం నుండి మొదలైందన్నారు. కౌన్సిలర్‌గా గెలుపొంది, వైస్ చైర్మెన్‌గా ఎన్నో అభివృద్ధి పనులు చేసానని ఆయన గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హాయంలోనే హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందిందని.. దానికి నిదర్శనం హైదరాబాదులో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిడమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా.. కేసీఆర్‌ను బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తుదన్నారు. చరిత్రలో కేసీఆర్‌ను తిట్టిన ఎవరు కూడా బాగుపడలేదన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఈ ప్రభుత్వానికి, పార్టీకి అదేగతి పడుతుందని అన్నారు. శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్‌లో గెలుపొంది.. కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరారు తప్ప.. కార్యకర్తలందరూ బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని తెలిపారు. కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఆపద వచ్చినా. తాను అండగా ఉంటామని ఎమ్మెల్యే మాధవరం హామీ ఇచ్చారు. ఇక మీదట పార్టీ నుంచి వెళ్లిన వారికి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో స్థానం లేదన్నారు. ఇక్కడున్న నాయకుల్లోనే తర్వాత ఎమ్మెల్యేగా అయినా.. కార్పొరేటర్‌గా అయినా అవకాశం దక్కుతుందన్నారు.

అనంతరం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభ కాదు.. సంవత్సరికం జరుపుకుంటున్నారని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎద్దేవ చేశారు. ఏం సాధించారని.. ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని విజయోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు నాయకునికి మంచి రోజులు వస్తాయన్నారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులను ఖచ్చితం న్యాయం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రోజా దేవి రంగారావు, జూపల్లి సత్యనారాయణ, కే.జగన్, మంత్రి సత్యనారాయణ, సంతోష్ రావు, రాములు గౌడ్, సమాద్, ఖాజా, జగదీష్, సాయి గౌడ్, ఉద్యమ కారులు సిల్వర్ మనీష్, మాచర్ల భద్రయ్య మహేష్, నాగేశ్వరరావు, ఏడుపాయల శ్రీను, శంకర్, లక్ష్మణ్, అడ్వకేట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థన చేసే పెదవుల కన్న.. సహాయం చేసే చేతులు మిన్న



- ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రార్థన చేసే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని జగద్గిరినగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి అన్నారు. మంగళవారం హెల్పింగ్ హార్ట్ సొసైటీ ఆధ్వర్యంలో జగద్గిరినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరాధారణకు గురైన ఒంటరి,పేద విద్యార్థులు (తల్లి/తండ్రుల)23 మందికి (పదో తరగతి విద్యార్థుల)పరీక్ష రుసుము (సాయి సంజీవని మెడికల్ షాప్)అధినేత వై.శ్రీనివాస్ హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రధానోపాధ్యాయులు చంద్రబోస్ రెడ్డికి పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో చెక్కును అందజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు, విద్యార్థులకు వృద్ధులకు, వికలాంగులకు గత ఎనిమిది సంవత్సరాలుగా కొనసాగిస్తున్న హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్‌ను, దాత వై.శ్రీనివాస్‌లను అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు విజయ కుమార్ మాట్లాడుతూ దాతలు ముందుకు వస్తే మరెన్నో సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, డివిజన్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రాయి విఘ్నేష్,నాయకులు సయ్యద్ సాజిద్, రత్నం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రగతి నగర్‌లో ఇంటింటికి సీపీఐ (ఎం)ను ఆదరిస్తున్న ప్రజానీకం



- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.వెంకటరామయ్య

నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ జిల్లా సీపీఐ(ఎం) మూడో మహాసభలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్‌లో నిర్వహిస్తున్న సందర్భంగా.. ఇంటింటికి సీపీఐ(ఎం) ప్రచార కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ప్రజల హార్దిక ఆర్థిక సహకారం కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి పి.సత్యం, బాచుపల్లి మండల కార్యదర్శి బి. వెంకటరామయ్య మాట్లాడుతూ ప్రగతి నగర్ కాలనీ ఏర్పడినప్పటి నుంచి పంచాయతీ అయిన తర్వాత సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో.. పంచాయతీ నిర్వహణ ఎంతో అభివృద్ధి పథంలో నడిచింది అన్నారు. గత 30 సంవత్సరాలుగా కాలనీ మౌలిక సదుపాయాల కల్పనలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. దేశంలోనే నెంబర్ వన్ పంచాయతీగా అవార్డును సైతం పొందటం సీపీఐ(ఎం) కృషి ఫలితమే అన్నారు. సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభలు ప్రగతి నగర్‌లో నిర్వహించటం కొరకు.. స్థానిక ప్రజానీకానికి వారి యొక్క హార్దిక ఆర్థిక సహకారం కోరుతూ.. ప్రచారం చేస్తున్న సందర్భంగా ప్రజానీకం ఎంతో మంచిగా ఆదరించారని కొనియాడారు. నిజాంపేట్ కార్పొరేషన్ అయిన తర్వాత కూడా సీపీఐ(ఎం) ప్రగతి నగర్ అభివృద్ధికి ఆరు మంది కార్పొరేటర్లు గెలుపొంది ప్రజానీకానికి మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంలో మంచి కృషి చేశారన్నారు. రాబోయే రోజుల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. భవిష్యత్తులో కూడా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రగతి నగర్ నిజాంపేట్ బాచుపల్లి అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తుందన్నారు. ఈ మహాసభలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కార్యదర్శిలు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు అన్నారు. నాయకులు కార్యకర్తలు అందరికీ స్థానిక సీపీఐ(ఎం) మండల నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

గోల్డ్ మెడల్ సాధించిన లిఖిత గౌడ్

ఫిన్ స్విమ్మింగ్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్‌లో



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం దీక్ష స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎం.లిఖిత గౌడ్ ఆదివారం ఘౌరంపేట్ లోని " బ్లూ వేవ్ స్విమ్ అకాడమీ" లో జరిగిన " స్టేట్ లెవెల్ ఫిన్ స్విమ్ కాంపిటీషన్ " లో ఎం. లిఖిత గౌడ్ 50 మీ, 100 మీ, 200మీ, 400 మీటర్‌ల ఫైనల్ లలో గోల్డ్ మెడల్ సాధించింది.50మీ అప్నియాలో కూడా గోల్డ్ మెడల్ సాధించింది. ఇంతటి ప్రతిభ కనబరిచిన లిఖిత గౌడ్‌ను దీక్ష స్కూల్ చైర్మెన్ పి.శివయ్య పుష్పగుచ్ఛం అందించి, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్కూల్ తరపునుంచి తమ సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయన్నారు. అదేవిధంగా డిసెంబర్‌లో జరిగే 'నేషనల్ లెవెల్ ఫిన్ స్విమ్మింగ్ కాంపిటీషన్' లో మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శివయ్య స్విమ్ కోచ్ విజయ్ సింగ్‌ని కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్.వీరేశలింగం, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు లిఖిత గౌడ్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు ఉచిత మెగా మెడికల్ క్యాంప్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద రిక్రియేషన్ క్లబ్‌లో నిర్వహించే వైద్య పరీక్షలను పోలీస్ అధికారులు.. వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి. ఉచిత మెగా వైద్య శిబిర ప్రారంభోత్సవంలో పోలీస్ అధికారులు, మంగళవారం బాలానగర్ జోన్ డీసీపీ కే.సురేష్, అడిషనల్ డీసీపీ, కూకట్‌పల్లి ఏసీపీ కే.శ్రీనివాస రావు, బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావుల చేతులమీదుగా వివేకానందనగర్ రిక్రియేషన్ క్లబ్‌లో వైద్య శిబిరం ప్రారంభించారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఉచిత మేఘా మెడికల్, క్యాన్సర్ స్క్రీమింగ్ క్యాంప్ కోసం మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు అని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో, బాలానగర్ జోన్ పోలీసు అధికారులు, వారి కుటుంబ సభ్యులు అందరూ చేరుకుని అన్ని రకాల ఆరోగ్య సమస్యలను పరీక్షించుకోవచ్చని, ముఖ్యంగా మహిళలకు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాల ని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ కే.ముత్తు, పోలీస్ అధికారులు ఉన్నారు.

అభివృద్ధి పనులు త్వరగతిని పూర్తి చేయాలి



- కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ సూచించారు. మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధి రాజీవ్ గాంధీ నగర్‌లో ఓపెన్ ప్లేస్‌లో రూ.70 లక్షల వ్యయంతో జరుగుతున్న పార్క్ అభివృద్ధి పనులను మంగళవారం కార్పొరేటర్‌తో పాటు మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్‌లు పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో ఓపెన్ ప్లేస్‌లో చేపడుతున్న పార్క్, ఓపెన్ గార్డెన్ పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఓపెన్ గార్డెన్‌లో పేద మధ్యతరగతి వారు చిన్న చిన్న శుభ కార్యములు ఏమైనా చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, జ్ఞానేశ్వర్, అబ్దుల్ హమీద్, సయ్యద్ రియాజ్, అస్లం, సలావుద్దీన్, మల్లేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 3న బీఆర్ఎస్ పార్టీ కార్యలయం ప్రారంభం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పెట్ బషీరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న డిసెంబర్ 3వ తేదీన ఉదయం 11 గంటలకు గండి మైసమ్మలోని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో.. మేడ్చల్ జిల్లాకు చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు సమావేశం అయ్యారు.

ఈ సమావేశంలో వారు జిలా పార్టీ కార్యాల ప్రారంభో త్సవ కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుంచి పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా విభాగం నాయకురాళ్లు-సభ్యులు, యువజన విభాగం నాయకులు-సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు-సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శ్రీ శంబీపూర్ రాజు, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి శ్రీ చామకూర మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద, ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని.. జీయాగుడ శ్లోక స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ స్కాట్ యూనిఫాంలో ఆకట్టుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు..
నవతెలంగాణ-ధూల్ పేట్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com



బోగులకుంట మయూర్ పాన్ షాప్ లైన్‌లో వినియోగదారులు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేస్తుండడంతో.. ప్రతిరోజు అటుగా వెళ్లేవాహనదారులకు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎన్.రాంబాబుకు ఫిర్యాదు చేసిన గన్ ఫౌండ్రీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మమత సంతోష్ గుప్తా తదితరులు..
నవతెలంగాణ-సుల్తాన్ బజార్

డిగ్రీ కళాశాలల నిరవధిక సమ్మెపై
ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి



- ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల మధ్యలో విద్యార్థులను బలి చేయకండి
- పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పాడపంగి నాగరాజు

నవతెలంగాణ-ముషీరాబాద్

డిగ్రీ కళాశాలల నిరవధిక సమ్మెపై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి...ప్రభుత్వం ప్రయివేటు విద్యాసంస్థల మధ్యలో విద్యార్థులను బలి చేయకండి అని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పాడపంగి నాగరాజు అన్నారు. మంగళవారం విద్యానగర్ సీపీ భవన్‌లో పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పాడపంగి నాగరాజులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓయూ, కేయూ యూనివర్సిటీల పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాల యాజమాన్యాలు నిరవధికంగా కళాశాల బంద్‌కు పిలుపు నిచ్చాయి. ఈ బంద్ వలన మధ్యతరగతి విద్యార్థుల చదువు ఆగమయ్యే పరిస్థితి నెలకొంది. ఒకపక్క డిగ్రీ సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజులు కట్టి..ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న వేళ డిగ్రీ కళాశాలల బంద్ చేయడంతో పేద విద్యార్థులందరూ విద్యకు దూరమై ఆగమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. గత నెల రోజుల నుండి విడుదల చేయాలని ప్రధాన డిమాండ్‌తో డిగ్రీ కళాశాల యజమాన్యాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి.. ప్రత్యక్ష ఆందోళనలకు దిగి ధర్నాలు, రాస్తారోకోలు కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించిన సందర్భంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రయివేటు యాజమాన్యాలతో చర్చలు జరిపి వారం రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ నెల రోజులు కావస్తున్నా ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు అన్నారు. కనీసం ఈ సమస్యను ప్రభుత్వం పట్టించుకోకపోవడం తోనే నేడు వారు డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించమని డిగ్రీ కళాశాలల ప్రయివేటు యాజమాన్యాలు నిరవధిక సమ్మెకు దిగామంటూ ప్రకటించాయి. కావున తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఉద్యమాలు చేపట్టుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద నవీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీగల శ్యామ్, జిల్లా నాయకులు కె. ఝాన్సీ, జి. యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆజంపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల
జిల్లాకు రోల్ మోడల్‌గా నిలవాలి

- ప్రతి పాఠశాలలో హెల్త్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- యంగిస్తాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికల టాయిలెట్‌లో నాప్‌కిన్ డిస్పోజల్ మెషీన్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు, సమాజ నిర్మాతలు అని, యువత శారీరకంగా దృఢంగా, ఆరోగ్యంగా, ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం అంబర్‌పేట్ నియోజకవర్గంలోని ఆజంపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల టాయిలెట్‌లో నాప్‌కిన్ డిస్పోజల్ మెషీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రుతుక్రమం ప్రకృతి పరమైన చర్య అని దాని గురించి అపోహ, అపనమ్మకాలు, మూఢనమ్మకాలు వీడనాడాలన్నారు. నేటి బాలలే భావి భారత పౌరులని, భవిష్యత్ నిర్మాతలన్నారు. యువత శారీరకంగా దృఢంగా ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. యంగిస్తాన్ ఫౌండేషన్ ద్వారా అజాంపూర ప్రభుత్వ పాఠశాలలోని టాయిలెట్‌లో బాలికల కోసం ఇన్సినరేటర్ (నాప్‌కిన్ దహన యంత్రం) సురక్షితమైన రుతుస్రావం కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ యంత్రమును బాలికలు ప్రతి ఒక్కరూ వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఏమైనా మరమ్మతులు వస్తే వెంటనే తెలియజేసి బాగు చేయించాలన్నారు. ఆజంపుర పాఠశాలలో హెల్త్ క్లబ్ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. జిల్లాలోని 384 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో హెల్త్ క్లబ్ ఏర్పాటుకు ఈ పాఠశాల రోల్ మోడల్ గా నిలవాలన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందన్నారు. మనం మంచిగా ఉండి పదిమందికి ఆదర్శంగా నిలవాలన్నారు. టీఎస్ఐసీ, అల్టిమేట్రిక్, యంగిస్తాన్ ఫౌండేషన్ ఆదర్శంగా ఉండి ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల కోసం ఇన్సినిరేటర్‌లను ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాలలోని హెల్త్ క్లబ్ అంబాసిడర్లకు శాలువా కప్పి కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఆర్.రోహిణి, ప్రత్యేక అధికారి జీఎం ఇండస్ట్రీస్ పవన్ కుమార్, డిప్యూటీ ఐవోఎస్ నిజాముద్దీన్, డిప్యూటీ ఈవో విజయ, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, తాసిల్దార్ వీరాబాయి, యంగిస్తాన్ ఫౌండేషన్ అరుణ్ ఎలమటి, టీసీఐసీ కృతిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



'మతతత్వ దాడులకు వ్యతిరేకంగా
'చలో ఢిల్లీ' పేరిట భారీ బహిరంగ సభ'

- టీపీసీసీ ఎస్సీ విభాగం అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత దశాబ్ద కాలంగా దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై జరుగుతున్న మతతత్వ దాడులకు వ్యతిరేకం గా ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కుని జాతీయ కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో 'చలో ఢిల్లీ' పేరిట భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని టీపీసీసీ ఎస్సీ విభాగం అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన భారీ బహిరంగ సభకు సంబం ధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు తెలంగాణ రాష్ట్రం నుంచి 30 వేల మంది, దేశం నలుమూలల నుంచి రెండు లక్షల మంది పాల్గొంటున్నారని చెప్పారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, నాయకులు కొప్పుల రాజు, రాజేష్ లిలోతియా తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు గడ్డమీది సంపత్, సూరారం నరసింహ, జి.రవితేజ, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

'23న విజయగాథ, నిశ్శబ్ద, శబ్ద తరంగం పుస్తకాల ఆవిష్కరణ సభ'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బొజ్జా తారకం ట్రస్ట్, బోయి విజయ భారతి స్మారక సంచిక కమిటీ ఆధ్వర్యంలో పుస్తకాల ఆవిష్కరణ సభ.. ఈ నెల 23వ తేదీ శనివారం సాయంత్రం పబ్లిక్ గార్డెన్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరుగుతుందని కమిటీ కన్వీనర్ సజయ, ట్రస్ట్ కో-ఆర్డినేటర్ గనుమల జ్ఞానేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో 'విజయగాథ' (డా.బోయి విజయ భారతి స్వీయ చరిత్ర), 'నిశ్శబ్ద శబ్ద తరంగం', (డా.బోయి విజయ భారతి స్మారక సంచిక) పుస్తకాలను ముఖ్య అతిథులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు, ప్రొఫెసర్ రమా మెల్కోటి ఆవిష్కరిస్తారన్నారు. విశిష్ట అతిథులుగా డా.జస్టిస్ జి.చంద్రయ్య, ప్రముఖ పత్రికా సంపాదకులు సతీష్ చందర్, గుత్తా జ్యోత్స్న, డా.సునీతారాణి, ప్రొఫెసర్ మహితా బొజ్జా, ప్రొఫెసర్ ఇ.సుధారాణి, డా.కోయి కోటేశ్వరరావు, గడ్డం ఝాన్సీ తదితరులు పాల్గొంటారని, ఈ సభకు డా.బి.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ డా.కె.లింగయ్య అధ్యక్షత వహిస్తారని వారు వివరించారు.

దుర్గాబాయి దేశ్ ముఖ్ హాస్పిటల్‌లో
పేదలకు అందుబాటులో లేని వైద్యం



- పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్ దుర్గాబాయి దేశ్ ముఖ్ హాస్పిటల్‌లో సర్వే

నవతెలంగాణ-ముషీరాబాద్

దుర్గాబాయి దేశ్ ముఖ్ హాస్పిటల్‌లో పేదలకు అందుబాటులో లేని వైద్యం అని పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్ అన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడీ అరికట్టాలని ఆందోళనలో భాగంగా మంగళవారం విద్య నగర్‌లోని దుర్గాబాయి దేశ్ ముఖ్ హాస్పిటల్ కి పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు ప్రతినిధి బృందం సర్వే చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కే ఎస్ ప్రదీప్ మాట్లాడుతూ ట్రస్టు పేరుతో, ప్రభుత్వ రాయితీలు పొందే ఈ హాస్పిటల్‌లో వైద్యం మాత్రం పేదలకు అందుబాటులో లేదన్నారు. డాక్టర్ ఫీజు రూ.450 వరకు ఉందని, శిశువులను ఇంక్యుబేటర్‌లో పెడితే రోజుకి రూ.10 వేల నుంచి 15 వేలు తీసుకుంటున్నారని... ఇది భారమేనని పేషంట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉచిత పార్కింగ్ సౌకర్యం కూడా కల్పించలేని స్థితిలో హాస్పిటల్ వ్యవహరిస్తుందని తెలిపారు. దీనిని పునఃపరిశీలన చేయాలని కోరారు. టెస్టులకు ఎక్కువ అవుతున్నాయని తెలిపారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు స్వరూప, పిఓఎల్ పిఓడబ్ల్యు గ్రేట్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.రవికుమార్, బి.ఎస్ కృష్ణ, లక్ష్మీబాయి, వరలక్ష్మి, నిర్మల, ఎం.లత, బంగారు శ్రీనివాస్, రాజు, అంజి పాల్గొన్నారు.

ఆర్టీసీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతుల ప్రధానం..

నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ ఆర్టీసీ ముషీరాబాద్ డిపో నందు డిపో మేనేజర్ కిషన్ రావు ఆధ్వర్యంలో.. ప్రగతి రథచక్ర అవార్డు సంస్థ ఆర్టీసీకి అత్యధిక ఆదాయం తెచ్చిన సిబ్బందికి కండక్టర్లకు అత్యధిక ఆయిల్ సేవ్ చేసిన డ్రైవర్లకు పారితోషకం అందజేశారు. ఈ అవార్డును హైదరాబాద్ రీజియన్ మేనేజర్ వరప్రసాద రావు చేతుల మీదగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్ బాబు నాయక్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మెకానికల్ జగన్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.



డిసెంబర్, 9న హైదరాబాద్‌లో
రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

ధరణి తప్పులను - భూమాత డొల్ల తనాన్ని ఎత్తి చూపుతూ, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. డిసెంబర్, 9, న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి అని తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి పిలుపు నిచ్చారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సు కార్యక్రమంకు సంబంధించిన కరపత్రంను యస్.వి.కే వద్ద తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క, న్యాయవాది కట్టా భగవంతరెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత డిసెంబర్ 9,2023 న ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించి దాదాపు సంవత్సరం కావస్తుంది. కానీ మూడు విడుతలుగా మాఫీ చేస్తున్నట్లు ప్రకటించి కేవలం 40 శాతం మందికి మాఫీ చేసి మిగతా రైతులను నిలువునా ముంచినాడు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీల లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ రుణమాఫీ 49,500 కోట్లు రూపాయలు అంచనా వేయగా దాన్ని 31 వేల కోట్లకు కుదించారన్నారు. చివరికి 17869.26 కోట్లు మాత్రమే రద్దు చేశారు. ఈ విధానం రైతులను నిలువునా మోసపరచడం తప్ప మరొకటి కాదన్నారు. రైతులకు పంట రుణాల మాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు. రైతాంగానికి తక్షణమే ఇవ్వాలన్నారు. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. పత్తి, వరి తదితర ధాన్యాలు పండించిన రైతులను గ్రామాల్లో దళారీలు మోసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వ్యవసాయ పరికరాలు సబ్సిడీలపై అందించాలన్నారు. వ్యవసాయ రుణాలు రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలను ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అట్లాగే గత శాసనసభ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ చేసిన పలు వాగ్దానాలను అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో పడేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఒక సంవత్సరము కావస్తున్నప్పటికీ ఇంతవరకు ధరణి పోర్టల్‌ను ఏ సముద్రంలో పడేసింది లేదనీ,సంపూర్ణ ప్రక్షాళన చేసింది లేదనీ ఎద్దేవా చేశారు. రైతు-కూలీ భరోసా, ధాన్యం పంటల బోనస్, నీటి మూటలుగానే మిగిలిపోయాయని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. నూతనంగా రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలని, రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి 15000 రూపాయలు అందించాలని తెలిపారు. కవులు రైతులకు రుణమాఫీని, రైతు భరోసాను అందించాలని, ధాన్యానికి 500 రూపాయలు బోనస్ చెల్లించాలని, ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూసి ప్రక్షాళనకు-ఫార్మా కంపెనీలకు పొసగదని అంటూ.. లగచర్ల ఘటనపై ప్రజా కమిటీ ఇచ్చే విచారణకు ఆదేశించాలని.. ఫార్మా అనుమతులన్నీ రద్దుచేసి హైదరాబాద్ మహానగరంతో పాటు, సారవంతమైన తెలంగాణ భూములను రక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి రాష్ట్ర నాయకులు: జి.వెంకటేశ్వరరావు, రవిచంద్ర, యాదయ్య, రమ, రమేష్, సరస్వతి పాల్గొన్నారు.



పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో బాలల గ్రంథాలయాలు కీలకం

- ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు





నవతెలంగాణ-సుల్తాన్‌బజార్-ధూల్‌పేట్

